
పురాతనమైన సమస్తరోగాలకు
ఆయుర్వేద చికిత్స
మూల వ్యాధి, తెల్లమచ్చలు,పక్షవాతంతో పాటు అన్ని రకాల రోగాలకు వనమూలికలతో వైద్యం చేయబడును.
శ్రీ దత్తత్రిలింగేశ్వరాలయము
నారాయణపేట రోడ్డు,ఊట్కూర్ మండలం
మహబూబ్‌నగర్ జిల్లా సెల్ 9640418895


# వార్తాతరంగాలు

జాతీయ తెలుగు దిన పత్రిక

website: www.vaarthatarangalu.com email:vtarangalu.222208@gmail.com

Published from mahabub nagar | సంపుటి :25 | సంచిక :72 సంపాదకులు: కోటకొండ ఎడ్ల విజయరాజు | బుధవారం 22 జూలై 2026 | పేజీలు :12 | వెల రూ5 /-


## ప్రధాని మోదీ నివాసం దగ్గర రాహుల్ ధర్నా...



**ఇంటర్‌నెట్ డెస్క్:** భారత ప్రధాని నరేంద్ర మోదీ నివాసం దగ్గర కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ధర్నా చేపట్టారు. నిన్న( సోమవారం) జంతర్‌మంతర్ వద్ద నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై ఆందోళన చేస్తున్న విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్‌కు నిరసనగా చేపట్టిన ఈ ధర్నాలో రాహుల్‌తో పాటు ఖర్గే, కేసీ, ప్రియాంక, పలువురు కాంగ్రెస్ ఎంపీలు పాల్గొన్నారు. కాంగ్రెస్ నేతలు చేతులకు సంకెళ్లు వేసుకుని నిరసన తెలుపుతున్నారు. గూండాగిరి, నిరంకుశత్వం వద్దంటూ.. అణచివేత చర్యలు నడవవంటూ నిరసనకారులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ప్రధాని మోదీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నేతలను ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకుంటున్నారు. ప్రజాస్వామ్యయుతంగా ఆందోళన చేస్తుంటే పోలీసులు దౌర్జన్యం చేస్తున్నారంటూ కాంగ్రెస్ ఎంపీలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ప్రధాని మోదీ రాజీనామా చేయాలి: రాహుల్**

ధర్నా సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. నిన్న యువతపై లాఠీచార్జ్‌కు బాధ్యత వహిస్తూ ప్రధాని మోదీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నీట్ లీకేజీపై పార్లమెంట్‌లో చర్చకు అంగీకరించలేదని అన్నారు. ఎన్‌డీఏ ప్రభుత్వంలో జవాబుదారీతనం లేదని పేర్కొన్నారు. ప్రధాని మోదీ మౌనం వీడాలని, నీట్ అంశంపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## ఎల్ నినో సవాళ్లపై... తెలంగాణ సర్కార్ ప్రణాళిక



**హైదరాబాద్, జూలై 21:**ప్రపంచవ్యాప్తంగా వాతావరణంలో చోటుచేసుకుంటున్న ఎల్ నినో వంటి మార్పులు రాష్ట్ర ప్రజలపై, ముఖ్యంగా వ్యవసాయం, తాగునీరు, విద్యుత్ రంగాలపై ప్రభావం చూపకుండా ఉండేందుకు తెలంగాణ ప్రభుత్వం దూరదృష్టితో పక్కా ప్రణాళికలు రూపొందిస్తోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో ప్లానింగ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "పసిఫిక్ మహాసముద్రంలో ఉష్ణోగ్రతల పెరుగుదల నుంచి తెలంగాణ సంసిద్ధత వరకు" అనే అంశంపై రాష్ట్ర స్థాయి అవగాహన సదస్సుకు ఆయన రాష్ట్ర మంత్రి మహమ్మద్ అజారుద్దీన్‌తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడారు. 'కేవలం పాలనాపరమైన నిర్ణయాలు తీసుకోవడమే కాకుండా ఎల్ నినో ప్రభావంపై ప్రజలకు పూర్తిస్థాయి అవగాహన కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం. సమస్య తీవ్రతను ముందే గ్రహిస్తే ప్రతి కుటుంబం, ప్రతి గ్రామం సొంతంగా సరైన ప్రణాళికలు వేసుకోగలుగుతుంది.' అని భట్టి విక్రమార్క అన్నారు. వేల కిలోమీటర్ల దూరంలో ఉన్న భూమధ్యరేఖా పసిఫిక్ మహాసముద్రంలో జరిగే ఉష్ణోగ్రతల మార్పులు తెలంగాణలోని చెరువులు, వాగులు, గ్రామాలపై ఎలాంటి ప్రభావం చూపుతాయో శాస్త్రవేత్తల ద్వారా విశ్లేషింపజేసి, సమర్థవంతమైన కార్యాచరణ రూపొందిస్తున్నట్లు భట్టి విక్రమార్క తెలిపారు. తాగునీరు, సాగునీటితో పాటు పశువులు, పక్షులు, అడవి జంతువుల నీటి, ఆహార అవసరాలకు ఇబ్బంది కలగకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. వ్యక్తిగత, కుటుంబ, గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో ఎవరికి వారు సంసిద్ధమయ్యేలా ప్రజల్లో అవగాహన పెంపొందించడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు. వర్షాభావ పరిస్థితులు ఎదురైనా రైతులు ఆర్థికంగా నష్టపోకుండా ఉండేందుకు నిపుణుల సూచనల మేరకు తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటల విధానాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని భట్టి తెలిపారు. ఈ సమాచారాన్ని ప్రత్యక్ష ప్రసారాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి ఇంటికీ తీసుకెళ్లడంలో టీవీ ఛానెళ్లు తమ సామాజిక బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నాయని అభినందించారు. మన జీవన విధానంలో విద్యుత్ అత్యంత ప్రధానమైనదని, ఎల్ నినో వల్ల పెరిగిన డిమాండ్‌ను తట్టుకునేందుకు ప్రభుత్వం అత్యంత సమర్థవంతమైన 'ఎనర్జీ మేనేజ్‌మెంట్' అమలు చేస్తోందని - మిగతా3లో

## బయిటపడుతున్న అసంతృప్తి...

### రోడెక్కిన పెద్ద సంఖ్యలో జనం...




**న్యూఢిల్లీ, జూలై 21:**నీట్ లీకేజీకి వ్యతిరేకంగా జరుగుతున్న నిరసనల్లో కేంద్రం తొలిసారిగా గట్టి వ్యతిరేకతను చూసింది. సరైన సమయంలో పరిష్కరించకుండా నిర్లక్ష్యం వహించి, దానిని తీవ్రమైన రాజకీయ, సామాజిక సంక్షోభంగా మార్చుకుందనడానికి నీట్ వివాదం . దానికి తోడైన నిరసనలే నిదర్శనం. లడఖ్ ఉద్యమకారుడు సోనమ్ వాంగ్ చుక్ నిరాహార దీక్ష , ఢిల్లీ మార్చ్ విషయంలో కేంద్రం అనుసరించిన నిర్లక్ష్య వైఖరి ఫలితంగానే, పార్లమెంట్ సమావేశాల ప్రారంభం రోజే నిరసనకారులు ఊహించని రీతిలో రాజధాని వీధుల్లోకి రాగలిగారు. సాధారణ ప్రజానీకం - మిగతా3లో

## ఆగస్టు 30లోగా తనిఖీలు పూర్తి కావాలి

**: బీసీ గురుకులాలపై మంత్రి పొన్నం ఆదేశాలు**

**విద్యార్థులకు విద్యతో పాటు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడమే లక్ష్యమన్న పొన్నం**

**ప్రతి ఆర్‌సీవో కచ్చితంగా వారానికి మూడు రోజులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆదేశం**

**తాను కూడా ప్రతి నెల కనీసం 15 గురుకులాల్లో తనిఖీలు నిర్వహిస్తానని వెల్లడి**



తెలంగాణ రాష్ట్రంలోని బీసీ గురుకుల విద్యాసంస్థల నిర్వహణ, విద్యార్థుల వసతులపై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కఠిన నిబంధనలు విధించారు. బీసీ గురుకుల రీజనల్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్‌లతో (ఆర్‌సీవో) కీలకమైన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన... రాబోయే ఆగస్టు 30వ తేదీ నాటికి రాష్ట్రంలోని అన్ని బీసీ గురుకుల విద్యాసంస్థల్లో క్షేత్రస్థాయి తనిఖీలను పూర్తి చేయాలని అధికారులకు స్పష్టమైన గడువు విధించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పూర్తి సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడమే ప్రభుత్వ - మిగతా3లో

## విపక్షాల ఆందోళన..



**పార్లమెంట్ ఉభయ సభలు వాయిదా**

**న్యూఢిల్లీ, జూలై 21:**పార్లమెంట్ సమావేశాల రెండో రోజు మంగళవారం తీవ్ర గందరగోళం నెలకొంది. నీట్ పేపర్ లీక్, అవకతవకలపై చర్చించాలని ప్రతిపక్ష సభ్యులు పట్టుబట్టడంతో లోక్‌సభ తొలుత మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా పడింది. సభ తిరిగి ప్రారంభమైనప్పటికీ విపక్షాల నిరసనలు, ఆందోళనలు కొనసాగడంతో లోక్‌సభ స్పీకర్ సభను బుధవారానికి వాయిదా వేశారు. రాజ్యసభలోనూ ఇదే తీరుగా ఆందోళనలు వ్యక్తమవ్వడంతో ఛైర్మన్ సభను రేపటికి వాయిదా వేశారు. దీంతో ఉభయ సభలు బుధవారానికి వాయిదా పడ్డాయి

## 'సమాధానం చెప్పాల్సింది లాఠీలతో కాదు'... కాక్రోచ్ పార్టీ ర్యాలీకి కేటీఆర్ మద్దతు

**విద్యార్థులపై పోలీసు చర్యలను ఖండించిన కేటీఆర్**

**ప్రతి పౌరుడికి ప్రశ్నించే హక్కు ఉందని వ్యాఖ్య**

**విభేదాల గొంతు నొక్కే ప్రయత్నం ఆపాలంటూ కేంద్రానికి చురకలు**

**విద్యార్థులకు సంఘీభావం ప్రకటించిన బీఆర్ఎస్ నేత**

**ఈ ప్రతిఘటనను పది నెలల క్రితమే ఊహించినట్లు వెల్లడి**



నీట్ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంపై దేశవ్యాప్తంగా విద్యార్థుల ఆందోళనలు కొనసాగుతున్న వేళ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. యువత ఆవేదనను పట్టించుకోకపోతే దేశంలో 'జెన్-జెడ్' ఉద్యమం తప్పదని తాను పదినెలల కిందటే చెప్పానని గుర్తుచేశారు. ఢిల్లీలో జరిగిన నిరసనల తర్వాతైనా కేంద్రం జవాబుదారీతనం చూపించి, విద్యా వ్యవస్థలో సంస్కరణలు చేపట్టాలని ఎక్స్ వేదికగా డిమాండ్ చేశారు. ఢిల్లీలో నిరసన వ్యక్తం చేసిన విద్యార్థులపై పోలీసులు లాఠీఛార్జి చేయడం, బాష్పవాయు గోళాలు ప్రయోగించడాన్ని కేటీఆర్ తీవ్రంగా - మిగతా3లో

## అంగరంగ వైభవంగా బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవం...

**ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించిన రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ**





**హైదరాబాద్:**భక్తులు,పుర ప్రముఖులు అధిక సంఖ్యలో అమ్మ వారి కళ్యాణాన్ని తిలకించారు. బల్కంపేట్ ఎల్లమ్మ అమ్మ వారి కళ్యాణ మహోత్సవం దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి తిలకించారు. తదుపరి అమ్మవారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా సీఎం కుటుంబ సభ్యులు, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్ కుటుంబ సభ్యులు, కొండా సురేఖ కుటుంబ సభ్యులు, ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ కుటుంబ సభ్యులు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సతీమణి కావ్య రెడ్డి, శాసనసభ్యులు దానం నాగేందర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, నవీన్ యాదవ్ ల రాకతో దేవాదాయ శాఖ అధికారులు ఆలయ మర్యాదలతో గౌరవ స్వాగతం పలికారు దేవాదాయ శాఖ అమ్మ వారి కళ్యాణం తిలకించేందుకు వచ్చే భక్తులు, పుర ప్రజలకు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా మెరుగైన వసతులు కల్పించడం జరిగింది. దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, ఆలయ చైర్మన్ సాయిబాబా,కళ్యాణ మహోత్సవ నేపథ్యంలో ఏర్పాట్లు ఘనంగా చేపట్టారు. త్రాగునీరు విద్యుత్ నిరంతరంగా ఏర్పాటు చేపట్టారు. భక్తులకు - మిగతా3లో

## పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్న హరీష్ రావు...

**: మంత్రి ఉత్తమ్**



**హైదరాబాద్, జులై 21:** ఈ ప్రభుత్వంలో సన్న వడ్ల కుంభకోణం అనేది అవాస్తవమని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. దీనిపై మీడియా – సోషల్ మీడియాలో వస్తున్న వార్తల్లో నిజం లేదని అన్నారు. కొందరు కావాలని సన్న వడ్ల కుంభకోణం అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వంలో ఈ కుంభకోణం జరిగి ఉండవచ్చని ఆరోపించారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పని పారదర్శకంగా జరుగుతుందని వివరించారు. ధరలు పెంచి టెండర్ కోడ్ చేస్తే.. ఎవ్వరూ ముందుకు రాలేదని అన్నారు. అందుకే మళ్ళీ పిలిచారని తెలిపారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నీటిపారుదలలో ఎక్స్‌పర్ట్ అయితే.. హరీష్ రావును మంత్రి పదవి నుంచి కేసీఆర్ ఎందుకు తొలగించారంటూ - మిగతా3లో

## విద్యార్థుల భవిష్యత్తుకు ఎలాంటి నష్టం జరగనివ్వబోం...

**ప్రధాని మోదీ**



**ఢిల్లీ, జులై 21** : నీట్ వ్యవహారంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ లీక్ కారకులకు శిక్షపడేలా చర్యలు తీసుకున్నామని, నిందితులను జైల్లో పెట్టామని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని చెప్పుకొచ్చారు. విద్యార్థులకు నష్టం కలగకుండా రీనీట్ నిర్వహించామని తెలిపారు. ఈరోజు(మంగళవారం) ఢిల్లీలో ఎన్డీఏ పార్లమెంటరీ - మిగతా3లో

# సంపాదకీయం

## భార్యల చేతిలో భర్తల 'బలి'...

దేశంలో భర్తల భద్రతపై ఆందోళన పెంచుతున్న 'ఏకం న్యాయ్ ఫౌండేషన్' నివేదిక సంచలనం రేపుతోంది. 2026 జనవరి నుండి జులై 14 వరకు ఆరు నెలల కాలంలో ఏకంగా 554 మంది భర్తలు హత్యలు లేదా ఆత్మహత్యల కారణంగా ప్రాణాలు కోల్పోయినట్లు ఈ నివేదిక వెల్లడించింది. ఇందులో 322 మంది భార్యలు లేదా వారి ప్రియుల చేతిలో దారుణంగా హత్యకు గురయ్యారు. మిగిలిన 232 మంది వైవాహిక విభేదాలు, గృహహింస, మానసిక వేధింపుల కారణంగా ఆత్మహత్య చేసుకున్నారు. ప్రతిరోజూ సగటున ఇద్దరు భర్తలు హత్యకు గురవుతుండగా, ఒకరి కంటే ఎక్కువ మంది ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ మరణాల వెనుక వివాహేతర సంబంధాలు, కుటుంబ కలహాలు ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి. కుటుంబ వ్యవస్థలో పెరుగుతున్న అశాంతి పురుషుల జీవితాలను తీవ్ర ప్రమాదంలోకి నెట్టేస్తోంది. ఈ గణాంకాలు సమాజంలో నెలకొన్న విషాదకర పరిస్థితులకు అద్దం పడుతున్నాయి.భర్తలపై జరుగుతున్న హత్యలు, ఆత్మహత్యలపై గురుగ్రామ్‌కు చెందిన ఏకం న్యాయ్ ఫౌండేషన్ విడుదల చేసిన తాజా నివేదిక తీవ్ర చర్చనీయాంశంగా మారింది. 2026 తొలి ఆరు నెలల్లో దేశవ్యాప్తంగా 554 మంది భర్తలు హత్యలు, ఆత్మహత్యలు చోటు చేసుకున్నట్లు ఏకం న్యాయ్ ఫౌండేషన్ సంస్థ వెల్లడించింది. అయితే ఇవి ప్రభుత్వ అధికారిక గణాంకాలు కాదని.. మీడియా కథనాలు, ఫౌండేషన్ సేకరించిన వివరాల ఆధారంగా రూపొందించిన డాక్యుమెంటేషన్ రిపోర్టు మాత్రమేనని స్పష్టం చేసింది.ఈ నివేదిక ప్రకారం.. మొత్తం 322 మంది భర్తలు హత్యకు గురయ్యారని తెలుస్తోంది. వీరిలో అత్యధిక కేసులు భార్యలు లేదా వారి వివాహేతర సంబంధాల నేపథ్యంలో జరిగిన కుట్రలతో ముడిపడి ఉన్నట్లు ఆ సంస్థ పేర్కొంది. మొత్తం హత్యల్లో 194 కేసులు (సుమారు 60.2 శాతం) వివాహేతర సంబంధాల కారణంగానే జరిగినట్లు ఆ రిపోర్టు వెల్లడించింది. భార్యలు, తమ ప్రియులతో కలిసి కట్టుకున్న భర్తలను హత్య చేసిన ఘటనలు ఎక్కువగా నమోదు అయ్యాయని ఆ నివేదిక తెలిపింది.అదే సమయంలో 232 మంది భర్తలు ఆత్మహత్యలకు పాల్పడినట్లు ఏకం న్యాయ్ ఫౌండేషన్ పేర్కొంది. వీటిలో కుటుంబ కలహాలు, గృహహింస, మానసిక వేధింపులు, తప్పుడు క్రిమినల్ కేసులు, పిల్లలను కలవనివ్వకపోవడం వంటి కారణాలు ప్రధానంగా ఉన్నాయని నివేదికలో వివరించింది. ఈ కేసుల్లో విషం పెట్టి చంపడం, గొంతు నులిమి హత్య చేయడం, విద్యుత్ షాక్ పెట్టి హతమార్చడం, సజీవదహనం చేయడం, మృతదేహాలను ముక్కలు ముక్కలుగా నరకడం, చంపేసి ప్రమాదంగా లేదా ఆత్మహత్యగా చిత్రీకరించడం వంటి అత్యంత దారుణమైన నేరాలు నమోదు అయినట్లు ఆ నివేదిక తెలిపింది.రాష్ట్రాల వారీగా చూస్తే అత్యధికంగా 93 హత్యలు, 103 ఆత్మహత్యలతో ఉత్తరప్రదేశ్ అగ్రస్థానంలో నిలిచినట్లు ఏకం న్యాయ్ ఫౌండేషన్ రిపోర్టు తెలిపింది. ఆ తర్వాత మధ్యప్రదేశ్, రాజస్థాన్, తెలంగాణ, మహారాష్ట్ర, హర్యానా, బీహార్, కర్ణాటక, గుజరాత్ రాష్ట్రాల్లో కూడా ఇలాంటి కేసులు ఎక్కువగా నమోదు అయ్యాయని పేర్కొంది.అయితే.. ఈ నివేదికపై ప్రభుత్వ అధికారిక ధృవీకరణ లేదని ఆ సంస్థ స్పష్టం చేసింది. దేశంలో భర్తల హత్యలు లేదా పురుషులపై గృహహింసకు సంబంధించిన ప్రత్యేక జాతీయ డేటాబేస్ లేకపోవడంతో అసలు సంఖ్య మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉందని ఏకం న్యాయ్ ఫౌండేషన్ అభిప్రాయం వ్యక్తం చేసింది. ఇటీవల ఉత్తరప్రదేశ్‌లోని మీరట్ జిల్లాలో జరిగిన ఘటన అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది. అతుల్ పవార్ అనే వ్యక్తిని తన భార్య దామిని, ప్రియుడు తుషార్‌తో కలిసి విషసర్పంతో కాటేయించి చంపేసింది. భర్త పేరుపై ఉన్న 20 లక్షల రూపాయల బీమా సొమ్మును కాజేయాలని, ప్రియుడితో కలిసి జీవించాలని ఆమె పన్నిన పన్నాగం ఇది. నిందితులు పామును కొనుగోలు చేసి, నిద్రమాత్రలు కలిపిన పాలు తాగించి ఈ దారుణానికి ఒడిగట్టారు. పోలీసులు సాంకేతిక ఆధారాలు, కాల్ డేటాను విశ్లేషించి నిందితులను అరెస్టు చేశారు. 20 రోజుల క్రితమే కారుతో ఢీకొట్టి చంపేందుకు ప్రయత్నించినట్లు విచారణలో తేలింది. ఈ కేసు భార్యాభర్తల మధ్య పెరిగిపోయిన ద్వేషాన్ని, డబ్బు కోసం ఎంతటి దారుణానికైనా తెగించే కఠిన మనస్తత్వాలను కళ్లకు కట్టినట్లు చూపిస్తోంది. ఇలాంటి ఘటనలు కుటుంబ సంబంధాల పునాదులను పూర్తిగా దెబ్బతీస్తున్నాయి.వైవాహిక జీవితంలో నెలకొంటున్న ఇటువంటి తీవ్రమైన సమస్యలను పరిష్కరించేందుకు కౌన్సెలింగ్, చట్టపరమైన అవగాహన కార్యక్రమాలు అత్యవసరమని నిపుణులు సూచిస్తున్నారు. కేవలం చట్టం మాత్రమే కాకుండా, సామాజిక బాధ్యతతో కుటుంబ వ్యవస్థను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మానసిక ఒత్తిడి, అపార్థాలను తొలగించుకోవడానికి సంభాషణలు మాత్రమే సరైన మార్గం. పురుషులు కూడా తమ సమస్యలను పంచుకునే వేదికలు, మానసిక ఆరోగ్య సేవలు అందుబాటులోకి రావాలి. ఈ గణాంకాలు ప్రభుత్వాలు, సమాజం కలిసి పని చేయాల్సిన సమయం ఆసన్నమైందని హెచ్చరిస్తున్నాయి. భర్తల ప్రాణాలను కాపాడడం, కుటుంబాలను విచ్ఛిన్నం కాకుండా చూడడం అందరి బాధ్యత. రాబోయే రోజుల్లో అయినా ఇటువంటి దుర్మార్గమైన ఘటనలు తగ్గుతాయని, ఆరోగ్యకరమైన కుటుంబ సంబంధాలు నెలకొంటాయని ఆశిద్దాం. సామాజిక చైతన్యం ద్వారా మాత్రమే ఇటువంటి దారుణాలకు ముగింపు పలకడం సాధ్యమవుతుంది.ఈ సమస్య తీవ్రతను అంచనా వేయాలంటే అధికారిక గణాంకాల సేకరణ అవసరమని ఏకం న్యాయ్ ఫౌండేషన్ సంస్థ సూచించింది.

# నైరుతి రిటర్న్స్...

**హైదరాబాద్, జూలై 21:**ఎల్‌నీనో ప్రభావంతో కొన్ని వారాలుగా అడపాదడపా వర్షాలు తప్పా.. వరుణుడి కరుణ లేదు. ఉక్కపోతతో కూడిన వాతావరణం.. రైతులలో పెరుగుతున్న ఆందోళనల నేపథ్యంలో వాతావరణ శాఖ వర్షాలపై కీలక అప్డేట్ ఇచ్చింది. దేశంలో పలుచోట్ల నైరుతి రుతుపవనాలు యాక్టివ్ అయ్యాయని వాతావరణ శాఖ తెలిపింది.. రాబోయే రోజుల్లో భారతదేశ నైరుతి రుతుపవనాలు తిరిగి బలం పుంజుకునేందుకు అవకాశం ఉండటంతో.. రాబోయే రోజుల్లో వర్షాలు కురుస్తాయని ఐఎండీ.. అంచనా వేసింది. ప్రస్తుతం.. విస్తారంగా వర్షాలు కురవడానికి వాతావరణ పరిస్థితులు అనుకూలంగా మారుతున్నాయని.. ఆదివారం నుంచి వర్షపాతం క్రమంగా పెరిగి, వచ్చే వారం దేశంలోని పలు ప్రాంతాలకు విస్తరించే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎమ్‌డి) పేర్కొంది. విడతల వారీగా కురిసే వర్షాలు నేలలో తేమను మెరుగుపరచి, పంట పెరుగుదలకు తోడ్పడి, మైదాన ప్రాంతాలంతటా నిరంతరంగా ఉన్న వేడి నుండి ఉపశమనం కలిగిస్తాయని అంచనా వేసింది.జూలై నెలలో చాలా వరకు




రుతుపవనాలు బలహీనపడటానికి బంగాళాఖాతంలో బలమైన వాతావరణ వ్యవస్థలు లేకపోవడమే కారణమని చెప్పవచ్చు. తక్కువ అల్పపీడన వ్యవస్థలు ఏర్పడటంతో, తేమ రవాణా బలహీనపడి, మధ్య -- ద్వీపకల్ప భారతదేశం అంతటా సుదీర్ఘ పొడి వాతావరణం నెలకొంది. అనేక నగరాల్లో తేమ అధికంగా ఉన్నప్పటికీ, మేఘాలు ఏర్పడటం పరిమితంగా ఉండటంతో, చెప్పుకోదగ్గ వర్షపాతం లేక ప్రజలు అసౌకర్యమైన వేడిని తట్టుకోవలసి వచ్చింది. ఈ కాలంలో, వర్షపాతం ప్రధానంగా హిమాలయ ప్రాంతంలోని కొన్ని భాగాలకే పరిమితమైంది. అయితే పెద్ద వ్యవసాయ ప్రాంతాలలో సాధారణం కంటే చాలా తక్కువ వర్షపాతం నమోదైంది. అందుబాటులో ఉన్న వర్షపాత సమాచారం ప్రకారం, ఈ నెలలో ఇప్పటివరకు భారతదేశంలో సాధారణం కంటే చాలా తక్కువ వర్షపాతం నమోదైంది. అందువల్ల, కాలానుగుణ లోటును పూడ్చుడానికి రాబోయే వర్షపాత కాలం అత్యంత కీలకం.ఆదివారం నుంచి పలు ప్రాంతాల్లో వర్షాలు విస్తృతంగా కురిసి, వారం పొడవునా మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది.. ఈశాన్య భారతదేశంలోని రాష్ట్రాలలో మొదట వర్షపాతం పెరిగే అవకాశం ఉంది.. ఆ తర్వాత ఒడిశా, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, బీహార్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, పంజాబ్, హర్యానా, ఢిల్లీ-ఎన్‌సిఆర్‌లలో వర్షపాతం పెరుగుతుంది. ఈ వాతావరణ వ్యవస్థ భూభాగంలోకి ప్రవేశిస్తున్నందున, మధ్య, వాయువ్య భారతదేశంలోని పలు ప్రాంతాలలో కూడా మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.

# యూనిఫాం 50 శాతంపై సౌత్ స్టేట్స్ హ్యాపీ....

**హైదరాబాద్, జూలై 21:**దేశంలో నియోజకవర్గాల పునర్విభజ అంశం సరికొత్త మలుపు తిరిగింది. జనాభా ప్రాతిపదికన మాత్రమే సీట్ల విభజన జరిగితే ఉత్తరాది రాష్ట్రాల సీట్లు విపరీతంగా పెరిగి, జనాభా నియంత్రణను పక్కాగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం పార్లమెంట్‌లో దారుణంగా పడిపోతుందనే భయాలు ఇన్నాళ్లూ ఉండేవి. అయితే, కేంద్ర ప్రభుత్వం తెరపైకి తెచ్చిన యూనిఫాం 50 శాతం సీట్ల పెంపు ఫార్ములా ఈ సమీకరణాలను పూర్తిగా మార్చేసింది. ఏ రాష్ట్రానికీ ఉన్న సీట్లు తగ్గకుండా, ఉన్న స్థానాలను యాభై శాతం పెంచే ఈ మధ్యేమార్గ ఫార్ములాకు దక్షిణాదిలోని ప్రధాన ప్రాంతీయ పార్టీలు లోపాయకారీగా గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో బలమైన చర్చ నడుస్తోంది.నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) పై కేంద్రం ప్రతిపాదించినట్లుగా ప్రచారం జరుగుతున్న "యూనిఫాం 50 శాతం సీట్ల పెంపు ఫార్ములా" పట్ల దక్షిణాది పార్టీలు సానుకూలంగానే ఉన్నట్లు తెలుస్తోంది.

**దక్షిణాది పార్టీల వైఖరి సానుకూలత:**

జనాభా ప్రాతిపదికన మాత్రమే డీలిమిటేషన్ జరిగితే ఉత్తరాదితో పోలిస్తే దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం పడిపోతుందనే భయాలు ఉండేవి. అయితే, ఏ రాష్ట్రానికీ ఉన్న సీట్లు తగ్గకుండా, ఉన్న స్థానాలను 50% పెంచే ఈ మధ్యేమార్గ ఫార్ములాకు దక్షిణాది ప్రాంతీయ పార్టీలు లోపాయకారీగా గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది.డీఎంకే (తమిళనాడు): జనాభా ప్రాతిపదికన వెళ్తే తీవ్రంగా నష్టపోయే తమిళనాడు, ఈ ఫార్ములా వల్ల తమ సొంత రాష్ట్రంలో పొలిటికల్ స్పేస్ పెరగడమే కాకుండా పార్లమెంట్‌లో గొంతుక మరింత బలపడుతుందని భావిస్తోంది. ప్రాంతీయ ప్రయోజనాల దృష్ట్యా దీనిని తిరస్కరించాల్సిన అవసరం లేదని స్టాలిన్ ఒక అవగాహనకు వచ్చినట్లు సమాచారం.బీఆర్ఎస్ (తెలంగాణ): పార్లమెంట్‌లో దక్షిణాది రాష్ట్రాల ఉమ్మడి నిష్పత్తి దారుణంగా పడిపోనంత కాలం, ఈ 50% పెంపుదల మోడల్ వల్ల తమకు వచ్చే నష్టమేమీ లేదని భావిస్తూ సానుకూల ధోరణిలోనే ఉంది.తమిళనాడు, తెలుగు రాష్ట్రాల సీట్ల సమీకరణాలు ఈ ఫార్ములా ప్రకారం మూడు రాష్ట్రాలలో సీట్ల సంఖ్య గణనీయంగా పెరగనుంది. దీనివల్ల ఎక్కువ మంది అభ్యర్థులకు అవకాశం లభించడంతో పాటు రాజకీయ పునరేకీకరణకు క్షేత్రస్థాయిలో మార్గం సుగమం అవుతుంది.రాష్ట్రాల వారీగా మారబోయే సీట్ల అంచనాలు:రాష్ట్రంప్రస్తుత లోక్‌సభ సీట్లు50% ఫార్ములా ప్రకారం పెరిగే సీట్లు (అంచనా)




| | | |
|---|---|---|
| తమిళనాడు | 39 | 59 |
| ఆంధ్రప్రదేశ్ | 25 | 37 - 38 |
| తెలంగాణ | 17 | 25 - 26 |

రాష్ట్రాలకు వచ్చే అదనపు సీట్లను, కేంద్ర నిధుల వాటాలను కోల్పోకూడదనే ఆర్థిక కోణంతో పాటు, ప్రాంతీయ అస్తిత్వం దెబ్బతినకుండా పార్లమెంట్‌లో బలం పెరుగుతుండటంతో డీఎంకే, బీఆర్ఎస్, టీడీపీ, వైఎస్సార్‌సీపీ సహా దాదాపు అన్ని పార్టీలు ఈ కొత్త పొలిటికల్ రియాలిటీని స్వీకరించే దిశగానే అడుగులు వేస్తున్నాయి.

# నీతి అయోగ్ ర్యాంకింగ్ లో ఏపీ టాప్

**న్యూఢిల్లీ, జూలై 21:**నీతి ఆయోగ్ ఇటీవల విడుదల చేసిన ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రెండ్లీ ఇండెక్స్ (ఐఎఫ్ఐ) రాష్ట్రాల పెట్టుబడి వాతావరణాన్ని మరింత విస్తృతంగా అంచనా వేసే కొత్త సాధనం. గతంలో కేంద్రం నిర్వహించిన ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ర్యాంకింగ్స్‌తో పోలిస్తే ఇది 84 అంశాలను పరిగణనలోకి తీసుకుంటుంది. అనుమతుల వేగం, వ్యాపార వాతావరణం, ఆర్థిక ఆరోగ్యం వంటి అంశాలు ఇందులో కీలకం.పెద్ద రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్‌కు 6వ స్థానం దక్కింది. దేశవ్యాప్తంగా మొత్తం 8వ ర్యాంకు వచ్చింది. స్కోరు 48.7 శాతం. తెలంగాణకు 13వ ర్యాంకు, స్కోరు 47.3 శాతం. టాప్ పెర్ఫార్మర్ రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్‌కు చోటు లేదు. ఫ్రంట్ రన్నర్‌లుగా గుర్తించిన రాష్ట్రాల్లో కూడా ఏపీ లేదు. టాప్ ఐదు స్థానాల్లో వరుసగా గుజరాత్, మహారాష్ట్ర, తమిళనాడు, గోవా, ఒడిశా ఉన్నాయి.దేశవ్యాప్తంగా ప్రతిపాదిత పెట్టుబడుల్లో ఆంధ్రప్రదేశ్‌కు 25.3 శాతం వాటా ఉందని ప్రభుత్వం పేర్కొంటోంది. ఇది పెద్ద అచీవ్‌మెంట్‌గా చెప్పబడుతోంది. కూటమి ప్రభుత్వం స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అనే కాన్సెప్ట్‌ను అమలు చేస్తూ పెట్టుబడులకు అనుకూల వాతావరణం సృష్టిస్తున్నట్లు చెబుతోంది. ఇది గతంలో టాప్ ర్యాంకులు సాధించిన ఏపీకి కొత్త గుర్తింపు తెచ్చింది. అయినప్పటికీ ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రెండ్లీ ఇండెక్స్‌లో టాప్ స్థానాలు దక్కకపోవడం విశ్లేషకుల్లో చర్చను రేపుతోంది.ఈ ఇండెక్స్‌లో ఆంధ్రప్రదేశ్ స్కోరు ప్రభావితం కావడానికి ప్రధానంగా ఆర్థిక ఆరోగ్యం సంబంధిత అంశాలు కారణమని విశ్లేషణలు సూచిస్తున్నాయి. అధికారికంగా రూ. 6.36 లక్షల కోట్ల అప్పు ఉండగా, అనధికారిక అప్పులు సుమారు 4 లక్షల కోట్లు ఉన్నాయి. మొత్తం అప్పు భారం రూ. 10 లక్షల కోట్ల స్థాయికి చేరుకుంది. 2019 నుంచి సంక్షేమ కార్యక్రమాలపై భారీగా ఖర్చు పెరగడం వల్ల ఆర్థిక వెసులుబాటు తగ్గింది. దీంతో వారం వారం అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇది ఇండెక్స్‌లో ఆర్థిక ఆరోగ్యం సంబంధిత స్కోరును ప్రభావితం చేసింది. బిజినెస్ క్లైమేట్ సబ్--ఇండెక్స్‌లో ఏపీకి 9వ ర్యాంకు వచ్చింది. ఇందులో కూడా పెద్ద మార్పు లేదు.కొన్నేళ్లలో రాజధాని విషయంలో గందరగోళం, పరిశ్రమల విధానంలో స్థిరత్వం లోపం కూడా ర్యాంకింగ్‌ను ప్రభావితం చేశాయి. 2019కి ముందు ఉన్న కొన్ని పాలసీలు నిలిపివేయడం లేదా మార్చడం వల్ల పెట్టుబడిదారులకు నిరంతరత్వం లోపించింది. గుజరాత్, తెలంగాణ వంటి రాష్ట్రాలు పాలసీల్లో స్థిరత్వం కొనసాగించి మెరుగైన ర్యాంకులు సాధించాయి.విపక్ష వైసీపీ ఈ ర్యాంకును పెద్ద ఎత్తున ప్రచారం చేస్తోంది. పరిశ్రమలు పారిపోతున్నాయని, ప్రభుత్వం విఫలమైందని వాదిస్తోంది. అయితే ఇది పూర్తి చిత్రం కాదు. ప్రతిపాదిత పెట్టుబడుల్లో ఏపీకి గణనీయమైన వాటా ఉండటం, కొత్త ప్రభుత్వం స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌పై దష్టి పెట్టడం వాస్తవాలు. ర్యాంకు తగ్గడం అంటే పెట్టుబడులు రావడం ఆగిపోయిందని అర్థం కాదు.ఆర్థిక క్రమశిక్షణ పెంచడం, అనవసర ఖర్చులు తగ్గించడం, పాలసీల్లో స్థిరత్వం తీసుకురావడం ద్వారా ఏపీ త్వరలోనే టాప్ పెర్ఫార్మర్ రాష్ట్రాల జాబితాలోకి చేరవచ్చు. పెట్టుబడులు ఆకర్షించడంలో ఏపీ ఇప్పటికే ముందుంది. ఇప్పుడు అవసరం ఆ గమనాన్ని ఆర్థిక సుస్థిరతతో మిళితం చేయడం.

# రామగుండం రైల్వే స్టేషన్లో తీరిన ప్రయాణికుల కష్టాలు..

**రెండో నెంబర్ ప్లాట్ఫారంపై మరుగుదొడ్లు రేడీ**

**గోదావరిఖని:**రామగుండం రైల్వే స్టేషన్ రెండో నెంబర్ ప్లాట్ఫారంపై మరుగుదొడ్లు సరిగా అందుబాటులో లేకపోవడంతో ప్రయాణికులు చాలా కాలంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను డివిజనల్ రైల్వే మెంబర్ అనుమాస శ్రీనివాస్ జీన్స్ రామగుండం రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన రామగుండం రైల్వే ఉన్నతాధికారులు వెంటనే చర్యలు చేపట్టి మరుగుదొడ్లను పూర్తిగా శు



భ్రపరచించి ప్రయాణికుల వినియోగానికి

అందుబాటులోకి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా సమస్య పరిష్కారానికి సహకరించిన రామగుండం రైల్వే ఉన్నతాధికారులకు డివిజనల్ రైల్వే మెంబర్ అనుమాస శ్రీనివాస్ జీన్స్ సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోని ప్రయాణికుల తరఫున అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కీ ఇన్స్పెక్టర్ ఆఫ్ వర్క్స్ మరియు హెల్త్ ఇన్స్పెక్టర్ ఎలక్ట్రికల్ ఫోర్ మెన్ కు హృదయపూర్వక ధన్యవాదాలు అలాగే భవిష్యత్తులో కూడా ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కోరారు.

వార్తాతరంగాలు

బుధవారం 22 జూలై 2026

# తిట్టు తిట్టించు...

## తెలంగాణలో నయా రాజకీయం

**హైదరాబాద్, జూలై 21:**తెలంగాణలో రాజకీయ విమర్శలు, ప్రతివిమర్శల స్థానాన్ని ఇప్పుడు పచ్చి బూతులు, తీవ్రమైన వ్యక్తిగత దూషణలు ఆక్రమిస్తున్నాయి. శనివారం ఉదయం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో జరిగిన నిరుద్యోగుల సదస్సు ఇందుకు తాజా ఉదాహరణగా నిలిచింది. ఈ సమావేశంలో నిరుద్యోగుల సమస్యలను పక్కనబెట్టి, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి లక్ష్యంగా తీవ్రస్థాయిలో తిట్లందుకున్నారు. ఇక దీనికి ప్రతిగా సాయంత్రం వేదికలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం అదే స్థాయిలో విరుచుకుపడ్డారు. నువ్వెంత.. నీ బిశాదెంత.. నీ జాతెంత. నీ జాతి మా ప్రజా పాలన మీద శాపనార్ధాలు పెడ్తదా. అంటూ సీఎం కౌంటర్ ఇచ్చారు.రాజకీయాల్లో విధానపరమైన విమర్శలు సహజం. కానీ, ఒకరిని మించి మరొకరు అన్నట్లుగా సాగుతున్న ఈ తిట్ల పురాణం రాను రాను పౌర సమాజానికి, సామాన్య ప్రజలకు సైతం తీవ్ర అసహ్యం కలిగిస్తోంది. నిరుద్యోగ సంగ్రామ సభ పెట్టిన కేటీఆర్ కొంత మందియువతతో మాట్లాడించారు. వారు రేవంత్ రెడ్డిపై వ్యక్తిగత బూతులు తిట్టడానికే తమ సమయం కేటాయించారు. ఇందులో మహిళలు కూడా ఉన్నారు. ఇలా ఓ ముఖ్యమంత్రిని ఉద్దేశపూర్వకంగా తిట్టించడం.. దాన్ని కేటీఆర్ ఆస్వాదించడం ఏ మాత్రం సమర్ధనీయంగా లేదు.అయితే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ తిట్ల పురాణాన్ని ఊరికే వదిలేయడం లేదు. తనపై వస్తున్న విమర్శలను, దూషణలను ఆయన అత్యంత తెలివిగా ఒక పక్కా పొలిటికల్ అస్త్రంగా మలచుకుంటున్నారు. తనను తిడుతున్న ప్రతి సందర్భాన్ని పరోక్షంగా ఒక సామాజిక అంశంగా మారుస్తూ, తెలంగాణ సమాజంలో గత పాలకుల సామాజికవర్గం పై సహజంగా ఉండే కొన్ని వర్గాల వ్యతిరేకతను మరింత పెంచడానికి వాడుకుంటున్నారు. తెలంగాణను పదేళ్లు దోచుకున్న ఒక నిర్దిష్ట జాతి శక్తులు.. ఇప్పుడు పేదల ప్రజా పాలనపై శాపనార్ధాలు పెడుతున్నాయి అనే నేరేటివ్‌ను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడం ద్వారా సెంటిమెంట్‌ను రగిల్చే వ్యూహాన్ని రేవంత్ అమలు చేస్తున్నట్లు స్పష్టమవుతోంది.ఈ జాతి, జాతెంత అనే వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో భిన్నమైన చర్చ నడుస్తోంది. రేవంత్ రెడ్డి ఉద్దేశపూర్వకంగానే కేసీఆర్



కుటుంబ సామాజికవర్గాన్ని టార్గెట్ చేశారని బీఆర్ఎస్ శ్రేణులు మండిపడుతుంటే.. గతంలో కేసీఆర్, కేటీఆర్ ప్రతిపక్ష నేతలను లఫంగి, సన్నాసి అంటూ సంబోధించినప్పుడు లేని సంస్కారం ఇప్పుడెందుకు గుర్తుకొచ్చిందని కాంగ్రెస్ సోషల్ మీడియా వారియర్స్ కౌంటర్లు ఇస్తున్నారు. ఈ సోషల్ మీడియా వార్‌తో రాష్ట్రంలో పొలిటికల్ డిస్కషన్ పూర్తిగా పక్కదారి పట్టి, కేవలం కుల సమీకరణాలు, ఈగో క్లాషెస్ చుట్టూనే తిరుగుతోంది. ఇది ఆ పార్టీలకు ఎలాంటి మేలు చేయదు.మౌన రాజకీయాలు చేస్తున్న మల్లారెడ్డి తెలంగాణ రాజకీయాల్లో సీనియర్ నేత, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిని లక్ష్యంగా చేసుకుని సొంత పార్టీ సోషల్ మీడియా విభాగాలు ఒక్కసారిగా దాడికి దిగడం ఇప్పుడు రాష్ట్ర పొలిటికల్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ప్రజాకవి అందెశ్రీకి సంబంధించిన ఒక అధికారిక కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి మల్లారెడ్డి ఒకే వేదికను పంచుకున్నారు. ఆ సమయంలో సీఎం రేవంత్ రెడ్డి వేదికపై నుంచే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తీవ్రస్థాయిలో రాజకీయ విమర్శలు గుప్పించారు. అయితే, రేవంత్ రెడ్డి విమర్శలు చేస్తున్నప్పుడు పక్కనే ఉన్న మల్లారెడ్డి వాటిని అడ్డుకునే ప్రయత్నం చేయలేదని,కనీసం నిరసన కూడా తెలపకుండా మౌనంగా ఉండిపోయారనేది గులాబీ శ్రేణుల ప్రధాన ఆగ్రహం.వాస్తవానికి, గత కొంతకాలంగా బీఆర్ఎస్ పార్టీ కార్యకలాపాల్లో మల్లారెడ్డి పెద్దగా చురుగ్గా వ్యవహరించడం లేదు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత ఆయన పార్టీ కార్యక్రమాలకు కాస్త దూరంగానే ఉంటున్నారు. వర్తమాన రాజకీయాల్లో ప్రజాప్రతినిధులు, ముఖ్యంగా భారీ విద్యాసంస్థలు, వ్యాపార సామ్రాజ్యాలు ఉన్న నాయకులు ఎదుర్కొనే రాజకీయ ఒత్తిళ్ల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఏ రకమైన సమీకరణాలు, వ్యూహాలతో మల్లారెడ్డిని పార్టీలోకి చేర్చుకున్నారో..ఇప్పుడు కేంద్ర, రాష్ట్రాల్లోని అధికార పార్టీలు కూడా అదే తరహా ఒత్తిళ్లకు లేదా ఆకర్షణ మంత్రాలకు పాల్పడుతున్నాయనేది బహిరంగ రహస్యం.ఇలాంటి కత్తిమీద సాము లాంటి పరిస్థితుల్లో, ఆయన పార్టీ మారుతారనే ప్రచారం జరుగుతున్నప్పటికీ, సొంత పార్టీ బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా ఎక్కడా ఒక్క మాట కూడా మాట్లాడకుండా సైలెంట్‌గా ఉండటమే ఒక రకంగా గొప్ప విషయం. ఈ సున్నితమైన తరుణంలో మల్లారెడ్డి లాంటి సీనియర్ నేతను గుర్తించకుండా, ఆయనపై సోషల్ మీడియా ద్వారా దాడి చేయించడం వల్ల బీఆర్ఎస్‌కు ఎలాంటి రాజకీయ ప్రయోజనమూ ఉండదు. మల్లారెడ్డి కేవలం ఒక సాధారణ ఎమ్మెల్యే మాత్రమే కాదు; మేడ్చల్ నియోజకవర్గంతో పాటు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో తనకంటూ ఒక ప్రత్యేక వర్గాన్ని, బలమైన అనుచరగణాన్ని సంపాదించుకున్న ఒక స్టేచర్ ఉన్న లీడర్. ఆయన వ్యాపారాలు, విద్యాసంస్థల రక్షణ కోసం అధికార పక్షంతో సఖ్యతగా ఉండటం రాజకీయంగా సహజం. అంతమాత్రానికే ఆయనను బలిపశువును చేస్తూ ట్రోలింగ్ చేయడం వల్ల లాభం కంటే నష్టమే ఎక్కువ.రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు ఉండరు. రేపటి రోజున రాజకీయ సమీకరణాలు మారి, కాంగ్రెస్ లేదా బీజేపీ కంటే బీఆర్ఎస్ పార్టీయే తమ భవిష్యత్తుకు బెటర్ అని మల్లారెడ్డి భావిస్తే..ఆయన పార్టీ మారాలనే ఆలోచనను పక్కన పెట్టి మళ్లీ గులాబీ గూటిలోనే కొనసాగే అవకాశం ఉంటుంది. అలా కాకుండా ఇప్పుడే ఆయనను టార్గెట్ చేసి దూరం చేసుకుంటే, ఆయన అధికార పార్టీ వైపు అడుగులు వేయడానికి బీఆర్ఎస్సే స్వయంగా దారి చూపించినట్లవుతుంది. కాబట్టి, ఆవేశంతో కాకుండా ఆలోచనతో, మల్లారెడ్డి లాంటి సీనియర్ల విషయంలో వ్యూహాత్మక మౌనాన్ని ప్రదర్శించడమే బీఆర్ఎస్ లీడర్‌షిప్‌కు మేలు చేకూరుస్తుందని అనుకోవచ్చు.

# క్రమశిక్షణే ఆయుధం.. ఉద్యోగమే లక్ష్యం

**ఖానాపురం(వరంగల్):** గిరిజన విద్యార్థుల భవిష్యత్‌కు బంగారు బాటలు వేయడానికి.. వారికి ఉత్తమవిద్యను, క్రమశిక్షణతో కూడిన విలువైన జీవితాన్ని అందించడానికి, సైనిక ఉద్యోగాలు సాధించడానికి చక్కని వేదిక వరంగల్ జిల్లా ఖానాపురం మండలం అశోక్‌నగర్ గిరిజన సైనిక్‌స్కూల్. ఇందులో సీటు సాధిం చిన విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉం టుంది. క్రమశిక్షణే ఆయుధంగా.. ఉద్యోగమే లక్ష్యంగా ప్రతీ విద్యార్థి సంపూర్ణ వ్యక్తిగా ఎదిగేందుకు సైనిక్‌స్కూల్ దోహదపడుతోంది. అశోక్‌నగర్‌లో 1985లో 105 ఎకరాల విస్తీర్ణంలో గిరిజన గురుకుల పాఠశాలను ఏర్పాటు చేశారు. ఇక్కడ ఎంతో మంది పేద విద్యార్థులు విద్యనభ్యసించి ఉన్నత స్థాయికి ఎదిగారు. డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, వివిధ ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. ఇదే క్రమంలో 2018లో అప్పటి నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రత్యేక చొరవ చూపి గిరిజన గురుకుల పాఠశాలను గిరిజన సైనిక్ స్కూల్‌గా అప్‌గ్రేడ్ చేయించారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి రూ.కోట్లు మంజూరు చేయిం చి అధునాతన వసతులను కల్పించారు. దీంతో గిరిజన సైనిక్ స్కూల్ ప్రారంభమైంది. ప్రస్తుతం సైనిక్ స్కూల్‌లో (6వ తరగతి నుంచి డిగ్రీ వరకు) 720 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. అదేవిధంగా బోధన సిబ్బంది 35, బోధనేతర సిబ్బంది 25 మంది విధులు నిర్వహిస్తున్నారు. మొదట్లో అందరు విద్యార్థులకు ప్రవేశ పరీక్ష, దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించి ప్రవేశాలు కల్పించేవారు. కానీ, గత రెండేళ్లుగా రాష్ట్రంలోని గిరిజన గురుకులాల్లో చదువుకునే విద్యార్థుల నుంచే మెరిట్ విద్యార్థుల కు సైనిక్ స్కూల్‌లో ప్రవేశాలు కల్పిస్తున్నారు. సైనిక్ స్కూల్లో 6వ తరగతిలో సీటు సాధించిన విద్యార్థి డిగ్రీ వరకు ఇక్కడే పూర్తిచేయవచ్చు. సీటు సాధించిన విద్యార్థులకు చదువుతో పాటు పోటీ పరీక్షల కోసం రాటుదేలేలా ఉపాధ్యాయులు శిక్షణ ఇస్తున్నారు.

దీంతో సైనిక్ స్కూల్ విద్యార్థులు ఎంతో మంది ఐఐటీ, ఐఐఐటీ, నీట్, సెంట్రల్ యూనివర్సిటీలలో సీట్లు సాధిస్తున్నారు. అంతేకాకుండా ప్రభుత్వ ఉద్యోగాలు సైతం సులభంగా సాధిస్తున్నారు. ముగ్గురు ఆర్మీ రిటైర్డ్ ఉద్యోగులు, ముగ్గురు పీడీల పర్యవేక్షణలో విద్యార్థులకు రన్నింగ్, ఈవెంట్స్‌లలో శిక్షణ ఇస్తున్నారు. ఇప్పటి వరకు సైనిక్ స్కూల్‌కు చెం దిన 135 మంది విద్యార్థులు అంతర్జాతీయ, జాతీ య, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. దీం తో పాటు ఆగస్టు 15, జనవరి 26న ఢిల్లీలో జరిగే పరేడ్‌కు ఎంపికయ్యారు.

**71 మంది విద్యార్థులకు ఉద్యోగాలు**

గిరిజన సైనిక్ స్కూల్‌కు చెందిన 71 మంది విద్యార్థులు వివిధ ఉద్యోగాలు సాధించారు. ఇందులో 46 మంది విద్యార్థులు అగ్నివీర్‌కు ఎంపికై దేశ సేవలో ఉన్నారు. 9 మంది పోస్టల్ శాఖలో, ఐదుగురు పోలీసు కానిస్టేబుల్స్‌గా, ముగ్గురు నేవీలో, ముగ్గురు సెంట్రల్ పోలీస్ ఫోర్స్‌లో, ఇద్దరు అగ్నిమాపక శాఖలో ఉద్యోగాలు సాధించారు. ఏటా అగ్నివీర్‌లో సైనిక్ స్కూల్ విద్యార్థులు డబుల్ డిజిట్‌లో ఉద్యోగాలు సాధించి ఔరా అనిపించుకుంటున్నారు. సైనిక్ స్కూల్‌ను మరింత బలోపేతం




చేసి భవిష్యత్‌లో గిరిజన విద్యార్థులు మరిన్ని కొలువులు సాధించేలా తీర్చిదిద్దాలని పలువురు కోరుతున్నారు.

**ప్రతీ విద్యార్థిని ఉత్తమంగా తీర్చిదిద్దడమే లక్ష్యం**

**గట్ల సురేందర్, ప్రిన్సిపాల్, సైనిక్ స్కూల్**

ప్రతీ విద్యార్థిని ఉత్తమంగా తీర్చిదిద్దడ మే లక్ష్యంగా కృషి చేస్తున్నాం. ఖాకీ కొలువుల కు విద్యార్థులను సన్నద్ధం చేయడం ప్రథమ కర్తవ్యం. అంతేకాకుండా జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో సీట్లు సాధించడమే లక్ష్యంగా శిక్షణ ఇస్తున్నాం. సైనిక్ స్కూల్ విద్యార్థులను డిఫెన్స్‌లో ఉద్యోగాలు సాధించేలా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. స్కూల్ నుంచి బయటకు వచ్చిన ప్రతీ విద్యార్థి సమాజానికి మేలు చేసేలా తీర్చిదిద్దుతున్నాం. ప్రభుత్వ సహకారం బాగుంది.

# ఫలించిన 22 ఏళ్ల పోరాటం...

**మెదక్, జూలై 21:**ఫ్యాబ్‌సిటీ భూ నిర్వాసిత రైతుల 22 ఏళ్ల పోరాటం ఫలించింది. కందుకూరు మండలం లేమూరులోని సర్వే నంబర్ 102లో అభివృద్ధి చేసిన ప్లాట్లను కేటాయించేందుకు రెవెన్యూ, టీజీఐఐసీ అధికారులు అంగీకరించారు. ఆరుగురు సీఎంలకు విన్నవించి, ఇటీవల మూడు నెలల పాటు దీక్షలు చేసిన రైతుల సమస్యను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో మార్గం సుగమమైంది. ఈ మేరకు 23 మంది సీలింగ్ పట్టాదారులకు 325 చ.గజాలు, కాస్తులో ఉన్న 148 మందికి 200 చ.గజాల చొప్పున ప్లాట్లు దక్కనున్నాయి. అయితే 38ఈ పట్టాదారుల సమస్య పరిష్కారం కావాల్సి ఉంది.ఫ్యాబ్‌సిటీ భూ నిర్వాసితుల సుదీర్ఘ పోరాటం ఎట్టకేలకు 22 సంవత్సరాల తర్వాత ఫలించింది. నిర్వాసిత రైతులకు రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం లేమూరులో ప్లాట్లు కేటాయించడానికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. జీహెచ్ఎంసీ పరిధిలోని తుక్కుగూడ డివిజన్ పరిధిలోని రావిర్యాల, జెన్నాయిగూడ గ్రామాల్లో మొత్తం 730.17 ఎకరాల భూమిని 2003-04లో అప్పటి ప్రభుత్వం ఏపీఐఐసీ కోసం సేకరించింది. ఇందులో కొండలు, గుట్టలు ఉన్న ప్రాంతాన్ని మినహాయించి.. మిగిలిన 679.13 ఎకరాలకు పరిహారంగా జెన్నాయిగూడ వద్ద 35 ఎకరాలను అభివృద్ధి చేసి ప్లాట్ల రూపంలో కేటాయిస్తామని అప్పట్లో ప్రతిపాదించారు. అయితే.. ఆ సమయంలో కేటాయించిన ప్యాకేజీకి 38ఈ పట్టా రైతులు అంగీకరించకపోవడంతో కేటాయింపు ప్రక్రియ వాయిదా పడుతూ వచ్చింది. ఆ తర్వాత ప్రభుత్వాలు మారడంతో బాధితులకు న్యాయం జరగలేదు. ఈ సమస్య పరిష్కారం కోసం భూనిర్వాసిత రైతులు గత 22 ఏళ్లుగా విరామం లేకుండా పోరాటం చేస్తూనే ఉన్నారు. ఉమ్మడి రాష్ట్రం నుంచి నేటి వరకు దాదాపు ఆరుగురు ముఖ్యమంత్రుల దృష్టికి తమ సమస్యను తీసుకెళ్లారు. 2003లో అప్పటి ఉమ్మడి రాష్ట్ర సీఎం చంద్రబాబును, 2006లో వైఎస్ రాజశేఖరరెడ్డిని కలిశారు. ఆ తర్వాత కొణిజేటి రోశయ్య, నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిలకు వినతిపత్రాలు ఇచ్చారు.

# ఎల్ నినో సవాళ్లపై తెలంగాణ సర్కార్ ప్రణాళిక

- మొదటి పేజీ తరువాయి

వివరించారు. పగటి పూట విరివిగా, తక్కువ ధరకు లభించే సౌర విద్యుత్‌ను (సోలార్ పవర్) గరిష్టంగా వినియోగించుకోవడం ద్వారా ప్రజలపై, ప్రభుత్వంపై పడే ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. సోలార్ సమయాన్ని సమర్థవంతంగా వాడుకుంటూ, తదుపరి అవసరాలకు థర్మల్ విద్యుత్‌ను క్రమబద్ధంగా వినియోగించడం ద్వారా గ్రిడ్ స్థిరత్వాన్ని కాపాడుతున్నామని స్పష్టం చేశారు.ఉష్ణోగ్రతలు పెరగడంతో పగలు, రాత్రి అనే తేడా లేక ఫ్యాన్లు, ఏసీలు, లైట్లు, బోర్‌వెల్స్, లిఫ్ట్ ఇరిగేషన్ మోటార్ల వాడకం భారీగా పెరిగిందన్నారు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క. సాధారణంగా వర్షాకాలంలో విద్యుత్ డిమాండ్ తక్కువగా ఉంటుంది, కానీ ఎల్ నినో ప్రభావంతో తెలంగాణలో ప్రస్తుత డిమాండ్ ఏప్రిల్ (వేసవి) నాటి గరిష్ట (పీక్) స్థాయికి చేరుకుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా మారుతున్న సీజన్లకు అనుగుణంగా విద్యుత్ వినియోగంలో మార్పులు వస్తున్నాయని, పెరిగిన అవసరాలకు తగ్గట్టుగా ఎనర్జీ ప్లానింగ్ రూపొందించుకోవడంలో తెలంగాణ ముందుంటుందని తెలిపారు. ఏసీలు, ఫ్యాన్లు, మోటార్ల వాడకంలో వస్తున్న మార్పులను దృష్టిలో ఉంచుకుని వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించడమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు.సమాజంలో చైతన్యం తీసుకురావడానికి విషయ నిపుణులను ఆహ్వానించి ఈ సదస్సును ఏర్పాటు చేసిన ప్లానింగ్ శాఖను ఉప ముఖ్యమంత్రి అభినందించారు. వ్యవసాయ, విద్యుత్, సాగునీటి భూగర్భ జల శాఖలతో పాటు అనుబంధ శాఖలన్నింటినీ సమన్వయం చేసుకుని సదస్సును నిర్వహించడం ప్రణాళికా శాఖ ప్రతిభకు, సామాజిక బాధ్యతకు నిదర్శనమని కొనియాడారు. ఇటువంటి అవగాహన సదస్సులను భవిష్యత్తులో జిల్లాల వారీగా కూడా నిర్వహించి ప్రజలను భాగస్వాములను చేస్తూ పూర్తి స్థాయి చైతన్యం తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. పాలనాధికారులు తమ విధులతో పాటు సమాజానికి మేలు చేసే ఇటువంటి అంశాలలో ప్రజలను చైతన్యవంతం చేయడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో ఎనర్జీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ నవీన్ మిట్టల్, ప్లానింగ్ సెక్రెటరీ గౌరవ ఉప్పల్, ఐఏఎస్ అధికారులు దివ్య దేవరాజన్, గోపి, జితేష్ వి పాటిల్ ప్లానింగ్ డైరెక్టర్ రూఫొస్ దత్తం తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 30లోగా తనిఖీలు పూర్తి కావాలి

- మొదటి పేజీ తరువాయి

ప్రాధాన్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ విధివిధానాల్లో భాగంగా ప్రతి ఆర్‌సీవో కచ్చితంగా వారానికి మూడు రోజులు క్షేత్రస్థాయిలో పర్యటించి, కనీసం ఆరు గురుకుల విద్యాసంస్థలను నేరుగా సందర్శించాలని మంత్రి ఆదేశించారు. విధుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని హెచ్చరించిన ఆయన, స్వయంగా తాను కూడా ప్రతి నెలా కనీసం 15 గురుకులాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తానని వెల్లడించారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా ఎక్కడా ఫుడ్ పాయిజనింగ్ వంటి ఘటనలు జరగకుండా ఆహార నాణ్యతపై ప్రత్యేక నిఘా పెట్టాలని అధికారులకు సూచించారు. చదువుతో పాటు క్రీడలు, కళలు, వ్యక్తిత్వ వికాసానికి ప్రాధాన్యమిస్తూ, ఒత్తిడి తగ్గించేందుకు సైకాలజిస్టులతో ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించాలని కోరారు. మరొక వైపు సొంత భవనాలు లేని గురుకులాలకు భూముల సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా మూసీ గురుకులానికి సొంత భవన నిర్మాణానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాలకు కేటాయించే నిధుల్లో ఆరు శాతాన్ని అత్యవసర మరమ్మతులకు వినియోగించుకునేలా అనుమతించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి గురుకులంలో రెయిన్‌వాటర్ హార్వెస్టింగ్ విధానాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని, విద్యార్థుల భాగస్వామ్యంతో విస్తృతంగా మొక్కలు నాటించి వాటిని సంరక్షించే బాధ్యతలను కూడా వారికి అప్పగించాలని ఆర్‌సీవోలకు మంత్రి పొన్నం ప్రభాకర్ దిశానిర్దేశం చేశారు.

## 'సమాధానం చెప్పాల్సింది లాఠీలతో కాదు'.. కాక్రోచ్ పార్టీ ర్యాలీకి కేటీఆర్ మద్దతు

- మొదటి పేజీ తరువాయి

ఖండించారు. ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సింది లాఠీలతో కాదని, రాజ్యాంగం ప్రతి పౌరుడికి ప్రశ్నించే హక్కు కల్పించిందని పేర్కొన్నారు. విభేదాల గొంతు నొక్కే ప్రయత్నాలను కేంద్రం వెంటనే ఆపాలని, జవాబుదారీతనం కోసం పోరాడుతున్న విద్యార్థులకు తాను సంఘీభావం ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఇదే అంశంపై తెలంగాణ కాంగ్రెస్ కూడా సోమవారం రాత్రి హైదరాబాద్‌లో ర్యాలీ నిర్వహించింది. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజహరుద్దీన్ పాల్గొన్నారు. నీట్ ప్రశ్నపత్రం లీక్‌కు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని పొన్నం డిమాండ్ చేశారు. మరోవైపు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా ఢిల్లీలో నిరసన తెలిపిన విద్యార్థులకు మద్దతు ప్రకటిస్తూ, పోలీసుల చర్యలను ఖండించారు.

## అంగరంగ వైభవంగా బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవం...

- మొదటి పేజీ తరువాయి

ఎక్కడ కూడా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి ఒక్కరికి అమ్మవారి కళ్యాణం తికలించేలా, దర్శనం కలిగేలా ఏర్పాట్లు చేపట్టారు. కళ్యాణం తదుపరి కూడా అమ్మవారిని దర్శించుకొనుటకు భక్తులు ప్రజలు తండోపతండాలుగా తరలివస్తున్నారు.ఈ కళ్యాణ మహోత్సవంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా,డిసిపి ట్రాఫిక్ కాజల్ సింగ్, జాయింట్ కమిషనర్ రామకృష్ణారావు, ఈవో వినోద్ రెడ్డి, విద్యుత్ జిహెచ్ఎంసి, హెచ్ఎం డబ్ల్యూ ఎస్ ఎస్, మెడికల్, రెవెన్యూ, దేవాదాయ శాఖ, పోలీస్ సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్న హరీష్ రావు...

- మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి సందేహం వ్యక్తం చేశారు. ముందు టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పాలంటూ హరీష్ రావుకు సూచించారు. దేవాదులలో 7 పంపులు నడుస్తున్నాయని.. నేడు మరో రెండు అందుబాటులోకి వస్తాయని అన్నారు. రూ.14 వందల కోట్ల సంగతి ఏమిటో ముందు సమాధానం చెప్పాలంటూ హరీష్ రావును మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు.

## బయిటపడుతున్న అసంతృప్తి...

మొదటి పేజీ తరువాయి

దీనిని కేవలం ఒక విద్యార్థుల సమస్యగా చూడవచ్చు గాక, కానీ కేంద్ర ప్రభుత్వంపై ముందే అసంతృప్తితో ఉన్న విపక్షాలకు, విద్యార్థి సంఘాలకు ఇది బలాన్నిచ్చే అంశంగా మారింది. ఈ నిర్లక్ష్య వైఖరి కేంద్ర ప్రభుత్వానికి ఒక తీవ్రమైన మేల్కొలుపు కాక తప్పదు.ఈ నిరసనల ఉధృతి వెనుక ఉన్న ప్రధాన శక్తులు దేశ యువత, విద్యార్థులే. నిరుద్యోగం, పేపర్ లీకేజీలు, పోటీ పరీక్షల నిర్వహణలో ఎదురవుతున్న అవకతవకలతో విసిగిపోయిన యువత అసంతృప్తిని ప్రభుత్వం ఏమాత్రం తేలికగా తీసుకోకూడదు. వాస్తవానికి ఇప్పటికే నీట్ రీ-ఎగ్జామ్ పూర్తయి, సవరించిన ర్యాంకులు కూడా విడుదలయ్యాయి. అయినప్పటికీ దేశవ్యాప్తంగా నిరసనల జ్వాలలు ఆరకపోవడానికి కారణం.. విద్యార్థులకు ప్రభుత్వంపై నమ్మకం సడలడమే! ప్రక్రియ ముగిసినా నైతిక బాధ్యత, జవాబుదారీతనం లోపించాయన్న భావన యువతలో ఆందోళనగా రూపాంతరం చెందింది. ఇలాంటి అసంతృప్తులు క్రమంగా పేరుకుపోయి, ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకతగా మారే ప్రమాదముంది.ఈ సంక్షోభం ఇంత పెద్దది కావడానికి కేంద్ర ప్రభుత్వంలో నెలకొన్న కొన్ని వ్యూహాత్మక పొరపాట్లు, అహంకారపూరిత ధోరణులే కారణమనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను నేరుగా రాజీనామా చేయించడం ద్వారా ప్రభుత్వం బలహీనపడిందనే సంకేతాలు ఇవ్వకూడదని భావించినా.. ప్రణాళికలో ఉన్న కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ లేదా మార్పు చేర్పుల నెపంతో ఆయనను ఆ శాఖ నుంచి తప్పించి ఉంటే పరిస్థితి ఇంతవరకు వచ్చేది కాదు. జవాబుదారీతనాన్ని చూపించడంలో ఆలస్యం చేయడం వల్లే సమస్య సద్దుమణగకపోగా, రోడ్లెక్కి నిరసనలు తెలిపేంతవరకు వెళ్లింది.కాలయాపన చేయడం, నిరసనకారుల డిమాండ్లను తొలినాళ్లలోనే వినకపోవడం వల్ల వచ్చిన స్వయం తప్పిదాలతోనే ఈ సమస్య ఇంత క్లిష్టంగా తయారైంది. అధికారంలో ఉన్నవారు తమ సొంత ఇమేజ్ కంటే, లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు, విద్యా వ్యవస్థ విశ్వసనీయతకే ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రక్షాళన జరుగుతుందన్న నమ్మకాన్ని కలిగించడంలో విఫలమైతే, అది కాలక్రమేణా ప్రభుత్వ నైతిక పునాదులనే దెబ్బతీస్తుంది. నీట్ వ్యవహారంలో జరిగిన లోపాలకు బాధ్యత వహిస్తూ, కేంద్రం తన వైపు నుంచి సరైన రీతిలో అకౌంటబిలిటీ ను చాటుకోవాల్సిన అవసరం ఉంది. కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి, నీట్ నిర్వహణలో జరిగిన పొరపాట్లకు పరిహారంగానో లేదా వ్యవస్థాగత ప్రక్షాళన ద్వారానో తమ వైపు ఉన్న తప్పుకు తగిన ప్రాయశ్చిత్తం చేసుకోవాలి. పారదర్శకమైన సంస్కరణలను అమలు చేస్తామని, భవిష్యత్తులో ఇలాంటి లీకేజీలు, అక్రమాలు పునరావృతం కావని విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు బలమైన హామీ ఇవ్వాలి. రాజకీయ విభేదాలను, ఈగోలను పక్కనబెట్టి, దేశానికి వెన్నుముక లాంటి యువతను శాంతింపజేసి, వారిలో నమ్మకాన్ని పునరుద్ధరించడమే కేంద్రం ముందున్న ఏకైక పరిష్కారం!

## విద్యార్థుల భవిష్యత్తుకు ఎలాంటి నష్టం జరగనివ్వబోం...

మొదటి పేజీ తరువాయి

పార్టీ 'మంగళ్ మిలన్' సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో ప్రధాని మోదీ మాట్లాడారు. నీట్ పరీక్షా వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం కొనసాగించేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.ఈ సమావేశం అనంతరం కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు మీడియాతో మాట్లాడారు. ఈ భేటీలో ప్రధాని మోదీతో చర్చించిన విషయాలను మీడియాకు వెల్లడించారు. నీట్ పేపర్ లీక్ అంశం వెలుగులోకి వచ్చిన వెంటనే కేంద్ర ప్రభుత్వం స్పందించి చర్యలు చేపట్టిందని తెలిపారు. ఈ కేసులో ఇప్పటికే 13 మందిని అరెస్టు చేసి జైలుకు పంపించినట్లు చెప్పుకొచ్చారు. విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నీట్ పున:పరీక్ష నిర్వహణకు ప్రాధాన్యం ఇచ్చామని, ఈ ఫలితాలను కూడా ఆలస్యం లేకుండా ప్రకటించినట్లు పేర్కొన్నారు.

# ముందుకు సాగని ఎస్ ఐఆర్




**హైదరాబాద్, జూలై 21:**హైదరాబాద్ SIR ప్రక్రియ సజావుగా నడవటం లేదు. బీఎల్ఓలు ఎన్యుమరేషన్ ఫారంలను పంపిణీ చేసి తిరిగి ఇవ్వాలని ఎన్నికల కమిషన్ వెల్లడించింది. హైదరాబాద్ లో మాత్రం బీఎల్ఓలు SIR ప్రక్రియలో చురుగ్గా పాల్గొనడం లేదు. హైదరాబాద్ నగరం పరిధి ఎక్కువ కావడం, అపార్ట్ మెంట్లు ఎక్కువగా ఉండటంతో వాచ్ మెన్ కు ఎన్యుమరేషన్ ఫారాలు ఇచ్చి వెళ్లిపోయే వారి సంఖ్య ఎక్కువగా కనపడుతుంది. ఎన్యుమరేషన్ ఫారాలు నింపడానికి అవసరమైన సలహాలు, సూచనలు కూడా చేయకపోవడంతో బీఎల్ఓలు అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్నారు. హైదరాబాద్ నగరంలో ఇప్పటి వరకూ ఇరవై శాతం మాత్రమే ఎన్యుమరేషన్ జరిగిందని చెబుతున్నారు. బీఎల్ఓలు పెద్దగా పట్టించుకోకపోవడంతోనే SIR ప్రక్రియ సజావుగా నడవడం లేదు. పైగా బీఎల్ఓలు ఎన్యుమరేషన్ ఫారం పూర్తి చేయడంలో సహకరించాల్సింది పోయి అసలు పట్టీపట్టన్నట్లు వ్యవహరించడంతోనే ఈ ప్రక్రియ సజావుగా జరగడం లేదు. అనేక మంది తమకు ఓట్లు ఉన్నా లేకపోయినా పరవాలేదు అనుకునే దశకు చేరుకున్నారు. బీఎల్ఓలు నిర్లక్ష్యం వల్లనే ఈ పరిస్థితి తలెత్తిందని అంటున్నారు. .. దీనికి బీఎల్ఓలను ప్రశ్నిస్తే తాము వచ్చి ఫారాలు నింపేందుకు సహకరించలేమని, తమకు మంచినీళ్లు కూడా ఇవ్వడం లేదని ఎదురుదాడికి దిగుతున్నారు. అనేక ప్రాంతాల్లో ఇలాంటి పరిస్థితులే నెలకొన్నాయి. హైదరాబాద్ లో అపార్ట్ మెంట్లు ఎక్కువగా ఉంటాయి. వీటన్నింటికీ ఎక్కి దిగాలంటే కష్టమే. కానీ తమకు మంచి నీళ్లు ఇవ్వలేదని, టీ అడగలేదంటూ కుంటిసాకులు చెబుతూ ా×= ప్రక్రియ ను నీరుగార్చడమేంటన్న ప్రశ్న తలెత్తుతుంది. ఇప్పటికైనా రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఉన్నతాధికారులు జోక్యం చేసుకోకపోతే ఆగస్టు 3వ తేదీ వరకూ పెంచినా ఈ SIR ప్రక్రియ సజావుగా పూర్తి కాదన్న వాస్తవం గ్రహించాలి.

## ఆ ఘటనకు బాధ్యత వహిస్తూ అమిత్ షా రాజీనామా చేయాలి: ఎంపీ చామల



**ఢిల్లీ, జూలై 21 :** పార్లమెంటులో ప్రతిపక్ష నేతలు ప్రస్తావించిన అంశాలపై కేంద్రం ఎందుకు సమాధానం చెప్పట్లేదని కాంగ్రెస్ భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు. ఈరోజు (మంగళవారం) ఆర్ఎంఎల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సీజేపీ పార్టీ మద్దతుదారు, కార్యకర్తలను కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఎంపీలు పరామర్శించారు. ఈ సందర్భంగా ఎంపీ చామల మాట్లాడారు. నిన్న సీజేపీ కార్యకర్తలపై ఢిల్లీ పోలీసులు లాఠీఛార్జ్ చేశారని అన్నారు. ఈ ఘటనలో పలువురు సీజేపీ కార్యకర్తలకు గాయాలయ్యాయని వెల్లడించారు.

**ధర్మేంద్ర ప్రధాన్‌ని ఎందుకు కాపాడుతున్నారు..**

ఆర్ఎంఎల్ ఆస్పత్రిలో సీజేపీ కార్యకర్తలను రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో కలిసి పరామర్శించినట్లు ఎంపీ చామల చెప్పుకొచ్చారు. విద్యార్థులపై లాఠీఛార్జ్ చేసిన ఘటనకు బాధ్యత వహిస్తూ కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ని ప్రధాని నరేంద్రమోదీ ఎందుకు కాపాడుతున్నారని ప్రశ్నించారు.

**ప్రజా సమస్యలను మోదీ పరిష్కరించాలి..**

ధర్మేంద్ర ప్రధాన్‌తో ఎందుకు రాజీనామా చేయించట్లేదని ఎంపీ చామల నిలదీశారు. ప్రధాని మోదీని మూడోసారి ప్రజలు ఎన్నుకున్నారని తెలిపారు. ప్రజా సమస్యలను మోదీ పరిష్కరించే దిశగా ఎందుకు ముందుకు పోవట్లేదని నిలదీశారు. రైతులు హరియాణాలో ఆందోళన చేస్తున్నారని, వారిని ఎందుకు అడ్డుకుంటున్నారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు.

## ముడి పొగాకుపై జీఎస్టీ 40 శాతం నుంచి 28 శాతానికి తగ్గించాలి..

**కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసి వినతిపత్రం అందజేసిన ఏపీ మంత్రులు, ఎంపీల బృందం**



**న్యూఢిల్లీ, జూలై 21:**ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, సహచర మంత్రులు, ఎంపీలతో కలసి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ని పార్లమెంట్ లో కలిసి ముడి పొగాకు (సూచీ 2401)పై ప్రస్తుతం అమలులో ఉన్న 40 శాతం జీఎస్టీని 28 శాతానికి తగ్గించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో పొగాకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లి, రైతుల ప్రయోజనాలను పరిరక్షించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇది కేవలం ముడి పొగాకు (సూచీ 2401)కు సంబంధించిన అంశమని, తయారైన పొగాకు ఉత్పత్తులకు దీనికి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. జీఎస్టీ పెంపు కారణంగా రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న ఖీజఒ పొగాకు విలువపై తీవ్ర ప్రభావం పడుతున్న నేపథ్యంలో, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని జీఎస్టీని 40 శాతం నుంచి 28 శాతానికి తగ్గించాలని కోరారు. ఈ నిర్ణయం ద్వారా పొగాకు రైతులు, డీలర్లు, ఎగుమతిదారులకు ఉపశమనం లభించడంతో పాటు అంతర్జాతీయ మార్కెట్లో భారత పొగాకు ఎగుమతుల పోటీతత్వం మరింత మెరుగుపడుతుందని తెలిపారు. ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, త్వరితగతిన తగిన నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర మంత్రులు, ఎంపీలు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరారు. ఈ కీలక సమావేశంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస రాజు, ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, పార్లమెంట్ సభ్యులు దగ్గుబాటి పురంధేశ్వరి, లావు శ్రీకృష్ణదేవరాయలు, కలిశెట్టి అప్పలనాయుడు, మాగుంట శ్రీనివాసులు రెడ్డి, బస్తీపాటి నాగరాజు, బీద మస్తానీ రావు, తదితరులు పాల్గొన్నారు.


## 'ఒకరిపైనే చర్యలు సరికాదు'..

**ట్రైనీ ఐపీఎస్ అంశంపై మాజీ సీబీఐ డైరెక్టర్ నాగేశ్వరరావు**

**హైదరాబాద్, జూలై 21**: ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి అంశంపై మాజీ సీబీఐ డైరెక్టర్, రిటైర్డ్ ఐపీఎస్ నాగేశ్వరరావు స్పందించారు. ఉదయ్ కృష్ణారెడ్డికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ప్రేమ సంబంధం విఫలమైతే దానిని క్రిమినల్ కేసుగా మార్చొద్దని సూచించారు. నిష్పాక్షికంగా దర్యాప్తు జరగాలని సూచించారు. ఎఫ్ఐఆర్ నమోదైన వెంటనే ఉదయ్ కృష్ణారెడ్డిని సస్పెన్షన్ చేయడం.. ప్రశ్నలు లేవనెత్తేలా ఉందన్నారు. పరస్పర అంగీకారంతో సంబంధం ఉంటే ఇద్దరికీ సమానంగా క్రమశిక్షణా చర్యలు ఉండాలని రిటైర్డ్ ఐపీఎస్ వ్యాఖ్యానించారు. ఒకరిపై మాత్రమే చర్యలు తీసుకోవడం సముచితం కాదని అభిప్రాయపడ్డారు. ఉదయ్ కృష్ణారెడ్డి సస్పెన్షన్‌ను పునఃసమీక్షించాలని కేంద్ర హోంశాఖకు విజ్ఞప్తి చేశారు. దర్యాప్తు పూర్తయ్యే వరకు ఉదయ్‌కు శిక్షణ కొనసాగించే అవకాశం ఇవ్వాలన్నారు. నిష్పాక్షిక దర్యాప్తు జరిగేలా చూడాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్, తెలంగాణ డీజీపీకి విజ్ఞప్తి చేశారు.

# 78 మండలాల్లో కరువు జాడలు

**హైదరాబాద్, జూలై 21:**తెలంగాణ రాష్ట్రంలో వర్షాలు లేక రైతుల పరిస్థితి దయనీయంగా మారుతోంది. తెలంగాణలోనూ వానలు కురియడం లేదు. అనేక మండలాల్లో కరువు పరిస్థితులు నెలకొన్నాయి. తాగు, సాగు నీటికి కూడా ఇబ్బందికరంగా మారింది. వానలు లేకపోవడంతో ప్రాజెక్టుల్లో నీరు లేదు. తెలంగాణ ఎక్కువగా భూగర్భ జలాల పై ఆధారపడి సేద్యం సాగుతుంది. కానీ విపరీతమైన ఎండల కారణంగా చాలా బోర్లు ఎండిపోయాయి. అనేక మండాలలను కరువు పరిస్థితులు ప్రకటించడానికి ప్రభుత్వం సిద్ధమయింది. ఎల్ నినో ప్రభావం తెలంగాణలో స్పష్టంగా కనిపిస్తుంది. మరొకవైపు జులై నెలలో చల్లదనాన్ని నిండుకుని ఉండే తెలంగాణ నేటికీ వేసవి కాలాన్ని తలపిస్తుంది. హైదరాబాద్ వాతావరణ కేంద్రం అంచనా మేరకు ఈరోజు వానలు అక్కడకక్కడ పడతాయని, తేలికపాటి వానలు మాత్రమే పడతాయని చెప్పింది. ఈ కరువు నుంచి బయటపడాలంటే కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాల్సిందే. ఈ ఏడాది వర్షాకాలం ప్రారంభమైనప్పటి నుంచి రెండు నెలలు గడుస్తున్నా, రాష్ట్రంలోని 78 మండలాల్లో చుక్క వర్షం కూడా పడలేదు. చెరువులు పూర్తిగా ఎండిపోయి, పంట పొలాలు కష్టాల్లో ఉన్నాయి. వాతావరణ శాఖ తెలిపిన సమాచారం ప్రకారం, రాష్ట్రంలో సగటున 24 రోజులే వర్షాలు కురిసినట్లు



తెలుస్తోంది. పలు జిల్లాల్లో పది రోజులు కూడా వర్షం కురవలేదని అధికారులు పేర్కొన్నారు. నేలలో తేమ ఆరిపోయి, నాటిన విత్తనాలు మాడిపోతున్నాయి. కొన్ని మొలకెత్తినప్పటికీ, అవి వాడిపోయి నేలవాలుతున్నాయి. ఈ పరిస్థితి రైతుల ఆశలను మరింతగా దెబ్బతీస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 462 మండలాల్లో లోటు వర్షపాతం నమోదవుతోంది. ములుగు జిల్లాలో మాత్రమే వర్షపాతం సాధారణ స్థాయిని మించి ఉంది. ములుగు జిల్లాలో 343.2 మిల్లీ మీటర్ల వర్షం పడాల్సి ఉండగా, 350 మిల్లీ మీటర్ల వర్షం పడింది. కానీ, మిగతా జిల్లాల్లో 33 శాతం లోటు వర్షపాతం నమోదైంది. జూన్ 1 నుండి జులై 19 వరకు సాధారణంగా 254.3 మిల్లీ మీటర్ల వర్షం పడాల్సి ఉంది, కానీ కేవలం 170.7 మిల్లీ మీటర్లు మాత్రమే కురిసాయి. గత సంవత్సరం ఇదే కాలంలో 204.3 మిల్లీ మీటర్లు వర్షం కురిసింది, అయితే ఈసారి పరిస్థితి మరింత కష్టంగా ఉంది. సాధారణంగా జులైలో నైరుతి రుతుపవనాల ప్రభావం వల్ల ఎక్కువ వర్షాలు కురుస్తుంటాయి. కానీ ఈసారి 53 శాతం లోటు వర్షపాతం నమోదవుతోంది. జూన్ నుండి సెప్టెంబర్ వరకు సాధారణంగా 740.6 మిల్లీ మీటర్ల వర్షం పడాల్సి ఉంది, కానీ ఇప్పటి వరకు పరిస్థితి చాలా దారుణంగా ఉంది. జూన్‌లో 130.3 మిల్లీ మీటర్ల వర్షం కురవాల్సి ఉండగా, 115.3 మిల్లీ మాత్రమే కురిసింది. జులైలో 227.4 మిల్లీ వర్షం పడాల్సి ఉంది, కానీ 61.5 మిల్లీ మాత్రమే కురిసింది. ఈ పరిస్థితి రైతుల సాగుకు తీవ్ర ప్రభావం చూపిస్తోంది. ములుగు జిల్లాలోని ఏటూరునాగారం మండలంలో గోదావరి నది కూడా వెలవెలబోతుంది. ఎల్‌నినో ప్రభావం వల్ల ఏర్పడుతున్న కరవు పరిస్థితుల వల్ల దాదాపు 2 వేల ఎకరాల సాగు ప్రశ్నార్థకంగా మారింది. వాజేడు, ఏటూరునాగారం, మంగంపేట, వెంకటాపురం మండలాల్లో రైతులు వర్షాల కోసం ఎదురుచూస్తున్నారు

# స్టార్టప్ టూ... స్కై హై...

**హైదరాబాద్, జూలై 21:**శ్రీహరికోటలోని సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ నుండి జూలై 18, శనివారం, మధ్యాహ్నం 12:05 ×ంకి విక్రమ్-1 ప్రయోగం ప్రారంభమైంది. 17 నిమిషాల తర్వాత, ఇది తన పేగులకు సంబంధించిన ఉపకరణాలను విజయవంతంగా విడుదల చేసింది. ఈ ఘనతకు 600 కిలోమీటర్ల దూరంలో ఉన్న హైదరాబాద్‌లో సంబరాలు గట్టిగా జరిగాయి. ఈ తొలి ప్రయోగం, 'ఆగమన్' అని పిలువబడింది, భారతదేశాన్ని ప్రైవేట్ ఆర్బిటల్ ప్రయోగ సామర్థ్యం కలిగిన మూడవ దేశంగా నిలిపింది. అయితే, తెలంగాణకు ఇది ఒక దశాబ్ద కాలం పాటు ఆవిష్కరణ వ్యవస్థను నిర్మించడానికి పెట్టిన పెట్టుబడికి ఫలితం. ఈ ప్రయాణం 2015 నవంబరులో ప్రారంభమైంది, అప్పటి ఐటీ మరియు పరిశ్రమల మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో టీ హబ్ ప్రారంభమైంది, ఇది అప్పటివరకు భారతదేశంలోనే అతిపెద్ద స్టార్టప్ ఇన్క్యుబేటర్. ప్రారంభోత్సవంలో, రతన్ టాటా దీనిని 'భారతదేశానికి కొత్త ముఖం' అని పేర్కొన్నారు. ఈ చుట్టూ, రాష్ట్రం విస్తృతమైన నెట్‌వర్క్‌ను నిర్మించింది - ప్రోటోటైపింగ్ కోసం టీ వర్క్స్, మహిళా వ్యాపారులకు, నైపుణ్యాలు, పరిశోధన మరియు అకాడమియా-ఇండస్ట్రీ సంబంధాల కోసం టాస్క్, రిచ్ తెలంగాణ రాష్ట్ర ఆవిష్కరణ సెల్. స్కైరూట్ ఎయిరోస్పేస్ ఈ వ్యవస్థలో జన్మించింది. 2018లో, మాజీ ఇస్రో శాస్త్రవేత్తలు పవన్ కుమార్ చందన మరియు నాగ భారత్ డాకా స్థాపించిన ఈ కంపెనీ, ం-ఐబఎలో ప్రారంభ సంవత్సరాలలో ఇన్క్యుబేట్ చేయబడింది, మెంటార్షిప్, పెట్టుబడిదారుల ప్రాప్తి మరియు వ్యాపార మద్దతు పొందింది. ఇది డ్రాయింగ్‌ల నుండి హార్డ్‌వేర్‌కు మారుతున్నప్పుడు, తన ఇంజనీర్లకు ప్రోటోటైపింగ్ సౌకర్యాలను అందించింది, దీని ద్వారా భాగాలను డిజైన్ చేయడం, పరీక్షించడం మరియు మెరుగుపరచడం జరిగింది. దీని వల్ల సాధించిన ఫలితాలు త్వరగా వచ్చాయి. 2022 నవంబరులో, స్కైరూట్ యొక్క ఉపఆర్బిటల్ విక్రమ్-ా, ఇస్రో యొక్క సౌకర్యాల నుండి రాకెట్‌ను ప్రయోగించిన తొలి భారతీయ ప్రైవేట్ కంపెనీగా నిలిచింది. టీ హబ్ లో జరిగిన ఒక వేడుకలో, కేటీఆర్ దీనిని భారతదేశం యొక్క అంతరిక్ష సాంకేతిక పరిశ్రమకు 'నిజంగా చరిత్రాత్మక క్షణం' అని పేర్కొన్నాడు. 'ఇది హైదరాబాద్ నుండి మరింత మంచిగా జరగలేదు' అని చెప్పాడు మరియు రాష్ట్రంలో దేశంలోని తొలి సమగ్ర రాకెట్ డిజైన్, తయారీ మరియు పరీక్షా సౌకర్యం కోసం ప్రోత్సహించాడు. 'వారు తమ రాకెట్లను ఇతర ప్రాంతాలకు పంపకూడదు' అని ఆయన అన్నారు. 2025 నవంబరులో, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, హైదరాబాద్‌లోని స్కైరూట్ యొక్క ఇన్ఫినిటీ క్యాంపస్‌లో ఫ్లైట్-రెడీ విక్రమ్-1నుఆవిష్కరించారు. 2026 మే నాటికి, ఈ కంపెనీ భారతదేశంలోనే తొలి స్పేస్ టెక్



యూనికార్న్‌గా మారింది. రెండు నెలల తర్వాత, ఇది ఉపగ్రహాలను ఆకాశంలోకి పంపించింది. విక్రమ్-1, సుమారు 20 మీటర్ల ఎత్తు, 350 కిలోల బరువున్న చిన్న ఉపగ్రహాలను తక్కువ భూమి కక్ష్యలోకి తీసుకెళ్లగలదు - ఇది హైదరాబాద్‌ను ప్రపంచ చిన్న ఉపగ్రహాల మ్యాప్‌లో బలంగా నిలబెట్టింది మరియు నగరానికి కొత్త రకం ప్రొపల్షన్, ఉపగ్రహ మరియు ఎయిరోస్పేస్-మటీరియల్స్ స్టార్టప్‌లను ఆకర్షించింది. భారతదేశానికి, ఇది ప్రైవేట్ స్పేస్‌ఫ్లైట్‌లో ఒక దూకుడు. తెలంగాణకు, ఇది చివరకు ప్రారంభానికి క్లియర్ అయిన దృష్టి.

# గ్యాప్ కంటిన్యూస్..



**మెదక్,జూలై 21 :**బీఆర్ఎస్ పార్టీలో హరీష్ రావు వర్సెస్ కేటీఆర్ పంచాయితీ నడుస్తుంది అన్న గుసగుసలు, లీకులు కొత్తేమీ కాకపోయినా, తాజాగా రంగనాయక్ సాగర్ వద్ద జరిగిన హరీష్ రావు పాదయాత్ర మరోసారి ఆ ఆరోపణలకు బలం చేకూర్చినట్లైంది. కాళేశ్వరం ప్రాజెక్టు నుండి నీటిని ఎత్తిపోసి ప్రాజెక్టులు నింపాలని, కరువులో రైతన్నలకు నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అన్నపూర్ణ సాగర్ నుండి రంగనాయక సాగర్ వరకు మాజీ మంత్రి హరీష్ రావు పాదయాత్ర చేశారు. హరీష్ రావు పాదయాత్రకు ఏర్పాట్లు కూడా భారీగానే జరిగాయి. భారీ ఫ్లెక్సీలు, బ్యానర్లు, జెండాలతో హరీష్ పాదయాత్ర సాగింది. అయితే, వాటిలో ఎక్కడా కేటీఆర్ ఫోటో లేదు. భారీ సైజులో హరీష్ రావు, చిన్నగా కేసీఆర్ ఫోటోతో మాత్రమే కనపడ్డాయి. దీంతో ఎంత సిద్ధిపేట కేంద్రంగా పాదయాత్ర చేసినా... పార్టీకి వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఉన్న కేటీఆర్ ఫోటో వేయటం కనీసం ప్రోటోకాల్. బాధ్యత. కానీ, కేటీఆర్ ఫోటోను ఎందుకు పక్కనపెట్టినట్లు? కావాలనే ఇలా చేశారన్న అభిప్రాయం వినపడుతోంది. నిజానికి తాను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా రాష్ట్రంలో పాదయాత్ర చేస్తాను అని ఇప్పటికే కేటీఆర్ ప్రకటించారు. జిమ్ లో జాయిన్ అయ్యి, రాష్ట్రవ్యాప్త పాదయాత్రకు సన్నద్ధం కూడా అవుతున్నారు. ఆ మధ్య సంగారెడ్డి జిల్లా రైతాంగానికి అండగా ఉండేందుకు, సంగమేశ్వర-బసవేశ్వర ప్రాజెక్టు కోసం పాదయాత్ర చేస్తానని హరీష్ రావు ప్రకటించారు. ఇప్పుడు సిద్ధిపేట జిల్లాలో ప్రాజెక్టుల వద్ద పాదయాత్ర చేస్తున్నారు. పైగా పార్టీ జెండాల్లో ఎక్కడా కేటీఆర్ ఫోటో లేకుండా. పార్టీలో వెనకబడకుండా ఉండేందుకే హరీష్ వర్గం ఈ పాదయాత్రలను టేకప్ చేసిందని... కావాలనే కేటీఆర్ ఫోటోను పక్కనపెట్టిందని... కృష్ణార్జునులు అని ఎంత చెప్పినా, ఆధిపత్య పోరు ఎంతలా ఉందో ఇప్పుడు కనపడుతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. గతంలో కవిత కూడా పార్టీలో కొట్లాటలు, ఆధిపత్యపోరు గురించి చెప్పిన మాటలను కూడా ప్రస్తావిస్తున్నారు.

## హైదరాబాద్‌లో కొత్తగా మరో 15 రిటైల్ మాల్స్..

**హైదరాబాద్, జూలై 21:**హైదరాబాద్‌లో రిటైల్ రంగానికి లభిస్తున్న ఆదరణతో మరో 15 కొత్త మాల్స్ ప్రారంభానికి సిద్ధమవుతున్నాయి. ప్రస్తుతం 30కి పైగా మాల్స్ ఉండగా.. కొత్తగా 6 గ్రేడ్-1, పలు గ్రేడ్-2 మాల్స్ జతకానున్నాయి. సంధ్య లులూ, ఫోరం మాల్, వంశీరామ్, బ్రూక్‌ఫీల్డ్ వంటి దిగ్గజ మాల్స్ రాబోతున్నాయి. కాగా, నిర్వహణ భారం, ఆధునిక పోటీ తట్టుకోలేక పాత మాల్స్ క్రమంగా ఆస్పత్రులు, కామర్షియల్ టవర్లుగా మారుతున్నాయి. మరోవైపు నగరంలోని అన్ని దిక్కులా మాల్స్ కల్చర్ విస్తరిస్తున్నట్లు అనరాక్ నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. హైదరాబాద్ మహానగరంలో రిటైల్ రంగం శరవేగంగా విస్తరిస్తోంది. మాల్స్ సంస్కృతి నగరంలో కొత్త శిఖరాలకు చేరుకుంటోంది. తాజాగా అందిన వివరాల ప్రకారం.. ఈ సంవత్సరాంతానికి లేదా వచ్చే ఏడాది నాటికి గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా కొత్తగా మరో 15 మాల్స్ ప్రారంభం కానున్నాయని పరిశ్రమ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇప్పటికే నగరంలో చిన్నవి, పెద్దవి కలిపి 30కి పైగా మాల్స్ అందుబాటులో ఉన్నాయి. దేశంలోనే అత్యంత వేగంగా విస్తరిస్తున్న నగరాల్లో హైదరాబాద్ ఒకటి అని అనరాక్ వంటి ప్రముఖ రియల్ ఎస్టేట్ పరిశోధనా సంస్థలు వెల్లడిస్తున్నాయి. ఒకప్పుడు కేవలం సెంట్రల్ హైదరాబాద్ ప్రాంతానికే పరిమితమైన మాల్స్, ఇప్పుడు నార్త్, ఈస్ట్, వెస్ట్, సౌత్ అంటూ నగర నలుమూలలకూ విస్తరించాయి. కొత్తగా రాబోతున్న వాటిలో ఆరు మాల్స్ గ్రేడ్-1 కేటగిరీకి చెందినవిగా ఉండనున్నాయి. దీంతో నగరంలో గ్రేడ్-1 మాల్స్ సంఖ్య 9 నుంచి 15కి చేరనుంది. మరోవైపు.. కొత్తగా అత్యాధునిక మాల్స్ రూపుదిద్దుకుంటుండటంతో పాత మాల్స్ నిర్వహణ తీవ్ర భారంగా మారి తెరమరుగయ్యే పరిస్థితి నెలకొంది. కొన్ని పాత మాల్స్ ఇప్పటికే ఆస్పత్రులుగా, వాణిజ్య సముదాయాలుగా రూపాంతరం చెందుతుండగా.. మరికొన్ని మాల్స్ నిర్మాణ దశలోనే ఇతర వాణిజ్య సంస్థలుగా మారిపోతున్నాయి. నగరంలో రాబోతున్న ప్రధాన గ్రేడ్-1 మాల్స్ చూసినట్లయితే.. నార్సింగి వద్ద దేశంలోనే అతిపెద్ద మాల్స్‌లో ఒకటిగా సంధ్య లులూ మాల్ రానుంది. రాజేంద్రనగర్‌లోని ప్రెస్టీజ్ సిటీలో దాదాపు 12 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో ఫోరం మాల్ నిర్మితమవుతోంది. గచ్చిబౌలి పరిసరాల్లో యూనిటీ మాల్, నార్సింగి వద్ద లగ్జరీ మాల్‌గా వంశీరామ్ మాల్, కోకాపేట వద్ద ఏరియా బై ఫెయిర్‌మౌంట్, కర్మాన్‌ఘాట్ వద్ద కొలీసియం మాల్ రూపుదిద్దుకుంటున్నాయి. వీటితో పాటు నానక్‌రామ్‌గూడ వద్ద ఎస్ఏఎస్ ఐ-టవర్స్ రిటైల్, రాయదుర్గంలో బ్రూక్‌ఫీల్డ్ కే రహేజా కార్ప్ మాల్, డౌన్ టౌన్ మాల్స్ అందుబాటులోకి రానున్నాయి. వీటితో పాటు మీడియం అండ్ కమ్యూనిటీ కేటగిరీ కింద రాబోతున్న గ్రేడ్-2 మాల్స్ నగరంలో రీజినల్ రిటైల్ అవసరాలను తీర్చనున్నాయి. హస్తినాపురంలో హెచ్ఎస్ఆర్ ఆర్క్ మాల్, మణికొండలో రామిరెడ్డి మాల్, బాలానగర్‌లో స్టార్ లైట్ మాల్, బండ్లగూడ పరిసరాల్లో టాప్రా మాల్ నిర్మాణంలో ఉన్నాయి. ఆధునిక సౌకర్యాలు, విశాలమైన పార్కింగ్, అంతర్జాతీయ బ్రాండ్లతో వస్తున్న ఈ కొత్త మాల్స్ రాకతో హైదరాబాద్ రిటైల్ మార్కెట్ స్వరూపమే మారిపోనుంది.

## బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణంలో అరుదైన ఘటన

**హైదరాబాద్:**బల్కంపేట రేణుకా ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణోత్సవంలో ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. ఉత్సవాలకు హాజరైన సీఎం రేవంత్రెడ్డి సతీమణి గీతారెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఒకరికొకరు మర్యాదపూర్వకంగా పూలదండలు వేసుకొని ఆత్మీయతను చాటుకున్నారు. ఈ అరుదైన క్షణం అక్కడ ఉన్న భక్తులు, నాయకుల దృష్టిని విశేషంగా ఆకట్టుకుంది. తరువాత వారంతా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## మహబూబాబాద్ జేఎన్టీయూ హెచ్ విద్యార్థుల ఆందోళన

**మహబూబాబాద్:**పట్టణంలోని జేఎన్టీయూ హెచ్ ఇంజనీరింగ్ కళాశాలలో తాగునీరు, హాస్టల్ మౌలిక వసతుల కొరతపై విద్యార్థులు క్లాసులు బహిష్కరించి నిరసన చేపట్టారు. 30 మందికి ఒకే బాత్రూమ్ ఉండటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, ప్రిన్సిపాల్, యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే నీటి సమస్యను పరిష్కరించి, అదనపు బాత్రూమ్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## బిఆర్ఎస్ ,కాంగ్రెస్ పార్టీ వైఫల్యాల వల్ల

# తెలంగాణ రాష్ట్రం నష్టపోయింది..

**రాష్ట్రంలో కమీషన్ చెల్లించకపోతే కాంట్రాక్టర్ల బిల్లులు వచ్చే పరిస్థితి లేదు..**

**రాష్ట్రంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ ఓప్పంద రాజకీయాలు..**

**తెలంగాణ అభివృద్ధి బిజెపి డబల్ ఇంజన్ సర్కార్ తోనే సాధ్యం..డికె. స్నిగ్ధ రెడ్డి**

**జోగులాంబ గద్వాల, జూలై 21(స్వై న్యూస్):**కేటీ దొడ్డి మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు శ్రీ పాద రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బీజేపీ మండల కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా యువ నాయకురాలు డికె. స్నిగ్ధ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా యువనాయకురాలు డికె. స్నిగ్ధ రెడ్డి మాట్లాడుతూరాష్ట్రం ప్రభుత్వం పూర్తిగా అప్పుల్లో కూరుకు పోయిందని గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి కేవలం కేంద్ర ప్రభుత్వ నిధులతోనే తప్ప రాష్ట్ర ప్రభుత్వం నిధులు పైసా లేదని అన్నారు.కాంగ్రెస్ పార్టీ మరోసారి అధికారంలోకిరావడానికి అబద్ధపు హామీలు జూట మాటలు చెప్పేందుకు సిద్ధమవుతున్నారని ప్రజలు కాంగ్రెస్ నాయకుల మాయలో పడకుండా కార్యకర్తలు ప్రభుత్వం కావాలని అన్నారు.ప్రస్తుతం కొనసాగుతున్న ూ×= ప్రక్రియను పార్టీ శ్రేణులు బాధ్యతాయుతంగా తీసుకుని చురుకుగా పాల్గొనాలని కోరారు.బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల వైఫల్యాలు, దుష్పరిపాలనతో తెలంగాణ ప్రజలు విసిగిపోయారు. ఈ రెండు పార్టీల నిర్లక్ష్యం, దూరదృష్టి లేని పాలన కారణంగా తెలంగాణ రాష్ట్రం నష్టపోయింది.తెలంగాణ ప్రజలకు పారదర్శకమైన, అభివృద్ధి కేంద్రితమైన,జవాబుదారీతనంతో కూడిన సుపరిపాలన అందించగల ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీది మాత్రమే అని అన్నారు..ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ,జిల్లా బిజెవైఎం అధ్యక్షుడు బాబుల్ రెడ్డి, కౌన్సిలర్ శాలన్న , ఉపసర్పంచ్ ఎర్రభీం రెడ్డి,కెటి దొడ్డి మండల సీనియర్ నాయకులు యార్సన్ దొడ్డి హనుమంతు ,కేటి దొడ్డి అశోక్ , రఘు,దేవేందర్ రెడ్డి, ఉమిత్యాల కర్రెప్ప, పాగుంట, సర్పంచ్ అంజనప్ప, ఉప సర్పంచ్ నర్సిరెడ్డి కృష్ణ కాంత్ కొండన్న అంపిరెడ్డి కుచినెర్ల నరసింహులు రంగాపురం కృష్ణ గోవిందు శంకర్ నాయక్ వాచ్ నాయక్ తదితరులు హాజరయ్యారు..



## భారత ప్రభుత్వం యొక్క యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ

**మై భారత్ -- నేషన్ ఫస్ట్ చాలెంజ్‌లో ప్రతిభ కనబరిచిన ఎంఏఎల్ డి కళాశాల విద్యార్థికి ఎమ్మెల్యే చేతుల మీదుగా సన్మానం**

**జోగులాంబ గద్వాల, జూలై 21(స్వై న్యూస్):**మై భారత్ ఆధ్వర్యంలో నిర్వహించిన “నేషన్ ఫస్ట్ చాలెంజ్” కార్యక్రమంలో ప్రతిభ కనబరిచి అవార్డు సాధించిన ధరూర్ మండల కేంద్రానికి చెందిన కళాశాల విద్యార్థి రమేష్ ను స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి గారు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, యువత దేశాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని, దేశభక్తి, సామాజిక బాధ్యత మరియు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకునే వేదికగా మై భారత్ కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన విద్యార్థికి అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు మరియు విద్యార్థులు అవార్డు గ్రహీతను అభినందించారు. ఈ విజయం కళాశాలకు గర్వకారణమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో , కాలేజ్ ప్రిన్సిపాల్ షేక్ కలంధర్ పాషా, డిస్టిక్ యూత్ ఆఫీసర్ కోట నాయక్ సార్ కళాశాల అధ్యాపకులు, యూత్ ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ నాగరాజు,అనిల్ ,రాజేష్ విద్యార్థులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



## రహదారి ప్రమాదాల

# నివారణకు కృషి చేయాలి...

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**జోగులాంబ గద్వాల, జూలై 21(స్వై న్యూస్):**రహదారి ప్రమాదాలతో ఏటా ఎంతో మంది మృత్యువాత పడడమే కాక క్షతగాత్రులుగా మారుతున్నారని, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ రహదారి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. జాతీయ రహదారులపై రోడ్డు ప్రమాదాలపై మంగళవారం హైదరాబాద్ నుంచి బీసీ సంక్షేమ, రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా రహదారుల భద్రతకు తమ వంతుగా కృషి చేస్తుందని, ఆయా జిల్లాల పరిధిలోని సంబంధిత శాఖల అధికారులు వారికి సహకరించాలన్నారు. రవాణా, పోలీస్, ఆర్ అండ్ బి, తదితర శాఖల అధికారులతో కలిసి జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీలను ఎన్నుకోవాలన్నారు. జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీలు, హైవే సేఫ్టీ టాస్క్ ఫోర్స్ కమిటీలతో కలిసి పని చేసేందుకు తరచూ సమావేశాలు నిర్వహించాలన్నారు. ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత శాఖల అధికారులతో కలిసి వీసీ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వీసీ అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడారు. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా, రోడ్ సేఫ్టీ కమిటీలు ఇప్పటివరకు రహదారి భద్రతపై నిర్వహించిన కార్యక్రమాల వివరాలను అడిగారు. హైవేలపై పెట్రోలింగ్ వాహనాల సేవలు, బ్లాక్ స్పాట్ల వద్ద తీసుకుంటున్న జాగ్రత్తలపై మాట్లాడారు. హైవే స్థలాలను ఆక్రమించి ఏర్పాటు చేసిన దాబాలు, ఇతర నిర్మాణాల యజమానులకు నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. హైవే భద్రతకు సంబంధించి ఇదివరకు నిర్వహించిన కార్యక్రమాలు, సమావేశాలు, భవిష్యత్తులో చేయబోయే కార్యాచరణ ప్రణాళికపై ఎప్పటికప్పుడు సమగ్ర నివేదికలను సమర్పించాలని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఇన్చార్జి ఏవో మంజుల, నేషనల్ హైవే రేసిడెంట్ ఇంజనీర్ బాలచందర్, రవాణా, ఆర్ అండ్ బి శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## యువజన హామీలపై ప్రభుత్వాన్ని నిలదీస్తాం...

**బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దన్నోజు నరేష్ చారి**



**నాగర్ కర్నూల్ జులై 21 (స్వై న్యూస్)** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంతోపాటు ఉపాధి రంగాన్ని మెరుగుపరుస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగులను నట్టేట ముంచారని బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దన్నోజు నరేష్ చారి మండిపడ్డారు మంగళవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన ఆయనను బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రర్ రావు బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు కుండే గణేష్ లు ఆయనను సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో బీజేవైఎం ను బలోపేతం చేయడంతో పాటు ఎప్పటికప్పుడు ప్రభుత్వ వైఫల్యాలను వెంటపడుతూ ఇచ్చే కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు సందర్భంగా నరేష్ చారి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను విస్మరించి రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నించడం తప్ప చేసింది ఏమీ లేదని అన్నారు. విద్యార్థులకు ఎలక్ట్రికల్ స్కూటీ లను ఇవ్వాలని బకాయిలో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లను విడుదల చేయాలని. ఉద్యోగాలను భర్తీ చేయాలని నిరుద్యోగులకు బ్యాంకుల ద్వారా కాకుండా నేరుగా రుణాలను మంజూరు చేసి ఆదుకోవాలని అన్నారు. ప్రభుత్వం పరిశ్రమలను ఏర్పాటు చేసి స్థానిక యువతకు అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు

## మొక్కల పెంపకంతో ఆరోగ్యవంతమైన జీవనం...

**ఉదండాపురం గ్రామ సర్పంచ్ గొల్ల మహేష్.**



**జోగులాంబ గద్వాల జులై 21 (స్వై న్యూస్):**ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచడం వల్ల స్వచ్ఛమైన గాలి లభించి ఆరోగ్యమైన జీవితం అనుభవించవచ్చని ఉదండాపురం గ్రామ సర్పంచ్ గొల్ల మహేష్ అన్నారు. సోమవారం ఇటిక్యాల మండలం ఉదండపురం గ్రామంలోని సాత్ర రోడ్డుకు ఇరువైపులా మొక్కల నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మహేష్ మీడియాతో మాట్లాడుతూ... ప్రజలు మొక్కలను నాటి వాటిని సంరక్షించి ఉదండపురం గ్రామాన్ని ఆకుపచ్చ వనం(నందనవనం) లాగా తీర్చిదిద్దడంలో భాగస్వాములు కావాలని గ్రామ సర్పంచ్ ప్రజలను కోరారు. మొక్కలు పర్యావరణ సమతుల్యతను కాపాడటమే కాకుండా,స్వచ్ఛమైన గాలి,ఆరోగ్యకరమైన జీవనానికి దోహదపడతాయని మహేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కౌసల్య ఫీల్డ్ అసిస్టెంట్ తిమ్మన్న, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## సౌకర్యాలతో ఉన్నత శిఖరాలకు ఎదగాలి...

**లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ సూరంపల్లి రాధాకృష్ణ**





**నాగర్ కర్నూల్ జులై 21 (స్వై న్యూస్)** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించే విద్యార్థులు ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు స్వచ్ఛంద సంస్థలు చేపట్టే కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ సూరంపల్లి రాధాకృష్ణ కోరారు మంగళవారం క్లబ్ అధ్యక్షులు లయన్ అమరేందర్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని వారి స్వగ్రామమైన దేశీ ఇటిక్యాల గ్రామంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అనేక సౌకర్యాలను కల్పిస్తుందని వివరించారు. ప్రతి ఒక్కరు ఆర్థిక ప్రయోజకులుగా మారి సంపాదించిన దానిలో ఎంతో కొంత పేద విద్యార్థులకు సహాయపడాలని సూచించారు ఈ సందర్భంగా 105 మంది విద్యార్థులకు 22 వేల విలువైన నోటు పుస్తకాలు పెండ్లు పెన్సిళ్లు రబ్బర్లతో పాటు పలు వస్తువులను అందించారు ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అనేక సౌకర్యాలను కల్పించడంతోపాటు రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసి ఎందరికో ప్రాణదాతలుగా నిలిచారని తెలిపారు రాబోయే రోజులలో మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని వివరించారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి పరమేశ్వర్ రెడ్డి కోశాధికారి ప్రేమ్ కుమార్ రెడ్డి మాజీ అధ్యక్షులు దొడ్ల ఈశ్వర్ రెడ్డి వెంకటరాజు రాజ వర్ధన్ రెడ్డి పోల శ్రీనివాసులు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజుల తోపాటు ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు

## అక్రిడిటేషన్ కార్డుల జాప్యం పై రోడ్డెక్కిన జర్నలిస్టులు..

**అర్హులందరికీ వెంటనే కార్డులు ఇవ్వాలని డిమాండ్..**




**వేములవాడ జులై 21 (స్వై న్యూస్):** అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డుల మంజూరులో జరుగుతున్న తీవ్ర జాప్యానికి నిరసనగా తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే-హెచ్143) రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన "చలో కలెక్టరేట్" కార్యక్రమం భారీ విజయాన్ని సాధించింది. జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి సామల గట్టు నాయకత్వంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన జర్నలిస్టులు భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా కలెక్టరేట్ వద్దకు చేరుకుని నిరసన తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా మాట్లాడుతూ, అధికారులు, పాలకుల నిర్లక్ష్యం కారణంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో అర్హులైన జర్నలిస్టులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయకుండా నెలల తరబడి పెండింగ్‌లో ఉంచడం వల్ల జర్నలిస్టులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రయాణ సౌకర్యాలు, ఇతర అధికారిక గుర్తింపు ప్రయోజనాలకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఆరు నెలల్లో బస్సు పాస్‌ను ఆరుసార్లు రెన్యువల్ చేయించుకోవాల్సిన దుస్థితి రావడం తెలంగాణ జర్నలిస్టు సమాజాన్ని అవమానించే చర్యేనని మండిపడ్డారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా వ్యవహరిస్తున్న జర్నలిస్టులు అక్రిడిటేషన్ కార్డుల కోసం భారీ వర్షంలోనూ రోడ్డెక్కాల్సిన పరిస్థితి ప్రజాస్వామ్య ప్రభుత్వానికి ఏమాత్రం మంచిది కాదని హెచ్చరిస్తూ, ప్రభుత్వం ఇకనైనా స్పందించి అర్హులందరికీ వెంటనే పారదర్శకంగా అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల భారీ ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ధర్నా జరుగుతున్న విషయం తెలుసుకున్న కలెక్టరేట్ అధికారి అక్కడికి చేరుకుని నాయకుల నుంచి వినతిపత్రాన్ని స్వీకరించారు. సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడంతో నిరసన కార్యక్రమాన్ని విరమించారు.ఈ సందర్భంగా "జై తెలంగాణ... జై జై తెలంగాణ", "జోహార్ తెలంగాణ జర్నలిస్టు అమరవీరులు", "వుయ్ వాంట్ జస్టిస్", "అర్హులైన ప్రతి జర్నలిస్టుకు వెంటనే అక్రిడిటేషన్ కార్డు ఇవ్వాలి" అంటూ జర్నలిస్టులు నినాదాలు చేయడంతో కలెక్టరేట్ ప్రాంతం మారుమోగింది.ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, కార్యదర్శులు, సీనియర్ జర్నలిస్టులు, ఎలక్ట్రానిక్ , ప్రింట్ మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


## అతిథి ఆధ్యాపకులను యధావిధిగా కొనసాగించాలి



**నాగర్ కర్నూల్ జులై 21 (స్వై న్యూస్)** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ అర్ట్స్ మరియు కామర్స్ కళాశాలలో బోధిస్తున్న అతిథి ఆధ్యాపకులను యధావిధిగా కొనసాగించాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంగన మోని బంగారు బాబు కోరారు మంగళవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గీతాంజలికి వినతి పత్రం అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతిథి అధ్యాపకులు గత సంవత్సరం నుండి విద్యార్థులకు మెరుగైన విద్యను బోధిస్తూ అనేక రకాలుగా అనేక రంగాలలో ప్రతిభను కనబరిచే విధంగా తీర్చిదిద్దడం జరిగిందని వివరించారు. విద్యార్థులతో మమేకమై నిర్వహించిన కార్యక్రమాలతో పరీక్ష ఫలితాలలో కూడా మెరుగైన ఉత్తీర్ణత శాతాన్ని సాధించడం జరిగిందని వివరించారు ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి ప్రసాద్ కుమార్ నగర సంయుక్త కార్యదర్శి శివ నాయకులు కీర్తన అభిత భరత్ సందీప్ మార్కండేయ మురళి తదితరులు పాల్గొన్నారు

## గద్వాలలో వైభవంగా బ్రహ్మ శ్రీ శ్రీ శ్రీ గురు రామలింగేశ్వర స్వామి 195వ ఆరాధన మహోత్సవం

**జోగులాంబ గద్వాల, జూలై 21(స్వై న్యూస్):**జిల్లా కేంద్రంలోని బీడీ కాలనీ వద్ద వెలసిన బ్రహ్మ శ్రీ శ్రీ శ్రీ గురు రామలింగేశ్వర స్వామి వారి 195వ ఆరాధన పూజ మహోత్సవము అత్యంత భక్తిశ్రద్ధల నడుమ, ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు అరట్వార్ తిరుమల లక్ష్మన్న, తిరుమల ఎంకప్ప, టి రామచంద్రయ్య తెలిపారు.శ్రీ గురు రామలింగేశ్వర స్వామివారి దివ్య ఆశీస్సులతో, గద్వాల పట్టణ ప్రజలు మరియు భక్తజనుల సమక్షంలో ఈ మహోత్సవం కన్నులపండువగా జరగనుంది.కార్యక్రమ వివరాలు:తేదీ: 24-07-2026, శుక్రవారం (స్వస్తి శ్రీ పరాభవ నామ సంవత్సరం, ఆషాఢ శుద్ధ దశమి)ఉదయం 8:00 గంటలకు: మహా యజ్ఞంతో పూజా కార్యక్రమాలు ప్రారంభం.ఉదయం 10:00 గంటలకు: గురు పూజ మహోత్సవం.మధ్యాహ్నం 12:00 గంటలకు: పూజ్య గురువులచే దివ్య ఆధ్యాత్మిక ఉపన్యాసం.మధ్యాహ్నం 1:00 గంటలకు: తీర్థ ప్రసాద వితరణ మరియు మహా అన్నదాన కార్యక్రమం."గురుదేవుల కృపా వీక్షణములు, స్వామివారి అనుగ్రహం ప్రతి ఒక్కరిపై ప్రసరించాలని ఈ ఆరాధనోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నాం. గద్వాల పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు, భక్తాదులందరూ కుటుంబ సమేతంగా విచ్చేసి, పూజల్లో పాల్గొని శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించి, స్వామివారి కృపా కటాక్షాలకు పాత్రులు కాగలరని కోరుతున్నాం."ఈ ఆధ్యాత్మిక మహోత్సవంలో గద్వాల పట్టణ భక్తజనులందరూ విశేష సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా మనవి.



# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి..

**జిల్లా వైద్యాధికారి జయ చంద్రమోహన్**

**నారాయణపేట జూలై 21: (స్కైన్యూస్)**వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా, వైరల్ జ్వరాలు, విరేచనాలు వంటి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జయ చంద్రమోహన్ కోరారు.ప్రజలు తప్పనిసరిగా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని,ప్రతి శుక్రవారం లేదా వారానికి ఒకరోజు "డ్రై డే" పాటించి ఇంటి లోపల, బయట నీరు నిల్వ ఉండకుండా చూడండన్నారు.నీటి నిల్వ పాత్రలు, సింటెక్స్ ట్యాంకులు, డ్రమ్‌లు, బకెట్లు మొదలైన వాటిని మూతపెట్టి ఉంచాలన్నారు.పూర్తి చేతుల దుస్తులు ధరించండి. దోమతెరలు, దోమ నివారణసాధనాలను ఉపయోగించండనీ సూచించారు.తాగునీటిని మరిగించి లేదా శుద్ధి చేసి మాత్రమే తాగాలనీ తెలిపారు. జ్వరం, తీవ్రమైన తలనొప్పి, కళ్ల వెనుక నొప్పి, ఒళ్లునొప్పులు, వాంతులు, విరేచనాలు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. వైద్యుల సలహా లేకుండా స్వయంగా మందులు వాడవద్దు అని హెచ్చరించారు.సీజనల్ వ్యాధులపై సమాచారం, సలహాలు లేదా సహాయం కోసం జిల్లా ఆరోగ్య శాఖ హెల్ప్‌లైన్ నంబర్: 76800 50297 ను సంప్రదించాలని కోరారు.ప్రజల సహకారంతోనే సీజనల్ వ్యాధులను నివారించగలనన్నారు.

## SIR ప్రణాళికపై బూతులు, కార్పోరేటర్లతో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సమీక్ష సమావేశం



పెద్దపల్లి జిల్లా **గోదావరిఖనిజూలై21(స్కై న్యూస్):** ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ **(SIR)** కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు మంగళవారం రామగుండం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బూతులు, కార్పోరేటర్లు, డివిజన్ ఇన్‌చార్జ్‌లతో రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి **BLA** తమ పరిధిలోని ఓటర్ల వివరాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఓటర్లు ప్రస్తుతం ఎక్కడ నివసిస్తున్నారో తెలుసుకుని, వారి వద్దకే వెళ్లి **SIR** ప్రక్రియలో నమోదు పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా బాధ్యతాయుతంగా పనిచేయాలని, ఎలాంటి అర్హ ఓటరు నమోదు కాకుండా మిగిలిపోకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. **SIR** ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో పనిచేయాలని **BLA\T**, కార్పోరేటర్లు, డివిజన్ ఇన్‌చార్జ్‌లకు సూచించారు.ఈ సమావేశంలో రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్, కార్పోరేటర్లు, డివిజన్ ఇన్‌చార్జ్‌లు, బూతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్‌నినో ప్రభావం ఆరుతడి పంటలే శ్రీరామరక్ష

**జిల్లా వ్యవసాయ సక్క నాయక్**

**నారాయణపేట జూలై 21:** స్కై న్యూస్ వర్షాభావ పరిస్థితుల్లో ఆరుతడి పంటలే మేలని జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ రైతులకు సపష్టం చేశారు.ప్రస్తుత సాగు సీజన్‌లో ఎల్‌నినో ప్రభావం కారణంగా జిల్లా వ్యాప్తంగా వర్షపాతం గణనీయంగా తగ్గే అవకా శం ఉందని వాతావరణ శాఖ సూచించిందన్నారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని జిల్లాలోని రైతాంగం వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ ఆరుతడి పంటలను వేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తం గా ఉన్న రైతులకు వ్యవసాయ అధికారులు సదస్సుల ద్వారా అవగాహన కల్పిస్తున్ననన్నారు.

**ప్రత్యామ్నాయ పంటల ఎంపిక....**

నీటి ఎద్దడిని తట్టుకునే కందులు, పెసర్లు, మినుములు, జొన్నలు, ఆముదం వంటి పంటలను సాగు చేయడం ద్వారా తక్కువ నీటితోనే మంచి దిగుబడి సాధించవచ్చు.

**తక్కువ నీటి వినియోగం...**

ఈ పంటలకు కేవలం 3 నుండి 4 తడుల నీరు సరిపోతుంది. బావులు, బోరు బావులలో నీటి మట్టాలు తగ్గుతున్న దృష్ట్యా వరి సాగు చేసి నష్టపోవద్దు

**పెట్టుబడి తక్కువ -- లాభం ఎక్కువ**

ఆరుతడి పంటల సాగుకు పెట్టుబడి వ్యయం తక్కువగా ఉండటమే కాకుండా, ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో ఆర్థిక నష్టం వాటిల్లకుండా రైతులను కాపాడుతుంది. విత్తనాల ఎంపిక, సాగు యాజమాన్య పద్ధతుల కోసం రైతులు వెంటనే తమ పరిధిలోని మండల వ్యవసాయాధికారులు ,వ్యవసాయ విస్తరణాధికా రులను సంప్రదించాలనీ తెలిపారు.జిల్లాలోని రైతు లందరూ మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నా య పంటల వైపు మొగ్గు చూపి, వ్యవసాయ శాఖ ఇచ్చే సూచనలను పాటించాలని కోరారు.

## కల్యాణ లక్ష్మీ పథకం పేదలకు వారం

**మార్కెట్ చైర్మెన్ శివారెడ్డి**



**నారాయణపేట జూలై 21:( స్కైన్యూస్)** రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్ పథకం పేదలకు వరమని నారాయణపేట మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ సదా శివారెడ్డి అన్నారు.మంగళవారం నారాయణపేట మండలం జాజపురం రైతు వేదికలో ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి,డిసిసి మాజీ అధ్యక్షుడు కే.శివకుమార్ రెడ్డి ఆదేశాలమేరకు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కల్యాణ లక్ష్మీ,షాది ముబారక్ 237 మందికి,సి ఎం రిలీఫ్ కింద 34 మందికి చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోట్ల రవీందర్ రెడ్డి , మత్స్యకార సంఘం కాంత్ కుమార్ , ఎమ్మార్వో అమరేంద్ర కృష్ణ,వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కురిసిన వర్షం ...రైతుల హర్షం

**నారాయణపేట జూలై 21: (స్కై న్యూస్)** నారాయణపేట జిల్లా వ్యాప్తంగా సోమవారం రాత్రి భారీ వర్షం కురియడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.నెల రోజుల క్రితం కురిసిన వర్షం తో రైతులు వివిధ పంటలు సాగు చేశారు.తీరా నెల రోజులు గడిచిన మలి వర్షం కురియక పోవడంతో విత్తిన మొక్కలు వాడిపోయే స్థితికి చేరుకోవడంతో రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది.తాము చేసిన పెట్టుబడి భూమి పాలు అవుతుందేమోనని ఆవేదన వ్యక్తం చేస్తున్న తరుణంలో సోమవారం కురిసిన వర్షం మొక్కలతో పాటు రైతుల ఆశలను చిగురింప చేశాయి.

# వర్షాకాలం ..విష సర్పం... అప్రమత్తంగా ఉండాలి

**ప్రొఫెసర్ లిల్లీ మేరి**

**హైదరాబాద్ జులై 21 :** వర్షాకాలం ప్రారంభమై అడపా దడపా వానలు కురుస్తున్నాయి. దీంతో రైతులు వ్యవసాయ పనులు ప్రారంభించారు. వేసవిలో నేలలో ఉండిన పాములు ఒక్కసారిగా బయటకు వస్తున్నాయి. పనుల్లో నిమగ్నమైన కర్షకులు వాటిని గమనించకుండా విషపురుగుల కాటుకు గురవుతున్నారు. ఇలాంటి సమయంలో బాధితులకు ధైర్యం చెప్పి ఆసుపత్రికి తీసుకెళ్లాలి, నాటు వైద్యం, మంత్రాలు లాంటివి చేయొద్దని కుత్బుల్లాపూర్ ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రొఫెసర్ లిల్లీ మేరి తెలిపారు. పాము కాటు మరణాలు అంతకంతకూ పెరుగుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా సంభవిస్తున్న పాముకాటు మరణాలలో భారతదేశం లోనే ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయి. ప్రపంచవ్యాప్తంగా సుమారు 30 లక్షల మంది పాము కాటుకు గురవుతుంటే మనదేశంలో 12.5 లక్షల మంది పాము కాటుకు గురవుతున్నారు. వారిలో 60 వేల మంది మృత్యువాత పడుతున్నారని జాతీయ మరణాల సర్వే చెప్తుంది. ఇదే విషయాన్ని హైదరాబాదులోని " సెంటర్ ఫర్ సెల్యులర్ అండ్ మాలిక్యులర్ బయాలజీ సంస్థ" నిరుడు నివేదించింది. ఇండియాలో ప్రధానంగా 60 రకాల విష సర్పాలు మనుగడ సాగిస్తున్నాయి అని కుత్బుల్లాపూర్ ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రొఫెసర్ లిల్లీ మేరి పేర్కొన్నారు సర్పాలు, విషపురుగులతో జాగ్రత్త, పొలాల్లో పొంచి ఉన్న ప్రమాదం , వర్షాకాలంలో విష సర్పాలు, పురుగులు సంచారం అధికంగా ఉంటుంది. అవి పెట్రోలు, కిరోసిన్, వెల్లుల్లి, ఇంగువ వాసనను భరించలేవు. వీటిని అశీదు బాటలో ఉంచుకుని సమయానుకూలంగా వినియోగించుకోవాలి. తప్పనిసరి పరిస్థితులు ఎదురైతే రబ్బరు బూట్లు, చేతి తొడుగులు ధరించాలని, మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రొఫెసర్ లిల్లీ మేరి తెలిపారు. పొలం గట్లు, కాలువగట్లు, వాగులు, పశువుల పాకలు, పిచ్చి మొక్కలతో నిండిన పొదులు, గడ్డివాములు , పాడుబడ్డ ఇల్లు, గృహాలు ఎదుటి పేర్చిన కట్టెలు, పెంటకుప్పల్లో పాములు ఎక్కువగా తిరుగుతుంటాయి. ఆహారం కోసం బయటకు వచ్చి ఎలుకలు, బల్లులు, తొండలు, పక్షులను తింటాయి. ఇలాంటి ప్రాణులు ఎక్కడ ఎక్కువగా సంచరిస్తాయో పాములు అక్కడే తిష్ట వేస్తాయి. పాములకు శరీరం కింద భాగంలో ఉండే ప్రత్యేక పోలుసుల ద్వారా శబ్దం గ్రహిస్తాయి. వేడి రక్తం ప్రసవించే జంతువులు, మనుషులు సమీపిస్తే వెంటనే గుర్తిస్తాయి. కదులుతున్న ప్రాణులను గుర్తించి కాటేస్తాయి. నాగుపాము, కట్లపాము, రక్తపింజర తదితర పాములు విషపూరితమైనవి.



వీటి కాటు గురైన బాధితులకు వెంటనే వైద్యమందక ఒక్కొక్కసారి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంది. సాధారణంగా పంట పొలాలు, కాలువల్లో తిరిగే పాములు చాలా వరకు విషపూరితమైనవి కావు. సర్పాలకు ప్రాణభయం ఉన్నప్పుడు, ఏకాంతానికి భంగం వాటిలినప్పుడు, ఎవరైనా తొక్కినప్పుడు, వేటాడేటప్పుడు కాటేస్తాయి.

**అన్ని ప్రమాదం కావు ...**

పాముల్లో చాలా వాటికి విషం ఉండదు. కట్లపాము వంటి 15% ప్రమాదకరమైన సర్పజాతుల్లోనే ప్రమాదం ఉంటుంది. సాధారణంగా 60% పాము కాట్లు విషము. ప్రమాదం లేని పాములు గాయాలే . చికిత్స తీసుకుంటే నయమవుతాయి. పాములు కన్నా చాలా మంది షాక్ తో ప్రాణం మీదకు తెచ్చుకుంటారు. ఇంట్లో వారు, ఇరుగుపొరుగువారు ధైర్యం చెప్పడానికి బదులుగా ఏడుపులు ప్రారంభిస్తే బాధితులు భయాందోళనకు గురైతే పరిస్థితి మరింత ప్రమాదకరంగా తయారవుతుంది.

**తీసుకోవలసిన జాగ్రత్తలు:**

రాత్రి వేళల్లో తిరిగేవాళ్లు, అక్కడే నిద్రించేవాళ్లు, టార్చ్ లైట్లు వెంట తీసుకుపోవాలి. పాములు చేరడానికి అవకాశం లేకుండా పరిసరాలు ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలి. పెట్రోలు, కిరోసిన్, వెల్లుల్లి, ఇంగువ వాసనలను భరించలేవు. పాములు ఎక్కువగా ఉన్నాయనిపిస్తే సమయాన్నికూలంగా వీటిని ఉపయోగించుకోవాలి. రాత్రివేళలో పొలాల గట్లపై, గడ్డివాముల్లో తిరిగే రైతులు, కూలీలు మోకాళ్ళ వరకు రబ్బరు బూట్లు, చేతులకు రబ్బరు తొడుగులు ధరించాలి. ఇల్లు, కార్యాలయాలు, పాఠశాలలు పరిసరాలలో పిచ్చి మొక్కలు, పొదలు ఉండకుండా చూసుకోవాలి.

**సకాలంలో ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లాలి: ప్రొఫెసర్ లిల్లీ మేరి**

పాము కాటు గురైన వ్యక్తి ఆందోళన చెందొద్దు, బాధితుడికి ధైర్యం చెబుతుండాలి. పాము కాటేసిన పై భాగంలో వెంటనే తాడు, గుడ్డతో బిగుతుగా కట్టాలి. కాటేసిన చోట బ్లేడుతొ గాయం చేసి రక్తం కారనివ్వాలి . నోటిలో పుండ్లు, గాట్లు లేకుంటే రక్తం పీల్చి ఉమ్మి వేయాలి. పాముకాటుకు గురైన వ్యక్తిని నడిపించడం, పరిగెత్తించడం చేయొద్దు. పాము విషానికి విరుగుడుగా "పాలివేలెంట్ స్నేక్ యాంటీ వీనం" మందు ప్రతి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అందుబాటులో ఉంటుందని, పాము కాటుకు గురైన బాధితులకు మొదటి మూడు గంటల లోపు' స్నేక్ యాంటీ వీనం' అందించగలిగితే ప్రాణాపాయం తప్పుతుందని ప్రొఫెసర్ లిల్లీ మేరి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2030 నాటికి పాము కాటు మరణాలను సగానికి పైగా తగ్గించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ లక్ష్యమని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రొఫెసర్ లిల్లీ మేరి తెలిపారు. నాటువైద్యం పేరిట పసర్లు, వేర్లు, మంత్రాలు అంటూ కాలయాపన చేయకుండా వెంటనే ఆసుపత్రికి తీసుకువెళ్లాలని ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రొఫెసర్ లిల్లీ మేరి అన్నారు.

# తెలంగాణ ఉద్యమ జర్నలిస్టులకు ఇండ్లు ఇవ్వాలి!

**- టీయూజేవీ కన్వీనర్ భారత సుదర్శన్**

**హైద్రాబాద్ జులై 21 ;**తెలంగాణ ఉద్యమ జర్నలిస్టులకు శాశ్వత నివాస ఒ ఆరోగ్య భద్రత కల్పించాలని తెలంగాణ ఉద్యమ జర్నలిస్టుల వేదిక కన్వీనర్ భారత సుదర్శన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు 'తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ చైర్మన్ కె.కేశవరావును అమరవీరుల స్థూపం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.

**ఈ సందర్భంగా భారత సుదర్శన్ మాట్లాడుతూ..**

తెలంగాణ ఉద్యమ జర్నలిస్టులుగా తెలంగాణ ప్రజల చిరకాల కాంక్ష అయిన "తెలంగాణ స్వరాష్ట్ర సాధన' ఉద్యమంలో శిఖరాగ్రస్థాయిలో పనిచేసి, తెలంగాణ ఉద్యమంలో మమేకమైన సంగతి అందరికీ తెలిసిందేనని అన్నారు. ఉద్యమ సమయం లో మా ఉద్యోగాలు కోల్పోయి కుటుంబాలు ఎన్నో సమస్యలను ఎదుర్కొన్నా కూడా మొక్కవోని దీక్షతో పాల్గొన్నామన్నారు. తెలంగాణ ఉద్యమ జర్నలిస్టులుగా మేము ఆనాడు సమైక్య పాలనలో పోలీసుల నిర్భంధాలతో పాటుగా అనేక ఇబ్బందులను ప్రత్యక్షంగా,



పరోక్షంగా ఎదుర్కొన్నామని ఆవేదన చెందారు. అన్ని పక్షాలు నెత్తిన తడిబట్ట వేసుకొని కూర్చున్నప్పుడు కూడా తెలంగాణ జర్నలుస్టులుగా మేం ఉద్యమ కొలిమిని రగిల్చి 'తెలంగాణ ఉద్యమ పోరాట జ్వాల' ఆరిపోకుండా..ఆగకుండా చేసామన్న విషయం ప్రపంచానికి తెలిసిందేనని సుదర్శన్ అన్నారు.తెలంగాణ స్వరాష్ట్రం సిద్ధించాక మా తెలంగాణ ఉద్యమ జర్నలిస్టుల కష్టాలు తొలగిపోలేదన్నారు. తెలంగాణ ఉద్యమ జర్నలిస్టులుగా ముద్రపడ్డ మాకు ఏ సమైక్యాంధ్ర మీడియా సంస్థలు ఉద్యోగాలను ఇవ్వలేదన్నారు. ఫలితంగా తెలంగాణ ఉద్యమ జర్నలిస్టుల కుటుంబాలు అనేక ఇబ్బందులను ఇప్పటికీ ఎదుర్కొంటున్నాయన్నారు. ప్రభుత్వాలు, రాజకీయ పక్షాలు మమ్మల్ని వాడుకొని నడిరోడ్డుపైన వదిలేసాయని భారత సుదర్శన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కిందిస్థాయిలో పనిచేసిన, చేస్తున్న వందలాది మంది తెలంగాణ ఉద్యమ జర్నలిస్టులకు ప్రభుత్వాలు ఏమాత్రం న్యాయం చేయలేకపోయాయన్నారు.అన్ని రకాల జీవన సౌకర్యాలను కోల్పోయిన మా తెలంగాణ ఉద్యమ జర్నలిస్టులకు మొదటి ప్రాధాన్యతనిస్తూ 'శాశ్వత నివాసం మరియు శాశ్వత ఆరోగ్య భద్రత'లను కల్పించాలని కన్వీనర్ భారత సుదర్శన్ ప్రభుత్వాన్ని కోరారు.కమిటీని కలిసినవారిలో తెలంగాణ ఉద్యమ జర్నలిస్టుల వేదిక నాయకులు మహేశుని లక్ష్మయ్య నేత, కాసాని శ్రీనివాస రావు, బాయికాడి వెంకట్, వినోద్, శివకోటి, నాగరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నిస్తే లాఠీచార్జా? AISF ఆగ్రహం

## ఢిల్లీ లాఠీచార్జ్‌ను నిరసిస్తూ అచ్చంపేటలో నిరసన సమావేశం....

**అచ్చంపేట:** ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థి, యువజన సంఘాల నాయకులపై పోలీసులు జరిపిన లాఠీచార్జీని ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ **(AISF)** తీవ్రంగా ఖండించింది. నాగర్‌కర్నూల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో మంగళవారం అచ్చంపేటలోని **AISF** కార్యాలయంలో నిరసన సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా **AISF** నాగర్‌కర్నూల్ జిల్లా కార్యదర్శి లిబలుముల ప్రేమ్ కుమార్‌లి మాట్లాడుతూ... విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాల్సింది పోయి పోలీసులతో లాఠీచార్జ్ చేయించడం ప్రజాస్వామ్యానికే మాయని మచ్చని విమర్శించారు.

**ముఖ్యాంశాలు:**

పేపర్ లీకేజీలపై ఆందోళన: 2014 నుండి ఇప్పటి వరకు




దేశంలో సుమారు 152 పరీక్షల ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయని, ఇది దేశ విద్యా వ్యవస్థకే పెద్ద ముప్పుగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామాకు డిమాండ్: 2026 నీట్ పరీక్ష ప్రశ్నాపత్రం లీకేజీ లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడిందని, దీనికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. హక్కుల కోసం పోరాటం ఆగదు: "గాయాలు శరీరానికే... సంకల్పానికి కాదు" అని పేర్కొంటూ లాఠీలతో విద్యార్థి ఉద్యమాలను ఆపలేరని, విద్యార్థుల భవిష్యత్తు కోసం **AISF** పోరాటం నిరంతరం కొనసాగుతుందని స్పష్టం చేశారు."ప్రశ్నించే విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడం దారుణం. పేపర్ లీకేజీలపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. పరీక్షల నిర్వహణలో పారదర్శకత పాటించాలి."బలుముల ప్రేమ్ కుమార్, **AISF** జిల్లా కార్యదర్శిఈ కార్యక్రమంలో **AISF** నాగర్‌కర్నూల్ జిల్లా సమితి సభ్యులు మధు, ఫన్నీ, అర్జున్, చరణ్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం

**బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు పద్మ యాదవ్**

**నాగర్ కర్నూల్ జులై 21 (స్కై న్యూస్)** బిజెపి కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటామని బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు పద్మా యాదవ్ అన్నారు మంగళవారం మునిసిపాలిటీ పరిధిలోని బూతు నెంబర్ 152 కు చెందిన కార్యకర్త జాజాల కృష్ణ గుండె నొప్పితో బాధపడుతూ ఆపరేషన్ చేయించుకున్న సంగతి తెలుసుకున్న ఆమె స్థానిక నాయకులతో కలిసి ఆయనను పరామర్శించారు అనంతరం ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని త్వరగా కోలుకోవాలని కోరారు. బిజెపి మరియు బిజెపి మహిళా మోర్చా అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు ఎలాంటి అధైర్య పడవద్దు అని సంపూర్ణ ఆరోగ్యంతో జీవించేందుకు ఆరోగ్యం ఎలుకలు పాటించాలని



ఆపదలో కార్యకర్తలను ఆదుకునేందుకు అండగా ఉంటామని అన్నారు అనంతరం కుటుంబ సభ్యులకు పదివేల ఆర్థిక సహాయాన్ని అందించారు ఈ కార్యక్రమంలో నాయకులు మల్ల కేడి లక్ష్మణ్ కార్యాలయ కార్యదర్శి చందు మాజీ పట్టణ అధ్యక్షుడు ఎలిమేరాము కార్యదర్శి బొట్టు శ్రీను తదితరులు పాల్గొన్నారు

వార్తాతరంగాలు



# ఎస్ఐఆర్'లో బిఎల్ఏలు, పార్టీ శ్రేణులు క్రియాశీలకంగా పనిచేయాలి

**అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలి**

**పారదర్శకమైన, తప్పుల్లేని ఓటరు జాబితాను రూపొందించాలి**

**18 ఏళ్లు నిండిన వారిని ఓటర్లుగా నమోదు చేయించాలి**

**ఎన్నికల అధికారులకు బిఎల్ఏలు పూర్తి సహకారం అందించాలి**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**



**చుంచుపల్లి జూలై 21( స్కై న్యూస్) :** ఎస్ఐఆర్ ప్రక్రియలో పార్టీ శ్రేణులు, బిఎల్ఏలు క్రియాశీలకంగా పనిచేసి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. పారదర్శకమైన, తప్పుల్లేని ఓటరు జాబితా రూపకల్పనకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఓటర్ జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై స్థానిక ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు అవగాహన కల్పించేందుకు సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి ఆధ్వర్యంలో మంగళవారం చుంచుపల్లి మండల పరిధిలోని గౌతంపూర్, రుద్రంపూర్, పెనగడప గ్రామాల్లో ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సులకు ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ కె సాబీర్ పాషా మాట్లాడుతూ. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైన సాధనమని, అర్హులైన పౌరులెవరూ ఓటరుగా నమోదు కాకుండా ఉండిపోకూడదని పేర్కొన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయించడమే కాకుండా, ప్రస్తుతం ఉన్న ఓటర్ల ఓటు హక్కు రద్దు కాకుండా బిఎల్ఏలు (బూత్ లెవల్ ఏజెంట్లు) ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు. ఓటర్ల జాబితాలోని తప్పుల సవరణ, మరణించిన వారి పేర్ల తొలగింపు, చిరునామాల మార్పు వంటి అంశాలను బిఎల్ఏలు నిరంతరం పర్యవేక్షిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న బిఎల్ఓలు, ఎన్నికల సిబ్బందికి పూర్తి స్థాయిలో మద్దతుగా నిలిచి సహకరించాలని కోరారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియను వేగవంతం చేసి, పారదర్శకమైన జాబితా తయారీ ద్వారానే ప్రజాస్వామ్యం మరింత పరిపుష్టమవుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ అవగాహన సదస్సుల్లో మేయర్ మూడ్ గణేష్, నాయకులు సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, గానగళ్ల వీరాస్వామి, వట్టికొండ మల్లికార్జున్ రావు, తోట రాజు, కె రాములు, నీడలా సుధాకర్, వెంకన్న, కట్ట ఉదయ్, జగదాంబ, తాజుద్దీన్, సర్పంచ్ కళ్యాణి, సీతారాములు, బివి రమణ, బండారి మల్లయ్య, లక్ష్మణ్, గంగారాం, కొవ్వూరి రాజేశ్వరరావు, గుడిపూడి రవి, జోసెఫ్, బిక్షపతి, గిరిజాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయాలి..

**ఉమ్మడి మండలాల ఉద్యమకారుల డిమాండ్**



**రంగారెడ్డి జిల్లా జూలై 21 (స్కై న్యూస్):** రంగారెడ్డి జిల్లా కొందుర్గు, చౌదరిగూడెం ఉమ్మడి మండలాల తెలంగాణ ఉద్యమకారుల సమావేశంలో ఉద్యమకారులకు న్యాయం చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చినట్లుగా ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు, ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. ఉమ్మడి మండలాల తెలంగాణ ఉద్యమ నేత మంగులాల్ నాయక్ మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు అతీతంగా ఉద్యమకారులంతా ఏకమై తమ హక్కుల సాధన కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ నెల 25న చౌదరిగూడెం మండలంలో మరో కీలక సమావేశం నిర్వహించి భవిష్యత్ కార్యాచరణపై చర్చించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు.

# ఇల్లందు-బొమ్మనపల్లి మార్గంలో ట్రాఫిక్ డైవర్షన్ ఎత్తివేత

**బుధవారం ఉదయం నుంచి వాహనాల రాకపోకలకు అనుమతి**

**కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ**



**కొత్తగూడెం జూలై 21 (స్కై న్యూస్):** ఇల్లందు క్రాస్ నుండి బొమ్మనపల్లి క్రాస్ మధ్యలోని లోతువాగు గ్రామం వద్ద జాతీయ రహదారి ఎన్ హెచ్ - 930 పి పై ఉన్న ఓవర్ బ్రిడ్జికి చేపట్టిన మరమ్మత్తు పనులు పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలో అమలులో ఉన్న ట్రాఫిక్ డైవర్షన్ ఆంక్షలను బుధవారం ఉదయం అనగా 22 జూలై 2026, 08:00 గంటల నుండి ఎత్తివేస్తున్నట్లు కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ వెల్లడించారు. బుధవారం ఉదయం నుంచి వాహనాలు యథావిధిగా ఓవర్ బ్రిడ్జి మీదుగా రాకపోకలు సాగించవచ్చని ఆయన పేర్కొన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటిస్తూ, సూచిక బోర్డులు ట్రాఫిక్ పోలీసుల సూచనలను అనుసరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతో మరమ్మత్తు పనులు సజావుగా పూర్తయ్యాయని, భవిష్యత్తులో కూడా ట్రాఫిక్ నిర్వహణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ట్రాఫిక్‌కు ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతంగా మరమత్తు పనులను పూర్తి చేయడంపై జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సంబంధిత అధికారులను, ఇంజినీరింగ్ సిబ్బందిని పోలీసు అధికారులను అభినందించారు.

# కాంగ్రెస్ పార్టీ మీద కానీ నాయకుల మీద కానీ అనుచిత వాక్యాలు చేసే ఊరుకునేది లేదు

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గీత పారిశ్రామిక సహకార సంస్థ ఫైనాన్స్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ కౌంటర్**



**ఆత్మకూర్ జులై 21( స్కై న్యూస్)** తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక శాఖ పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ మృత్య శాఖ క్రీడలు మరియు యువజన శాఖ మంత్రివర్యులు గౌరవ డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నగారి ఆదేశాలను సారము తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గీత పారిశ్రామిక సహకార సంస్థ ఫైనాన్స్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ నాగరాజు గౌడ్ గారు సూచన మేరకు అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో మీరు చేసిన అభివృద్ధి గురించి ప్రజలకు తెలుసు కాబట్టి ఈరోజు అమరచింత మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ ను గెలిపించుకున్నారుఅని విలేకరుల సమావేశంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ మా కాంగ్రెస్ పార్టీ నాయకులను రెండున్నర సంవత్సరం కాలంలో చేసిన అభివృద్ధి గురించి ప్రెస్ మీట్ నిర్వహించెప్పడం జరిగింది 30 సంవత్సరాల రాజకీయ అనుభవం ఉన్న నాయకులు అమరచింత మునిసిపాలిటీ తొమ్మిదో వార్డులో మూడవ స్థానంలో ఎల్లో ఉన్నారో ప్రజలకు తెలుసు ఐదవ వార్డు మాజీ కౌన్సిలర్ గారు మాట్లాడారు మీరు ఎందుకు ఎలక్షన్లో ఘోర అపజయాన్ని చవిచూశారు ఘోరంగా ఎలా ఓడిపోయారో ప్రజలకు తెలుసు మీరు చేసిన అభివృద్ధి చేసుకొని ప్రజలు ఎవరికి ఓటు వేయాలో వాళ్లకు ఓటు వేసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించుకున్నారు అది ప్రజలకు తెలుసు అన్న విషయం నాగరాజు గౌడ్ ప్రెస్ మీట్ లో చెప్పడం జరిగింది. టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఒక గవర్నమెంట్ ఆఫీస్ అయినా నిర్మించారా ఎవరికైనా డబ్బులు బెడ్ రూమ్ ఇల్లు ఇచ్చారా మీరు కమిషన్ తీసుకొని మొత్తం నియోజకవర్గాన్ని ఎలాంటి అభివృద్ధి నడుచుకోవడం లేదని చెప్పడం జరిగింది కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని నిరూపిస్తే బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రెస్ మీట్ నిర్వహించి మంత్రిగారి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులను మీరు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు కేశం నాగరాజు గౌడ్ ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి రమేష్ ముదిరాజ్ అమరర్చింత పట్టణ అధ్యక్షులు రవికాంత్ గారు జిల్లా నాయకులు మహేందర్ రెడ్డి గారు మాజీ పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్ గారు కౌన్సిలర్ రాములు గారు కో ఆప్షన్ నెంబర్ తోఫిక్ గారు ఉప సర్పంచ్ మహేష్ నాయక్ గారు మార్కెట్ యార్డ్ చైర్మన్ కమలాకర్ గౌడ్ గారు ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు జయప్రకాష్ గారు ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు హనుమంతనాయకు గారు కిసాన్ సెల్ మండల అధ్యక్షులు లక్ష్మీకాంత్ రెడ్డి గారు అశ్వత్ గారు వీరేశ్ గౌడు చిన్న గారు శరత్ కుమార్ పాత్రికేయులు

# ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో వనపర్తి జిల్లా అడిషనల్ కలెక్టర్ వినోద్ కుమార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది



**ఆత్మకూరు జులై 21( స్కై న్యూస్)** రేషన్ షాపులు ఈనెల 31 వరకు తెరిచి ఉంచాలని ఆత్మకూరు మున్సిపాలిటీ మండలంలో చాలామంది రేషన్ కార్డులు లబ్ధిదారులు ఈకేవైసీ పూర్తిస్థాయి చేసుకోలేదని ప్రభుత్వం నెల లాస్ట్ వారికి ఈ కేవైసీ చేసుకోమని చెప్తుందికావున రేషన్ షాపులు డీలర్లు రేషన్ షాపు తెచ్చుకొని ఉంటే ఈ కేవైసీ చేసుకోవడానికి అర్హులు ఉన్న లబ్ధిదారులు వీలవుతుంది అని తెలియజేయడం జరిగింది దీనిపై అడిషనల్ కలెక్టర్ గారికి అనుకూలంగా స్పందించారు భారతీయ జనతా పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు మండల సురేష్ మండల అధ్యక్షుడు అశోక్ భూపాల్ బిజెపి జిల్లా నాయకుడు కే ఆనంద్ గారు అడిషనల్ కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది

# ఉద్యమకారులను వేధించింది బీఆర్ఎస్ ప్రభుత్వమే

**తెలంగాణ ఉద్యమకారుడు టీజీ శ్రీనివాస్..**



**రంగారెడ్డి జిల్లా జూలై 21 (స్కై న్యూస్):** తెలంగాణ ఉద్యమకారులను గత బీఆర్ఎస్ ప్రభుత్వం వేధించిందని తెలంగాణ ఉద్యమకారుడు టీజీ శ్రీనివాస్ ఆరోపించారు. ఉద్యమ సమయంలో అమరులైన కుటుంబాలకు ప్రకటించిన రూ.10 లక్షల సాయం ఎంతమందికి అందిందో కేసీఆర్ వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులపై కేసులు పెట్టడం, ఉద్యోగులను వేధించడం, రాంబల్ నాయక్ సహా పలువురిని ఇబ్బందులకు గురిచేయడం జరిగిందని ఆరోపించారు. ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాల గురించి మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్ నాయకులకు లేదని వ్యాఖ్యానిస్తూ, గత ప్రభుత్వం ఉద్యమకారులకు క్షమాపణ చెప్పాలని టీజీ శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

# విద్యుత్ షాక్ తో వ్యక్తిమృతి



**పాపన్నపేట,జూలై21 (వార్తతరంగాలు):** పాపన్నపేట మండల పరిధిలోని పొద్చన్‌పల్లి గ్రామంలో మంగళవారం ఉదయం విషాదకర సంఘటన చోటుచేసుకుంది. ఇంటివద్ద సంపునుంచి ట్యాంక్‌కు నీటిని ఎక్కించే ప్రయత్నంలో విద్యుత్ షాక్‌కు గురై గ్రామ సర్పంచ్ వెంకటయ్య (ఏసు)తండ్రి ఏరోళ్లకిష్టయ్య (56)మృతిచెందారు. పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, ఏరోళ్లకిష్టయ్య మంగళవారం ఉదయం ఇంటి వద్ద ఉన్న సంపు నుంచి మోటారు ద్వారా ఇంటిపై ఉన్నట్యాంక్‌కు నీటిని ఎక్కించే ప్రయత్నం చేస్తుండగా,వర్షంకారణంగా తడి వాతావరణంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురయ్యారు.ఈ విషయం గమనించిన కుటుంబీకులు వెంటనే చికిత్స నిమిత్తం మెదక్ ప్రయివేటు ఆస్పత్రికి తరలించగా,పరీక్షించిన వైద్యులు అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.సమాచారం అందుకున్న పాపన్నపేట ఎస్ ఐ శ్రీనివాస్ గౌడ్ తమ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్‌ఏరియాఆస్పత్రికితరలించి,కుటింబీకుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసిదర్యాప్తు చేపట్టారు. కాగా మృతుడికి భార్యకమలమ్మ,వివాహం అయిన ఇరువురు కుమార్తెలు,స్థానిక సర్పంచ్ ఏసు కుమారుడు ఉన్నారు.

# జైల్ బరో కార్యక్రమాలు విజయవంతం చేయాలి...



**నాగర్ కర్నూల్ జులై 21( స్కై న్యూస్)** ఆగస్టు 10న నిర్వహించే జైల్ బరో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కార్మికులు వ్యవసాయ కూలీలు రైతులు తరలిరావాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు కోరారు మంగళవారం కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వివరించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక విధానాలను వెంటనే ఉపసంహరించుకోవాలని రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించాలని కనీస వేతనాల చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకురాలు సుచిత్ర మరియు విజయ గ్రామపంచాయతీ కార్మికుల సంఘం నాయకులు పరిశరాములు బాలయ్య బి ఏ ఓల సంఘం నాయకులు రజిత కురుమూర్తి రైతులు చిన్నయ్య రాములు తదితరులు పాల్గొన్నారు

# ఏకలవ్య స్కూల్ లో హెల్త్ క్యాంప్



**కొత్తగూడెం జూలై 21 (స్కై న్యూస్ ):** యూ పి హెచ్ సి రామవరం పరిధిలో ఉన్న ఏకలవ్య టీజీ ఎం ఆర్ ఎస్ పాఠశాల,పంజాబ్గడ్డ లో హెల్త్ క్యాంప్ ను చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ విజయ ప్రిన్సిపాల్ పాల్గొన్నారు. వి.శ్రీనివాసరావు (పబ్లిక్ హెల్త్ మేనేజర్ ఇక్కడ ఉన్న విద్యార్థిని ,విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతల గురించి అవగాహన హ్యాండ్ వాష్ టెక్నిక్స్ లను వివరించటం జరిగింది. ఈ వర్షా కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించటం జరిగింది.అటులనే ఇక్కడ ఉన్న విద్యార్థినులకు హెచ్ పి వి వాక్సిన్ గురించి అవగాహన కల్పించి ,వ్యాక్సినేషన్ ను చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వరూప (స్కూల్ స్టాఫ్ నర్స్),పి.శ్రీలక్ష్మి, బి.తార టి .రాజమణి (ఆశా )పాల్గొనడం జరిగినది.

# ప్రజాసేవ మా లక్ష్యం ప్రజల సంక్షేమమే మా ధ్యేయం



**ఆత్మకూరు జులై 21( స్కై న్యూస్)** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో ఏఐఎంఎం పార్టీ జాతీయ అధ్యక్షులు బారిష్టర్ అససోదిన్ ఓవైసీ సహాబ్ మహబూబ్నగర్ జిల్లా కోఆర్డినేటర్ జబీర్బిన్ ఆల్ జాబ్రి వనపర్తి జిల్లా అధ్యక్షులు అబ్దుల్ రహీం సాబ్ ఆత్మకూరు మండల అధ్యక్షులు నిరంజన్ సహాబ్



ఆత్మకూర్ టౌన్ అధ్యక్షులు మొహమ్మద్ ఇమ్రాన్ సాహెబ్ గారి ఆదేశాల మేరకు ఈరోజు ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో ఎస్ ఆర్ ఐ కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ నాయకులు కార్యకర్తలు కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలకుల కుఅవగాహన కల్పించారు

# రైతులకు యూరియా కూడా అందించలేని దద్దమ్మ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

**మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**

**వికారాబాద్:**వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఈరోజు ధారూర్ మండలం, గడ్డమీది గంగారం మరియు దోర్నాల్ గ్రామాలలో పర్యటించి ూ×= ప్రక్రియ గురించి తెలుసుకోవడంతో పాటు బి.ఆర్.ఎస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొనడం జరిగింది. చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ముఖ్యమంత్రి కెసిఆర్ అయితే ఒక ముఖ్యమంత్రి ఏ విధంగా ఉండకూడదో తెలియజేసే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అయన అన్నారు.కెసిఆర్ ఆనవాళ్లు చెరిపేస్తానంటున్న రేవంత్ రెడ్డి దిగజారి మాట్లాడడమే కాకుండా, తెలంగాణ రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నాడు. యూరియా ఇవ్వడం చేతడం కాదు, మోరిదీయ చేతకాదు కానీ.. మూసి ప్రక్షాళన చేస్తాడంట ఈ మగాడు. భగీరథ నీళ్లను కేసీఆర్ నీళ్లు అంటున్నారని వాటి మెయిన్టెనెన్స్ చేయడం లేదు. ఆ నీళ్లకు కేసీఆర్ పేరు రాకూడదు అని అనుకుంటే కెసిఆర్ రోజులో ఒక పూట నీళ్లు ఇస్తే రేవంత్ రెడ్డికి చేతనైతే 24 గంటల భగీరథ నీళ్లు ఇవ్వాలి. మహిళ కాన్పు అయినప్పుడు ఇచ్చే కిట్టును కేసీఆర్ కిట్ అని పిలుస్తున్నారు. అది మరిపించాలంటే రెండు జతల బదులు 10 జతల బట్టలు తల్లి బిడ్డలకు ఇవ్వాలని అన్నారు.

వికారాబాద్ జిల్లాలో కొడంగల్ మరియు తాండూర్లలో రైతులకు కరెంటు అందినంతగా వికారాబాద్ నియోజకవర్గంలో అందడం లేదు. దీనికి స్పీకర్ గారే బాధ్యత వహించాలి. నేను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు సీఎంఆర్ఎఫ్ మరియు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను గ్రామాలలో మరియు పట్టణంలో ఇంటింటికి తిరిగి అందజేయడం జరిగింది. చేతనైతే స్పీకర్ దాన్ని కొనసాగించాలి నేను ప్రతి ఉదయము మీతో నేను కార్యక్రమంతో 6:30 గంటలకే గ్రామాలలో అధికారులతో పాటు ప్రత్యక్షమయ్యే వాడిని. స్పీకర్ గారికి చేతనైతే ఆరు గంటలకే గ్రామాలకు వెళ్లాలి అంతేగాని, అటు రేవంత్ రెడ్డి ఇటు స్పీకర్ ఎన్ని రోజులని బిఆర్ఎస్ పార్టీ మీద ఏడుస్తూ కాలం వెళ్ళదీస్తారు. ఇప్పటివరకు వికారాబాద్ నియోజకవర్గంలో మీరు చేసిన డెవలప్మెంట్ మీద శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నానుని అన్నారు.

# రాష్ట్రమంతా అక్రిడిటేషన్లు... రాజన్న సిరిసిల్లలో ఎందుకీ జాప్యం?

**- భారీ వర్షంలోను "చలో కలెక్టరేట్"తో జర్నలిస్టుల గర్జన**

**- అర్హులందరికీ వెంటనే అక్రిడిటేషన్లు ఇవ్వాలి టి యు డబ్ల్యు జె 143 డిమాండ్**

**రాజన్న సిరిసిల్ల, జూలై 21 (స్పైన్యూస్ ):** రాష్ట్రంలోని దాదాపు అన్ని జిల్లాల్లో దాదాపు 70 నుంచి 80 శాతం వరకు జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు జారీ చేసిన ప్రభుత్వం,రాజన్న సిరిసిల్ల జిల్లాలో మాత్రం కనీసం 20 శాతం కూడా పూర్తి చేయకపోవడం వెనుక కారణమేంటని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టి యు డబ్ల్యు జె 143) నాయకులు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు వెంటనే అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'చలో కలెక్టరేట్' కార్యక్రమంలో భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. జిల్లా అధ్యక్షులు సయ్యద్ లాయక్ పాషా, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి సామల గట్టు నాయకత్వంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన జర్నలిస్టులు కలెక్టరేట్కు చేరుకుని ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

**రాజన్న సిరిసిల్లపై వివక్ష ఎందుకు..?**

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సయ్యద్ లాయక్ పాషా మాట్లాడుతూ, రాష్ట్రంలోని చాలా జిల్లాల్లో అక్రిడిటేషన్ కార్డుల ప్రక్రియ దాదాపు పూర్తయిందని, కానీ రాజన్న సిరిసిల్ల జిల్లాలో మాత్రం అర్హులైన జర్నలిస్టులను నెలల తరబడి నిరీక్షింపజేయడం ఆందోళనకరమన్నారు. ఇతర జిల్లాల్లో దాదాపు 70--80 శాతం వరకు కార్డులు జారీ చేసిన అధికారులు,ఈ జిల్లాలో మాత్రం కనీసం 20 శాతం కూడా పూర్తి చేయకపోవడం వెనుక కారణాలను ప్రభుత్వం స్పష్టం



చేయాలని డిమాండ్ చేశారు.

**బస్సు పాస్ రెన్యువల్తో ఇబ్బందులు...**

అక్రిడిటేషన్ కార్డులు లేకపోవడంతో జర్నలిస్టులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అధికారిక గుర్తింపు, ప్రయాణ సౌకర్యాలకు దూరమవుతున్నారని తెలిపారు. శాశ్వత అక్రిడిటేషన్ లేకపోవడంతో ఆరు నెలల్లోనే బస్సు పాస్ను పలుమార్లు రెన్యువల్ చేయించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఇది జర్నలిస్టుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు.

**ప్రజాస్వామ్యానికి మంచిది కాదు...**

ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేసే జర్నలిస్టులు తమ హక్కుల కోసం భారీ వర్షంలోనూ రోడ్డెక్కాల్సి రావడం బాధాకరమని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అర్హులైన ప్రతి జర్నలిస్టుకు పారదర్శకంగా అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



**వినతిపత్రం స్వీకరణ....**

ధర్నా విషయం తెలుసుకున్న కలెక్టరేట్ అధికారి అక్కడికి చేరుకుని నాయకుల నుంచి వినతిపత్రాన్ని స్వీకరించారు. సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో నిరసన కార్యక్రమాన్ని విరమించారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు పరకాల ప్రవీణ్, రేగుల రాంప్రసాద్,రసూల్, సయ్యద్ అలీ, రాపల్లి సంతోష్, సిహెచ్ దేవరాజు,మల్లికార్జున్, కలీం, దేవేందర్, జిల్లా రమేష్, చౌటుపల్లి వెంకటేష్, రియాజ్ గోవిందు వేణు, బట్టు శ్రీనివాస్, ఫహద్, కంటాల విజయ్, పంపరి నాగరాజు, శ్రీకాంత్, రెడ్డి మల్ల సత్యనారాయణ పోతుల గాంధీ బాబు,జింక శ్రీధర్, వసీం, జనగామ రమేష్, పండుగ స్వామి, సలీం, జితేందర్, విష్ణు గంగాధర్, ఆసిమ్, నయిమ్, సదుమల్ల తిరుపతి, పరుపుల నారాయణ ప్రసాద్, సత్యం, రెడ్డి మల్ల నరసయ్య, కృష్ణ, అజర్, గడ్డం రవి, సంతోష్ తదితర పాత్రికేయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కేంద్రంపై ఒత్తిడి తెచ్చి నిధులు, ప్రాజెక్టులు తీసుకురావాలి

**బీజేపీ నేతలకు మంత్రి పొన్నం డిమాండ్**

**హైదరాబాద్:**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు తన రాజకీయ ఉనికిని చాటుకోవడానికి నిరాధార ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మంత్ఇర పొన్నం ప్రభాకర్ ఆరోపించారు.జాతీయ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎల్-నినో కారణంగా ఏర్పడుతున్న ప్రకృతి విపత్తు పరిస్థితులపై కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీసి, తెలంగాణ ప్రజలను ఆదుకునేందుకు కేంద్రం నుంచి నిధులు తీసుకురావాలి. చేతనైతే రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రంపై ఒత్తిడి తెచ్చి నిధులు, ప్రాజెక్టులు తీసుకురావాలని డిమాండ్ చేసారు.ఏ సభలోనూ సభ్యుడు కాకపోవడంతో తన అభిప్రాయాలను అధికారిక వేదికపై చెప్పే అవకాశం లేక, అసెంబ్లీ సమావేశాలకు ముందే అనవసర వ్యాఖ్యలు చేస్తూ రాజకీయ ప్రచారం చేసుకోవాలని రామచంద్రరావు ప్రయత్నిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్యూర్ చట్టాన్ని అసెంబ్లీలో ప్రవేశపెడుతుంది. అక్కడ అన్ని పార్టీలకు తమ అభిప్రాయాలను వెల్లడించే పూర్తి అవకాశం ఉంటుంది. బీజేపీ తన వైఖరిని తన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధుల ద్వారా సభలో వెల్లడించవచ్చు. ముందుగానే గందరగోళం



సృష్టించే ప్రయత్నాలు చేయడం తగదు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను గౌరవిస్తుంది. మెజారిటీ ఉందని ప్రతిపక్షాల గొంతు నొక్కే సంస్కృతి మాది కాదు. గతంలో బీజేపీ ప్రభుత్వం అనేక కీలక చట్టాలను సరైన చర్చ లేకుండానే తీసుకొచ్చింది. తెలంగాణ ప్రభుత్వం మాత్రం ప్రతి అంశంపై అసెంబ్లీలో సమగ్ర చర్చ జరిపిన తర్వాతే నిర్ణయం తీసుకుంటుందని అన్నారు.పార్టీ అధ్యక్ష పదవి ఉన్నప్పటికీ శాసనసభ, శాసనమండలి లేదా పార్లమెంట్లో సభ్యుడు కాకపోవడంతో రామచంద్రరావు నిరాశలో ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నట్లు కనిపిస్తోంది. జీహెచ్ఎంసీ పరిధిలోని పేదలకు ఇళ్లు రావాలా? వద్దా? అనే విషయంలో బీజేపీ తన వైఖరిని స్పష్టం చేయాలి. పేదలకు ఇళ్లు అందించే కార్యక్రమాన్ని రాజకీయ కోణంలో కాకుండా ప్రజా సంక్షేమ దృక్పథంతో చూడాలి. ఇళ్ల నిర్మాణ పథకంలో కేంద్ర నిధులు ఉన్నాయని చెబుతున్న బీజేపీ నాయకులు, నిజంగా తెలంగాణపై ప్రేమ ఉంటే కేంద్రంలోని తమ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రాష్ట్రానికి అదనపు నిధులు తీసుకురావాలి. తెలంగాణకు వచ్చే నిధులు ఎవరి దయాదాక్షిణ్యంతో వస్తున్నవి కావు. రాష్ట్ర ప్రజలు చెల్లిస్తున్న పన్నుల్లో తెలంగాణకు రాజ్యాంగం కల్పించిన హక్కు మేరకే కేంద్రం నిధులు విడుదల చేస్తోంది. తెలంగాణ ప్రజల పన్నుల వాటా లేకుండా కేంద్ర ప్రభుత్వం నడుస్తుందా అనే విషయాన్ని బీజేపీ నాయకులు ఆలోచించాలని అన్నారు.ప్రజల హక్కులను ఉపకారాలుగా చూపించే ప్రయత్నాలను తెలంగాణ ప్రజలు ఎన్నటికీ అంగీకరించరు. అనవసర విమర్శలు, డొంకతిరుగుడు మాటలు మానేసి తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం కేంద్రం నుంచి మరిన్ని నిధులు, మరిన్ని ప్రాజెక్టులు తీసుకురావడంపై బీజేపీ నాయకత్వం దృష్టి సారించాలని అన్నారు.

# డ్రగ్స్, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణలో విద్యార్థుల పాత్ర కీలకం

**చదువుతో పాటు క్రమశిక్షణ, సామాజిక బాధ్యత కూడా అలవర్చుకోవాలి**

**సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రచారి.**

**రాజన్న సిరిసిల్ల:** డ్రగ్స్, గంజాయి వంటి మాధకద్రవ్యాలు, సైబర్ నేరాలు,రోడ్డు ప్రమాదాల నివారణలో విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి విద్యార్థులకు సూచించారు మంగళవారం రోజున ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని రాచర్ల జూనియర్




కళాశాలలో విద్యార్థులకు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు డ్రగ్స్ వలన కలుగు దుష్ప్రభావాలు, సైబర్ నేరాలు,రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రచారి నిర్వహించారు.ఈసందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ...యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి తమ లక్ష్యాల సాధనపై దృష్టి సారించాలని సూచించారు. డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలు ఆరోగ్యాన్ని, కుటుంబాలను, భవిష్యత్తును నాశనం చేస్తాయని తెలిపారు. ఎవరైనా మాదకద్రవ్యాల విక్రయం లేదా వినియోగం గురించి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.సైబర్ నేరాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, లింకులు, నకిలీ వెబ్సైట్లను నమ్మవద్దని సూచించారు.ఓటీపీ, బ్యాంకు ఖాతా వివరాలు, పాస్వర్డు ఎవరికీ వెల్లడించవద్దని తెలిపారు.సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్లైన్కు ఫోన్ చేయడంతో పాటు సమీప పోలీస్ స్టేషన్లో లేదా సైబర్ క్రైమ్ పోర్టల్లో ఫిర్యాదు చేయాలని విద్యార్థులకు వివరించారు.రోడ్డు ప్రమాదాల నివారణలో విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని,ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించడం, హెల్మెట్ మరియు సీట్బెల్ట్ వినియోగించడం, మైనర్లు వాహనాలు నడపకుండా ఉండడం, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయకుండా ఇతరులకు కూడా అవగాహన కల్పించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు.చదువుతో పాటు క్రమశిక్షణ, సామాజిక బాధ్యతను కూడా విద్యార్థులు అలవర్చుకోవాలని సూచించారు. మంచి అలవాట్లు, నైతిక విలువలు, చట్టాల పట్ల గౌరవం మరియు సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరించడం ద్వారా విద్యార్థులు తమ భవిష్యత్తును విజయవంతంగా తీర్చిదిద్దుకోవడంతో పాటు సమాజ అభివృద్ధికి కూడా తోడ్పడగలరని తెలిపారు.ఈకార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట సర్కిల్ సి.ఐ వెంకటేష్, ఎస్.ఐ రాహుల్ రెడ్డి , కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, పోలీసు సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తెచ్చిన కరువుతో రైతులు అల్లాడుతున్నారు

**కాంగ్రెస్ సినిమా అట్టర్ ఫ్లాప్**

**కేటీఆర్**

**మంచిర్యాల:**ఒక్క రైతులకే కాకుండా అన్ని వర్గాలకి హామీలిచ్చి మోసం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం. యువతకు యువత డిక్లరేషన్ పేరిట చేసిన మోసం పైన యువసంగ్రామ సదస్సు తో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగట్టాం. అక్కడ వచ్చిన యువత కాంగ్రెస్ ప్రభుత్వంని ముఖ్యంగా రేవంత్ రెడ్డిని ఎండగట్టారు. యువత చేతికి రేవంత్ రెడ్డి దొరికితే పొట్టు పొట్టు కొట్టేటట్టు ఉన్నారు. తెలంగాణలో మళ్లీ రైతు ప్రభుత్వం రావాలి అంటే కాంగ్రెస్ నాయకులను ఉరికించి తరమాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.మంగళవారం నాడె లక్సెట్టిపేట లోని శ్రీ వాసవి గార్డెన్స్ లో జరిగిన రైతు సదస్సులో అయన పాల్గొన్నారు.కేటీఆర్ మాట్లాడుతూ అప్పుడే తెలంగాణలో కేసీఆర్ రి ఆధ్వర్యంలో రైతు ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తుంది. తెలంగాణ యువత, రైతన్నలు కలిసి కన్నెర్ర చేస్తే కాంగ్రెస్ నాయకులు బయటికి కూడా రాలేరు. ఇప్పటికే 31 నెలలు అన్ని వర్గాలను మోసపెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం. ఇక మిగిలింది 29 నెలలు మాత్రమే. ఇప్పటికే కాంగ్రెస్ సినిమా అట్టర్ ఫ్లాప్ అయిపోయింది. మంచిర్యాల ఎమ్మెల్యే మంచి పనులు చేయాలి, కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అన్నారు.కానీ మా పార్టీ నేతలను ప్రజలను వేధిస్తే ఊరుకునేది లేదు. మంచిర్యాలలో పార్టీ శ్రేణులను ఇబ్బంది పెట్టే ప్రతి ఒక్కరి పేరు రాసి పెట్టుకోండి. అధికారంలోకి వచ్చిన తర్వాత పోలీసులను, అధికారులను వేధించిన వారిని వదిలిపెట్టేదే లేదు. ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసులు ప్రజల కోసం పని చేయాలి కాంగ్రెస్ కోసం కాదు. ఈ దుర్మార్గపు రాక్షస కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలబడకండి లేకుంటే భవిష్యత్తులో ఇబ్బందులు అవుతాయి. యువత ఏ విధంగా తిరగబడిందో దేశ రాజధానిలో



చూస్తున్నాము. ఢిల్లీలో వేల మంది పిల్లలు పార్లమెంట్ దగ్గర నిలబడి కేంద్రాన్ని గడగడలాడించిరో చూస్తూ ఉన్న చూసాము. తెలంగాణలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇదే పరిస్థితి ఎదురవుతుంది. యువత ఆకాంక్షలను పట్టించుకోకుంటే తెలంగాణ ఉద్యమ కాలంలో మాదిరి ఉవ్వెత్తున ఎగిసి పడుతుంది. కాంగ్రెస్, బీజేపీలను తన్ని తరిముతుందని అన్నారు.ఉడుకు నెత్తురుతో యువత కేసీఆర్ ఆధ్వర్యంలో మరోసారి తిరగబడే రోజు దగ్గరలో ఉన్నది. యువత, రైతన్నలు తిరగబడితే ఒక్క కాంగ్రెస్ నాయకుడు కూడా బయటికి తిరగలేరు అన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. కాంగ్రెస్ తెచ్చిన కరువుతో రైతులు అల్లాడుతున్నారు ప్రభుత్వం పంటలు కొనుగోలు చేయక నిర్లక్ష్యం చేయడంతో నలుగురు రైతులు ప్రాణాలు కోల్పోయారు. రైతు కుటుంబాలకు న్యాయం జరగాలని బి.ఆర్.ఎస్ 8 గంటలు ధర్నా చేసినా ప్రభుత్వం మనసు కరగలేదు. రెండున్నర నెలలు గడిచిన రైతు కుటుంబాలను ఆదుకునే సోయి ప్రభుత్వానికి లేదు. కిరాతకమైన ప్రభుత్వం రాష్ట్రంలో పాలిస్తుంది. షాపులో దొరికే యూరియాను యాప్ ఇస్తూ ఇబ్బందులు పెడుతున్నారు. ఓటేసిన పాపనికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కాటేస్తుంది. కరువుకి పరిష్కారమైన కాళేశ్వరంపై చిల్లర రాజకీయాలు చేస్తున్నారు. కాళేశ్వరంలో పంపులు ఆన్ చేస్తే ఎల్లంపల్లికి నీళ్లొచ్చే అవకాశం ఉంది. కన్నెపల్లి వద్ద 94ఎ ఎత్తులో నీరు పారుతున్నాయి... అన్నారం సిందిళ్ళ మెడిగడ్డ బ్యారేజీలు సమన్వయంతో నడిపిస్తే రోజుకు 3టీఎంసీల ఎత్తిపోయవచ్చు. రెండు పిల్లర్లు కుంగితే.. 36 నెలల్లో ఎందుకు రిపైర్ చేయడం లేదని రైతులు నిలదీస్తున్నారని మండిపడ్డారు.

# జాతీయ రహదారులపై ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు:


**జిల్లా కలెక్టర్**

**కరీంనగర్:**జాతీయ రహదారుల పై ప్రమాదాల నివారణకు సుప్రీంకోర్టు జారీ చేసిన మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించేందుకు రవాణా, పోలీస్, నేషనల్ హైవే అధికారులు సమన్వయంతో తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.జాతీయ రహదారులపై రోడ్డు భద్రత ప్రమాదాల నివారణ, సుప్రీంకోర్టు మార్గదర్శకల అమలు తదితర అంశాలపై ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి వికాస్ రాజ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు.పోలీసు, రవాణా, ఎన్.హెచ్.ఎ.ఐ అధికారులు సమన్వయంతో రహదారుల భద్రత, ప్రమాదాల నివారణకు తగిన కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. జిల్లా రహదారి భద్రతా టాస్క్ ఫోర్స్.ఆధ్వర్యంలో జిల్లా రోడ్డు భద్రతకు సంబంధించి చేపట్టిన చర్యలపై సమగ్ర నివేదికను సిద్ధం చేయాలని ఆదేశించారు.సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం "రైట్ ఆఫ్ వే" మార్గం వెంబడి కొత్తగా ఎలాంటి వాణిజ్య నిర్మాణాలు అనుమతించరాదని, మునిసిపల్, ట్రేడ్ లైసెన్స్ వంటివి "రైట్ ఆఫ్ వే" వెలుపల ఏర్పాటు చేయకుండా చూడాలని, ఎలాంటి కొత్త అనుమతులూ ఇవ్వరాదని పేర్కొన్నారు. జాతీయ రహదారుల వెంట ఆక్రమణలు పరిశీలించేందుకు, రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు డ్రోన్ ద్వారా నిఘా ఉంచాలని తెలిపారు. రోడ్డు భద్రత చర్యలకు అవసరమైన నిధులు కేటాయిస్తామని అన్నారు. జాతీయ రహదారుల వెంట గట్టి నిఘా, పెట్రోలింగ్, అక్రమ పార్కింగ్ వంటి అంశాలను పర్యవేక్షించాలని పోలీస్, రవాణా, నేషనల్ హైవే అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారి పెట్రోలింగ్ కోసం పోలీస్ రవాణా శాఖ సిబ్బందితో కూడిన ప్రత్యేక హైవే నిఘా బృందాలను ఏర్పాటు చేయాలని అన్నారు.స్పీడ్ డిటెక్టర్లు, కెమెరాలు, సైన్ బోర్డులు, ఎమర్జెన్సీ కాల్ బాక్సులు వంటివి పరిశీలించాలని తెలిపారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్ స్పాట్స్ గుర్తించి ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలని అన్నారు. బ్లాక్ స్పాట్ వద్ద హైమాస్ట్ లైటింగ్, స్పీడ్ ఎన్ ఫోర్స్ మెంట్ కెమెరాలు, మెట్రో రిఫ్లెక్టివ్ హెచ్చరిక సంకేతాలు వంటివి ఏర్పాటు చేయాలని అన్నారు. భారీ వాహన డ్రైవర్లకు విశ్రాంతి సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ప్రమాదాలు జరిగినప్పుడు తక్షణ వైద్య సహాయం కోసం సమీప ఆసుపత్రులను మ్యాపింగ్ చేయాలని తెలిపారు.

# విద్యార్థుల జీవితాలతో చెలగాటమా!

'ప్రభుత్వం ఈ ఏడాదైనా ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తుందా? ఇవ్వదా? ఒకవేళ ఇవ్వకపోతే లక్షల రూపాయల ఫీజులు ఎక్కడి నుంచి తెచ్చి కట్టాలి? ఉన్నత చదువులు ఎలా కొనసాగించాలి?' ఇదీ ప్రస్తుతం రాష్ట్రంలో లక్షలాది విద్యార్థులు, వారి తల్లిదండ్రులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్న ప్రశ్న. ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో విద్యార్థులు ప్రస్తుతం ఎదుర్కొంటున్నంత మానసిక ఒత్తిడిని మునుపెన్నడూ చవిచూడలేదని విద్యార్థి సంఘాల నేతలు చెప్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను బకాయి పెట్టడం ఒకటైతే, ఈ ఏడాది నుంచి చెల్లింపుల విధానంలో మార్పులు చేయడం మరొకటి! ఇప్పటిదాకా ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను ప్రభుత్వం నేరుగా కాలేజీలకే చెల్లిస్తున్నది. ఈ విద్యా సంవత్సరం నుంచి కాలేజీలకు కాకుండా విద్యార్థుల ఖాతాల్లో జమ చేస్తామని, వాటిని వారు వారం రోజుల్లోగా కాలేజీలకు చెల్లించాలని, అలా చేయకపోతే విద్యార్థుల మీద రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రయోగిస్తామంటూ రేవంత్ సర్కార్ జీవో జారీ చేసింది. ఈ నూతన విధానం ఏ పరిణామాలకు దారితీస్తుందోనన్న ఆందోళన విద్యార్థుల్లో నెలకొన్నది. ఇది ఫీజు రీయింబర్స్‌మెంట్ క్రమంగా ఎత్తివేసే కుట్రగా వివిధ సంఘాలు ఆరోపిస్తున్నాయి.

రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కొలువుదీరిన తరువాత 2023-24, 2024-25, 2025-26 అంటే మూడు విద్యా సంవత్సరాలు ముగిసి పోయాయి. నాలుగో విద్యా సంవత్సరం 2026-27 కూడా ప్రారంభమైంది. రేవంత్ సీఎంగా బాధ్యతలు స్వీకరించిన వేళ ఇంజినీరింగ్ మొదటి సంవత్సరంలో ఉన్న విద్యార్థులు ఇప్పుడు ఫైనలియర్‌కు చేరారు. కానీ, ఆయా విద్యార్థుల తరఫున కాలేజీ యాజమాన్యాలకు చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను చెల్లించలేదు. దీంతో కాలేజీల నిర్వహణ కష్టంగా మారుతున్నదని, అధ్యాపకులు, సిబ్బందికి వేతనాలు చెల్లించలేపోతున్నామని యాజమాన్యాలు ఆందోళన వ్యక్తంచేస్తున్నాయి. దీంతో ప్రభుత్వం బకాయిపడ్డ ఫీజు రీయింబర్స్‌మెంట్ మొత్తాన్ని విద్యార్థులే చెల్లించాలని, లేదంటే ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇచ్చేది లేదని చెప్తున్నాయి. మరికొన్ని కాలేజీలు ప్లేస్‌మెంట్స్‌కు సంబంధించిన 'ప్రత్యేక శిక్షణ తరగతులకు' కూడా తమను నిరాకరిస్తున్నాయని ఫీజు రీయింబర్స్‌మెంట్ క్యాటగిరీ విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిజానికి, ఇప్పుడు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, ప్రపంచ ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో జాబ్ మార్కెట్ చాలా డల్‌గా ఉన్నదని, కార్పొరేట్ కంపెనీలు మునుపటిలా 'క్యాంపస్ సెలక్షన్స్' చేపట్టడం లేదని, వందల మందిని రాతపరీక్షలు, ఇంటర్వ్యూలకు పిలిచి కాలేజీకి ఒకరినో ఇద్దరినో రిక్రూట్ చేసుకొంటున్నాయని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధుల విడుదలలో రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యం ఇప్పుడు దాదాపు పది పన్నెండు లక్షల కుటుంబాలకు సమస్యాత్మకంగా మారుతున్నది. కాలేజీ యాజమాన్యాలు మెడ మీద కత్తి పెడుతుం



డటంతో అధిక వడ్డీలకు అప్పులు చేసి, ఫీజులు చెల్లించాల్సిన పరిస్థితిని అనేక కుటుంబాలు ఎదుర్కొంటున్నాయి. ఇది ఆయా కుటుంబాలను ఆర్థిక సంక్షోభంలోకి ఈడ్చుకెళ్తున్నది. నిజానికి, ఉమ్మడి రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని తీసుకొచ్చిందే కాంగ్రెస్ సర్కార్. వైఎస్ రాజశేఖర్‌రెడ్డికి హ్యూమన్ ఫేస్‌ను ఇచ్చిన విశిష్ట పథకాల్లో ప్రధానమైనవి ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ! ఆ సత్సంప్రదాయాన్ని రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణలో కేసీఆర్, ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు ప్రభుత్వాలు కూడా ఎటువంటి భేషజాలకు పోకుండా కొనసాగించాయి.

ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం బకాయి పెట్టిన రెండేండ్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను సైతం కేసీఆర్ సర్కార్ క్లియర్ చేసింది. కేసీఆర్ మరో అడుగు ముందుకేసి, విదేశీ విద్యానిధి పథకం కింద అల్పాదాయ వర్గాల వారు సైతం విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు చేయూతనందించారు. రేవంత్‌రెడ్డి సర్కార్ కొలువుదీరిన తరువాత ఆయా పథకాలకు గ్రహణం పట్టిందని, నాలుగేండ్ల ఫీజుల బకాయిలు పేరుకొనిపోయాయని విద్యార్థులు, కాలేజీ యాజమాన్యాలు, విద్యార్థి సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. దాదాపు ఇరవై ఏండ్లపాటు ఎటువంటి ఒడిదుడుకులు లేకుండా సాఫీగా సాగిన ఈ పథకం అనేక ప్రయోజనాలు ఇచ్చింది. నిరుపేద కుటుంబాల నుంచి సైతం లక్షలాది మంది యువ ఇంజినీర్లు, వేలాది డాక్టర్లు తయారవ్వడానికి దోహదపడింది. హైదరాబాద్‌లో విస్తరిస్తున్న ఐటీ పరిశ్రమకు అవసరమైన వృత్తి నిపుణులను స్థానికంగానే అందించింది. తీవ్రవాద సంస్థల వైపు ఆకర్షితులు కాకుండా విద్యార్థులను నిరోధించింది. తద్వారా శాంతిభద్రతల పరిరక్షణకు పరోక్షంగా ఉపకరించింది. తమ బిడ్డల ఉన్నత చదువులకు అయ్యే వ్యయం తగ్గడం, ఆ మేరకు అధిక వడ్డీలకు అప్పులు చేయాల్సిన దురవస్థ తప్పడంతో రైతుల ఆత్మహత్యలు కూడా తగ్గుముఖం పట్టాయి.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ప్రాధాన్యత, లక్షలాది కుటుంబ ఆర్థిక వ్యవస్థల మీద, హైదరాబాద్ ఐటీ రంగానికి అవసరమైన నిపుణులను అందించడంలోనూ అది చూపిన ప్రభావం అర్థం కాలేదో ఏమో గానీ, దానిని నిర్లక్ష్యం చేస్తున్నారు. 'విద్యార్థుల చదువుల మీద పెట్టేది ఖర్చు కాదు..వారి భవిష్యత్తుతోపాటు రాష్ట్ర, దేశ భవిష్యత్తు కోసం చేస్తున్న ఇన్వెస్ట్‌మెంట్!' అనే స్పృహతో ప్రభుత్వాలు వ్యవహరించాలి. నిజానికి, ఇప్పుడు టెక్నాలజీ రంగం కొత్త పుంతలు తొక్కుతున్నది. ఇప్పటికే ఉద్యోగాలు చేస్తున్నవారు సైతం కొత్త టెక్నాలజీకి అనుగుణంగా తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాల్సిన దశ నడుస్తున్నది. ఇలాంటి సమయంలో రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీలు జాబ్ మార్కెట్ డిమాండ్లకు అనుగుణంగా కొత్త టెక్నాలజీని అప్‌డేట్ చేసుకొంటూ, విద్యార్థుల నైపుణ్యాలకు మరింత మెరుగులు దిద్దాల్సిన ఆవశ్యకత ఏర్పడుతున్నది. నాలుగేండ్లపాటు ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను బకాయిపెట్టి, ఇప్పటికైనా ఇస్తరో, లేదో, ఇస్తే గిస్తే ఎప్పుడిస్తరో, ఎంత ఇస్తరో తెలియని అయోమయ పరిస్థితులు ఉంటే ఆయా కాలేజీలు కొత్త టెక్నాలజీకి అప్‌డేట్ అవ్వడం సాధ్యమవుతుందా? విద్యార్థులు సైతం నైపుణ్య శిక్షణ మీద వంద శాతం దృష్టిని కేంద్రీకరించగలరా? విద్యార్థుల భవిష్యత్తు పట్ల బాధ్యత గల ప్రభుత్వాలు ఆలోచించాల్సింది.. వారి కోసం పెడుతున్న ఖర్చు ఎలా తగ్గించుకోవాల్నా? అని కాదు; ప్రపంచంతో పోటీ పడేందుకు మరింత నాణ్యమైన విద్యను ఎలా అందించాల్నా అని!

## వైభవంగా ఎల్లమ్మ తల్లి కల్యాణం.. జోగినిలకు ప్రాముఖ్యం



### : మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, జులై 21:** బల్కంపేట ఎల్లమ్మ తల్లి కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. అమ్మవారికి మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్.. ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. కల్యాణం అనంతరం మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. అమ్మవారి కల్యాణం ఘనంగా జరిగిందన్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు లక్షల మంది భక్తులు తరలివచ్చారన్నారు. ప్రత్యేక సమీక్షలు చేసి, ఇచ్చిన ఆదేశాలతో ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పట్లు చేయడంతో ఘనంగా కల్యాణం జరిగిందని తెలిపారు. ఎ్ౕరా దర్శనాలు, వికలాంగులు, జోగినిలకు ప్రత్యేక క్యూ లైన్స్ ఏర్పాటు చేయడంతో తోపులాట, తొక్కిసలాట జరగలేదన్నారు. జోగినిలకు ప్రాముఖ్యం ఇవ్వడంతో పాటు వారు తెచ్చిన పట్టువస్త్రాలను అమ్మవారికి చేరవేశామని.. వారిని జఃజూ గ్యాలరీలో తమతో సమానంగా కూర్చునేలా ఏర్పాట్లు చేశామని తెలిపారు. రాష్ట్రంలో వర్షాల కోసం వరుణయాగం జరుగుతోందన్నారు. నిజాం కాలం నుంచి అమ్మవారికి ప్రాముఖ్యం ఉందన్నారు. అమ్మవారిని దర్శించుకొంటే కోరికలు నేరవేరుతాయని నమ్మకమని చెప్పారు. బోనాల ఉత్సవాల కోసం ప్రభుత్వం బడ్జెట్ కేటాయించిందని అన్నారు. ఖర్చుల కోసం దేవదాయశాఖ ఆధ్వర్యంలో ఆలయాలకు బడ్జెట్ కేటాయించామని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.

## లోక్ భవన్ వెలుపల విద్యార్థుల అరెస్టు

**హైదరాబాద్:** కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాలు లోక్ భవన్ వెలుపల నిరసన తెలిపాయి. నీట్ కుంభకోణం కారణంగా 21 మంది విద్యార్థులు మరణించిన ఘటనకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీని జవాబుదారీగా చేయాలని కూడా వారు డిమాండ్ చేశారు. నిరసనకారులు లోక్ భవన్ వైపు వెళుతుండగా పోలీసులు వారిని అడ్డుకుని, గుంపును చెదరగొట్టడానికి లాఠీలు ఉపయోగించారు. బలవంతంగా ఈడ్చివేసి, అరెస్టు చేశారు. పోలీసుల చర్యను విద్యార్థి సంఘాలు తీవ్రంగా విమర్శించాయి.

## రెబల్ నేతలను మళ్లీ రానివ్వను

### మమతా బెనర్జీ

**ఢిల్లీ:** రెబల్ నేతలను టీఎంసీ పార్టీలోకి మళ్లీ రానిచ్చే ప్రసక్తే లేదని పశ్చిమ బెంగాల్ మాజీ సీఎం మమతా బెనర్జీ స్పష్టం చేశారు. వారిలో ధైర్యముంటే తృణమూల్ కాంగ్రెస్ ను వీడి బీజేపీలోకి వెళ్ళి, రాబోయే ఎన్నికల్లో సత్తా చాటుకోవాలని సవాల్ విసిరారు

## పొగాకు రైతులకు బిగ్ రిలీఫ్..

### జీఎస్టీ తగ్గింపుపై ఏపీ సర్కార్ కీలక ముందడుగు!

**న్యూఢిల్లీ, జూలై 21:** రాష్ట్రంలోని పొగాకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఏపీ సర్కార్ ప్రత్యేక దృష్టి పెట్టింది. ఇదే అంశంపై ఏపీ మంత్రులు తాజాగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మాలా సీతారామన్‌తో చర్చించారు. ప్రస్తుతం ముడిపొగాకుపై అమలు చేస్తున్న 40శాతం జీఎస్టీ కారణంగా చాలా మంది రైతులు నష్టపోతున్నారని.. దీన్ని 28 శాతానికి తగ్గించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఏపీ పొగాకు రైతుల సమస్యలను కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తీసుకువెళ్లింది ఏపీ మంత్రులు ఎంపీల బృందం.. ముడి పొగాకు (నూచీ 2401)పై ప్రస్తుతం అమలులో ఉన్న 40 శాతం జీఎస్టీని 28 శాతానికి తగ్గించాలని వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో పొగాకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లి, రైతుల ప్రయోజనాలను పరిరక్షించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇది కేవలం ముడి పొగాకు (నూచీ 2401)కు సంబంధించిన అంశమని, తయారైన పొగాకు ఉత్పత్తులకు దీనికి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. జీఎస్టీ పెంపు కారణంగా రాష్ట్రంలో ఉత్పత్తి అవుతున్న ఖీజఎ పొగాకు విలువపై తీవ్ర ప్రభావం పడుతున్న నేపథ్యంలో, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని జీఎస్టీని 40 శాతం నుంచి 28 శాతానికి తగ్గించాలని కోరారు. ఈ నిర్ణయం ద్వారా పొగాకు రైతులు, డీలర్లు, ఎగుమతిదారులకు ఉపశమనం లభించడంతో పాటు అంతర్జాతీయ మార్కెట్లో భారత పొగాకు ఎగుమతుల పోటీతత్వం మరింత మెరుగుపడుతుందని తెలిపారు. ఈ అంశాన్ని కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, త్వరితగతిన తగిన నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర మంత్రులు, ఎంపీలు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరారు. ఈ కీలక సమావేశంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస రాజు, ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, పార్లమెంట్ సభ్యులు దగ్గుబాటి పురంధేశ్వరి, లావు శ్రీకృష్ణదేవరాయలు, కలిశెట్టి అప్పలనాయుడు, మాగుంట శ్రీనివాసులు రెడ్డి, బస్తీపాటి నాగరాజు, బీద మస్తానీ రావు, తదితరులు పాల్గొన్నారు.

# దీక్షపై రెండు వైఖరులు

ప్రజాస్వామ్యంలో నిరాహార దీక్ష అనేది ఒక వ్యక్తి తన శరీరాన్ని ఆయుధంగా మార్చుకుని ప్రభుత్వాన్ని ప్రశ్నించే అత్యంత శాంతియుతమైన నిరసన రూపం. స్వాతంత్ర్య పోరాట కాలంలో గాంధీజీ దీనిని సత్యాగ్రహం పేరుతో ప్రాచుర్యంలోకి తెచ్చారు. ఆనాడు దేశ స్వాతంత్ర్య సాధనలో ఈ పోరాట రూపం కీలక పాత్ర పోషించడమే కాకుండా దేశదేశాల్లోని ప్రజలకు స్ఫూర్తిగా నిలిచింది. అధికార పీఠాలను కదిలించి ప్రజల ఆకాంక్షలను సాధించడంలో ఇప్పటికీ ఇదొక సర్వోన్నత ఆయుధంగానే కొనసాగుతున్నది. తెలంగాణ రాష్ట్ర సాధన స్వప్నాన్ని సాకారం చేసేందుకు కేసీఆర్ ఈ మార్గాన్నే ఎంచుకోవడం ఇటీవలి చరిత్ర. హక్కుల ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ ఢిల్లీలో చేపట్టిన నిరవధిక నిరాహార దీక్ష నేపథ్యంలో ఇదంతా గుర్తుకు రావడం సహజమే. విద్యారంగంలో చోటుచేసుకున్న అవకతవకలు, పరీక్షల నిర్వహణలో వైఫల్యాలు, విద్యార్థుల భవిష్యత్తుపై ఏర్పడిన అనిశ్చితికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని వాంగ్‌చుక్ డిమాండ్ చేస్తున్నారు. కానీ ఈ నిరసన పట్ల కేంద్ర ప్రభుత్వ స్పందన ఆశించినంత స్థాయిలో లేకపోవడం ప్రజాస్వామ్య వర్గాల్లో చర్చకు దారితీస్తున్నది. పైగా నిరాహార దీక్ష చేపట్టిన వ్యక్తిపై ఎన్నడూ లేని స్థాయిలో సామాజిక మాధ్యమాల్లో వ్యతిరేక ప్రచారం జరుగడం ఆందోళన కలిగిస్తున్నది. వాంగ్‌చుక్‌ను బలవంతంగా దీక్షాస్థలి నుంచి పోలీసుల



సాయంతో దవాఖానకు తరలించారు. ఆందోళనకారులతో చర్చలు జరిపేందుకు కేంద్రం ఏమాత్రం సిద్ధంగా లేకపోవడం గమనార్హం. గాంధీజీ ఆశయాలు, ఆదర్శాల పట్ల ఏమాత్రం ఆసక్తి లేని పాలక వ్యవస్థ ఇప్పుడు దేశాన్ని ఏలుతుండటం అందుకు కారణమని అనుకోవాలా?

2011లో అన్నా హజారే చేపట్టిన అవినీతి వ్యతిరేక నిరాహార దీక్ష ఈ సందర్భంగా సహజంగానే మనకు గుర్తుకు వస్తుంది. అప్పట్లో యూపీఏ ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్న సమయంలో అన్నా హజారే ఢిల్లీలోని రామ్‌లీలా మైదానాన్ని ప్రజా ఉద్యమ కేంద్రంగా మార్చారు. జనలోక్‌పాల్ కోసం ఆయన చేసిన దీక్షకు దేశవ్యాప్తంగా అపూర్వ స్పందన లభించింది. అప్పటి ప్రతిపక్షమైన బీజేపీ ఆ ఉద్యమానికి పూర్తి మద్దతు పలుకడం గమనార్హం. అవినీతికి వ్యతిరేకంగా ప్రజల ఆగ్రహానికి ప్రభుత్వం తలవంచాలని, అన్ని డిమాండ్లను పరిగణనలోకి తీసుకోవాలని బీజేపీ నేతలు డిమాండ్ చేశారు. నాడు అన్నా దీక్ష ప్రజాస్వామ్యవాణి అయితే, నేడు వాంగ్‌చుక్ దీక్ష ఎందుకు అదే గౌరవాన్ని పొందడం లేదు అనే ప్రశ్న ఇప్పుడు ముందుకు వస్తున్నది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజాఉద్యమాలను ప్రజాస్వామ్య విజయంగా అభివర్ణించిన రాజకీయ పార్టీ, అధికారంలోకి వచ్చిన తర్వాత విమర్శలను ఎందుకు భిన్నంగా చూస్తున్నది? ప్రభుత్వం మారినప్పుడల్లా నిరసనల పట్ల వైఖరి మారిపోవడం భారత రాజకీయాల్లో కొత్త విషయం కాదు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్షాల నిరసనలను తక్కువ చేసిన సందర్భాలూ ఉన్నాయి. ఇది రాజకీయ నైతికతకు సంబంధించిన ప్రశ్న. అన్నాహజారే ఉద్యమ సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని 'ప్రజల గొంతు వినాలి' అని బీజేపీ వత్తిడి తెచ్చింది. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న మంత్రులు నైతిక బాధ్యత వహించాలని హితబోధ చేసింది. కానీ ఇప్పుడు అదే నైతిక ప్రమాణాన్ని కేంద్రంలోని తమ ప్రభుత్వానికి వర్తింపజేయడానికి సిద్ధంగా లేదనేది స్పష్టంగానే తెలిసిపోతున్నది. ఒక ప్రభుత్వ విభాగంపై తీవ్రమైన ఆరోపణలు వచ్చినప్పుడు, 'జవాబుదారీతనం ఎక్కడ?' అనే ప్రశ్నకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత సర్కార్‌పై ఉంటుంది. అధికారంలో ఉన్నవారు ప్రశ్నలను తప్పించుకోవడం కంటే, వాటిని ఎదుర్కొని ప్రజలకు నమ్మకం కలిగించడం ఎంతైనా అవసరం.

## పాలకొండ అనిల్ గౌడ్ ఆకస్మిక మృతి

**రంగారెడ్డి జిల్లా జూలై 21 (స్కై న్యూస్):** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు మశ్చీందర్ గౌడ్ (చందు) సోదరుడు పాలకొండ అనిల్ గౌడ్ ఆకస్మికంగా కన్నుమూశారు.



అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. బాలాజీ డైరీ మిల్క్ నిర్వహణ బాధ్యతలు చూసుకుంటున్న అనిల్ గౌడ్ షాద్‌నగర్‌లో అందరికీ సుపరిచితులు. చిన్న వయసులోనే ఆయన మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఆయన మృతికి పలువురు జర్నలిస్టులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

## లోకల్ బాడీ ఎన్నికల్లో జనసేన లొల్లి..

### గుంటూరు

స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పోటీపై ఏపీ మంత్రి నాదెండ్ల మనోహర్ చేసిన వ్యాఖ్యలు కూటమిలో అగ్గి రాజేస్తున్నాయి. ముఖ్యంగా ఉమ్మడి తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో జనసేన, టీడీపీ నేతల మధ్య సీట్ల పంచాయతీకి దారితీసే అవకాశం ఉంది. అయితే టీడీపీ క్యాడర్ స్పందించి ఎలాంటి ప్రకటనలు చేయకుండా పార్టీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు ముందుగానే స్పందించి స్పష్టమైన ఆదేశాలిచ్చారు. రాబోయే ఏపీ స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమిలోని ఏ పార్టీ ఎన్నెన్ని స్థానాల్లో పోటీ చేస్తుందనే అంశంపై టీడీపీ నాయకులెవరూ బహిరంగంగా మాట్లాడవద్దని పార్టీ అధినేతల చంద్రబాబు క్యాడర్‌ను ఆదేశించారు. పార్టీ ముఖ్య నేతలతో చంద్రబాబు శనివారం రాత్రి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ, అనవసర చర్చలకు అవకాశం ఇచ్చేలా ఏ ఒక్కరూ వ్యవహరించవద్దని హెచ్చరించారు. కూటమి భాగస్వామ్య పార్టీలు టీడీపీ, జనసేన, బీజేపీల మధ్య విభేదాలు సృష్టించడానికి గొడ్డలి పార్టీ వైసీపీ కాచుకుని కూర్చుందని, ఈ విషయాన్ని టీడీపీ నేతలు గుర్తుంచుకోవాలని సూచించారు. ఎన్నికల కార్యాచరణను మరింత బలోపేతం చేసేందుకు ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్య నేతలతో వచ్చే నెల మొదటి లేదా రెండో వారంలో ప్రత్యేక వర్క్‌షాప్‌ను నిర్వహిస్తామని చంద్రబాబు వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికల సీట్ల సర్దుబాటు గురించి టీడీపీ నేతలు చర్చించవద్దని, పోటీ చేసే స్థానాలపై ఎలాంటి ప్రకటనలు చేయవద్దని చంద్రబాబు స్పష్టం చేశారు. ఆ అంశాన్ని కూటమి పార్టీల అగ్రనాయకత్వం సరైన సమయంలో చర్చించి నిర్ణయం తీసుకుంటుందన్నారు. పార్టీ నేతలు క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేస్తూ, ఎన్నికలకు పూర్తిస్థాయిలో సిద్ధం చేయడంపైనే ఫోకస్ చేయాలని సూచించారు. కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేసి అద్భుత ఫలితాలు సాధించేలా ముందుకు సాగాలని పార్టీ శ్రేణులకు చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలపై జనసేన నేత, మంత్రి నాదెండ్ల మనోహర్ ఇటీవల గుంటూరులో కీలక వ్యాఖ్యలు చేశారు. రాబోయే ఎన్నికల్లో జనసేనకు బలం ఉన్న ప్రతి చోటా తాము తప్పకుండా పోటీ చేస్తామని స్పష్టం చేశారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రయోజనాల కోసం, వైసీపీ వ్యతిరేక ఓటు చీలకూడదనే ఉద్దేశంతో అధినేత పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు జనసైనికులు వెనక్కి తగ్గారని గుర్తుచేశారు. ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదని, క్షేత్రస్థాయిలో బలాబలాలు చూసుకుని సర్పంచ్ ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీకి జన సైనికులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఆనాటి సార్వత్రిక ఎన్నికల ఫార్ములా స్థానిక ఎన్నికలకు వర్తించదని, ఈసారి సీట్ల విషయంలో తగ్గే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. పార్టీ కోసం మొదటి నుండి కష్టపడిన నాయకులకు, కార్యకర్తలకు పోటీ చేసేందుకు జనసేనలో తగిన ప్రాధాన్యత, అవకాశాలు కల్పిస్తామన్నారు. కూటమిలోని మిత్రపక్షాలతో తగిన సమన్వయం చేసుకుంటూనే, జనసేన శ్రేణులంతా ఎన్నికలకు సంపూర్ణంగా సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ప్రకటనతో కూటమిలో సీట్ల సర్దుబాటుపై రాజకీయ వర్గాల్లో చర్చ మొదలైంది.

## బిజినెస్

### క్యూ1లో బ్యాంకింగ్ అదరహో




**న్యూఢిల్లీ/ముంబై :** దేశీయ బ్యాంకులు ఆకర్షణీయ లాభాలను ప్రకటిస్తున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం (2026-27) తొలి త్రైమాసికానికి (ఏప్రిల్-జూన్)గాను శనివారం జోరును ప్రదర్శించాయి.

**హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్**

హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ స్టాండలోన్ నికర లాభం రూ.19,060 కోట్లుగా ఉన్నది. ఏడాది క్రితం ఇదే త్రైమాసికంలో రూ.18,155 కోట్ల నికర లాభాన్ని అందుకున్నది. అయితే మొత్తం ఆదాయం మాత్రం గతంతో పోల్చితే ఈసారి రూ.99,200 కోట్ల నుంచి రూ.92,184 కోట్లకు పడిపోయింది. అయినప్పటికీ వడ్డీ ఆదాయం రూ.77.470 కోట్ల నుంచి రూ.79,363 కోట్లకు పెరిగింది.

### రిలయన్స్ అడాగ్‌లో సీబీఐ సోదాలు




**న్యూఢిల్లీ :** అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ అడాగ్ సంస్థల్లో కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ శనివారం విస్తృత స్థాయిలో సోదాలు నిర్వహించింది. రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఆర్‌సీఎఫ్ఎల్), రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఆర్‌హెచ్‌ఎఫ్ఎల్)లపై నమోదైన కేసుల విచారణలో భాగంగా ఢిల్లీ, ముంబైలోని 15చోట్ల ఈ తనిఖీలు జరిగాయని సీబీఐ అధికారులు తెలిపారు. మొత్తం ఆర్ అడాగ్‌కు చెందిన 23 అనుబంధ సంస్థల్లో సెర్చ్ ఆపరేషన్ కొనసాగినట్టు ఓ ప్రకటనలో సీబీఐ స్పష్టం చేసింది. బ్యాంకుల నుంచి ఆర్‌సీఎఫ్ఎల్, ఆర్‌హెచ్‌ఎఫ్ఎల్ సమీకరించిన నిధులను ఈ కంపెనీల ద్వారా పక్కదారి పట్టించారన్న ఆరోపణలున్నాయి.

# అంతరిక్షమే హద్దురా..!

## స్పేస్ మిషన్లలో భారతీయ కార్పొరేట్లకు హైదరాబాదీ స్టార్టప్ స్కైరూట్ బాటలు

## విక్రమ్-1 రాకెట్ ప్రయోగం విజయంతో పెరుగనున్న పెట్టుబడులు, వ్యాపారావకాశాలు

న్యూఢిల్లీ, జూలై 18: ప్రపంచంలో కొన్ని ప్రైవేట్ కంపెనీలకే సాధ్యమైన ఘనతను హైదరాబాదీ స్టార్టప్ స్కైరూట్ ఏరోస్పేస్ సాధించింది. ప్రైవేట్‌గా నిర్మించిన భారతీయ తొలి రాకెట్ విక్రమ్-1ను విజయవంతంగా ప్రయోగించడంతో ఇప్పుడు ఇండస్ట్రీలో స్కైరూట్ పేరు మార్మోగుతున్నది. శనివారం మధ్యాహ్నం శ్రీహరికోటలోని ఇస్రోకు చెందిన సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి నింగిలోకి ఎగిసిన విక్రమ్-1 సక్సెస్‌ఫుల్‌గా కక్ష్యలోకి ప్రవేశించింది. దీంతో ఇన్నాళ్లూ జాతీయ స్పేస్ ఏజెన్సీలు, అతికొద్ది ప్రైవేట్ కంపెనీల ఆధిపత్యం కలిగిన అంతరిక్ష రంగంలో స్కైరూట్.. ఓ స్టార్టప్ విప్లవాన్ని సృష్టించినెట్టైంది.

**అవకాశాలు విశ్వవ్యాప్తం..**

గత కొన్నేండ్లుగా అభివృద్ధి, పరీక్షలు, నిధుల సమీకరణలో మునిగిన స్కైరూట్‌కు.. విక్రమ్-1 విజయంతో అంతర్జాతీయ మార్కెట్‌లో ప్రవేశానికి తలుపులు తెరుచుకున్నాయి. అటు వృద్ధి, ఇటు పోటీకి పుష్కలంగా వీలున్న గ్లోబల్ మార్కెట్‌లో గెలుపుదే ఆధిపత్యం మరి. ఈ క్రమంలోనే జర్మనీ, జపాన్, మిడిల్ ఈస్ట్ లేదా ఆగ్నేయాసియా దేశాల్లోని కస్టమర్లకు ఇక స్కైరూట్ కంపెనీయే హాట్ ఫేవరేట్ అన్న అంచనాలు ఇప్పుడు గట్టిగానే వినిపిస్తున్నాయి. దేశీయంగా కూడా బడా కార్పొరేట్లు.. అంతరిక్ష ప్రయోగాలపై ఎప్పట్నుంచో ఆసక్తి కనబరుస్తున్నారు. అనేక స్టార్టప్‌లలో పెట్టుబడులే ఇందుకు నిదర్శనం. నిజానికి దశాబ్దకాలం క్రితం ఓ శాటిలైట్‌ను ప్రయోగించాలంటే ప్రభుత్వాలు, భారీ సంస్థల సహకారం ఉండాల్సిందే. అయితే ఇప్పుడు సీన్ మారిపోయింది. శాటిలైట్ల పరిమాణం, విలువ రెండూ తగ్గాయి మరి. దీంతో ఇటీవలికాలంలో కక్ష్యలోకి వెళ్లే పేలోడ్స్ సంఖ్య పెరిగిపోయింది. గత ఏడాదే 329 ఆర్బిటల్ లాంచ్‌లు, 4,587 పేలోడ్స్ లాంచ్‌లు జరిగాయి. ఇందులో వాణిజ్య పేలోడ్స్ ఎక్కువగా ఉండగా, స్పేస్‌ఎక్స్ ద్వారానే సగానికిపైగా ప్రయోగాలు జరుగడం విశేషం. ఈ క్రమంలో విక్రమ్-1 విజయంతో ప్రైవేట్ రంగం నుంచి మరిన్ని ప్రయోగాలకు డిమాండ్ రావచ్చున్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**భారత్‌లో వ్యయం తక్కువ**

భారతీయ స్పేస్ స్టార్టప్‌లపట్ల అంతర్జాతీయ మదుపర్లు ఆసక్తి కనబరుస్తున్నారు. పశ్చిమ దేశాలతో పోల్చితే భారత్‌లో అధునాతన ఏరోస్పేస్ ఉత్పత్తులు తక్కువ ఖర్చుతోనే తయారవుతుండటమే ఇందుకు కారణం. అలాగే ఈ రంగంలో అధికంగా ఉన్న యువ ప్రతిభావంతులు, వారిలోగల నైపుణ్యం కూడా కలిసొస్తున్నది. విక్రమ్-1 విజయంలో పాల్గొన్నవారి సగటు వయసు 28 ఏండ్లేనని స్కైరూట్ తాజాగా చెప్పడం కూడా ఇందుకు నిదర్శనం. ఇక



ప్రైవేట్ పెట్టుబడులకు స్కైరూట్ కొత్త ఉత్సాహాన్నిచ్చింది. మొత్తానికి స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మించిన విక్రమ్-1 విజయం.. కార్పొరేట్లలో స్టార్టప్‌లపైనున్న నమ్మకాన్నీ అమాంతం పెంచేయగలదన్న అభిప్రాయాలూ వస్తున్నాయి. ఇదిలావుంటే కంపెనీ సక్సెస్ రేటే కీలకమని ఇండస్ట్రీ వర్గాలు అంటున్నాయి.

కక్ష్యలోకి వెళ్లడమేగాక, నిర్దేశిత లక్ష్యాన్ని సురక్షితంగా చేరుకోవడమే ప్రధానం అంటున్నారు. అప్పుడే పెట్టుబడులు, వ్యాపారాభివృద్ధికి వీలుంటుందని చెప్తున్నారు. విక్రమ్-1 విజయం.. స్కైరూట్‌పై విశ్వాసాన్ని పెంచగలదని.. ఇన్సూరర్లు, శాటిలైట్ ఆపరేటర్లు, ప్రభుత్వ కస్టమర్లకు ఇదే కావాలని గుర్తుచేస్తున్నారు. ఏదిఏమైనా స్కైరూట్ సక్సెస్‌తో.. భారతీయ స్పేస్ ఎకానమీ వృద్ధిపథంలో వెళ్లేందుకు మార్గం సుగమమైందనే చెప్పవచ్చు. రాబోయే రోజుల్లో పెరిగే పెట్టుబడులు.. ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగావకాశాలకూ ఊతమివ్వగలవు. అయితే ప్రభుత్వాలు ఈ మేరకు ప్రోత్సహిస్తేనే ఆశించిన ఫలితాలుంటాయని ఎక్స్‌పర్ట్స్ గుర్తుచేస్తున్నారు. ప్రస్తుతం అనేక రంగాల్లో అంతరిక్ష ప్రయోగాలకు ఆవశ్యకత ఏర్పడిందని.. రక్షణ, వాతావరణ, ఇంటర్నెట్‌లకు స్పేస్ కార్యకలాపాలే దన్నుగా నిలుస్తాయని చెప్తున్నారు మరి.

**వృద్ధిపథంలో స్పేస్ ఎకానమీ**

వేగంగా విస్తరిస్తున్న భారతీయ ప్రైవేట్ స్పేస్ ఎకోసిస్టమ్
ప్రస్తుతం స్పేస్ ఎకానమీ విలువ రూ.80,892 కోట్లు
గత 12 ఏండ్లలో 400కు పైగా పెరిగిన స్పేస్ స్టార్టప్‌లు
2030నాటికి రూ.3.85-4.33 లక్షల కోట్లుగా అంచనా
2040కల్లా రూ.10 లక్షల కోట్లకు చేరాలన్నదే లక్ష్యం

# నేడే ఫిఫా ప్రపంచ కప్ ఫైనల్

48 జట్లతో మొదలై.. 38 రోజులుగా యావత్ ప్రపంచాన్ని ఉర్రూతలూగించిన 103 హోరాహోరీ పోరాటాల తర్వాత సాకర్ ప్రపంచకప్ కథ క్లైమాక్స్‌కు చేరింది. క్రీడా జగత్తులోనే అత్యుత్తమైన ఫుట్‌బాల్ సింహాసనాన్ని అధిరోహించే అత్యున్నత దేశం ఏదో తేల్చే మహా సంగ్రామానికి సర్వం సిద్ధమైంది. ఒకవైపు మైదానంలో నిప్పులు చెరిగే అర్జెంటీనా ఆవేశం.. మరోవైపు ప్రత్యర్థిని ఉక్కిరిబిక్కిరి చేసే స్పెయిన్ వ్యూహాత్మక ఆటకు మధ్య న్యూజెర్సీ గడ్డపై అభిమానులకు అల్టిమేట్ కిక్ ఇచ్చే 'ఫైనల్ వార్' జరగనుంది. 39 ఏండ్ల వయసులో మరోసారి విశ్వవిజేతగా నిలవాలని కసిగా ఉన్న లియోనెల్ మెస్సీ ఆఖరి ప్రయత్నం.. బాల్యంలో అతడి చేతుల్లోనే ఒదిగిపోయి నేడు అదే దిగ్గజానికే సవాల్ విసురుతున్న స్పెయిన్ నయా సంచలనం లామిన్ యమాల్ ప్రతిఘటన.. ఈ ఫైనల్ పోరులో ప్రధాన ఆకర్షణగా మారాయి. మైదానం వెలుపల గురుశిష్యులైన ఇరు జట్ల కోచ్‌ల వ్యూహ ప్రతివ్యూహాల నడుమ జరగబోయే ఈ సాకర్ కురుక్షేత్రంలో గెలిచి.. ప్రపంచ కిరీటాన్ని కైవసం చేసుకునే అజేయ శక్తి ఏదో మరికొద్ది గంటల్లో తేలనుంది! న్యూయార్క్: సాకర్ ప్రపంచంలోనే అత్యున్నత సమరానికి వేళయింది. భారత కాలమానం ప్రకారం ఆదివారం అర్ధరాత్రి న్యూజెర్సీలోని మెట్‌లైఫ్ స్టేడియం వేదికగా జరగబోయే ఫిఫా ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్‌లో డిఫెండింగ్ చాంపియన్ అర్జెంటీనా, యూరోపియన్ కింగ్ స్పెయిన్‌తో తలపడనుంది. మెస్సీ మ్యాజిక్‌తో వరుసగా రెండోసారి ట్రోఫీని ముద్దాడాలని అర్జెంటీనా పట్టుదలగా ఉంటే, 2010 తర్వాత తొలిసారి ఫైనల్ చేరిన స్పెయిన్ ఎలాగైనా విశ్వవిజేతగా నిలవాలని ఆశిస్తోంది.

**మెస్సీ జోరు.. అర్జెంటీనా అద్భుతాలు**

డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగిన అర్జెంటీనా జట్టులో 2022 టైటిల్ గెలిచిన 17 మంది ఆటగాళ్లు ఉన్నారు. అయితే ఈ టోర్నీలో అర్జెంటీనా ప్రయాణం అంత సులువుగా సాగలేదు. గ్రూప్ దశను అలవోకగా దాటినప్పటికీ నాకౌట్‌లో ప్రతీ మ్యాచ్‌లో కఠిన సవాల్‌ను ఎదుర్కొంది. అరంగేట్రం జట్టు కాబో వెర్డెపై ఎక్స్‌ట్రా టైమ్‌లో నెగ్గిన మెస్సీసేన ఈజిప్ట్, స్విట్జర్లాండ్, ఇంగ్లండ్‌పై కష్టపడి గెలిచి ఫైనల్ చేరింది. అయితే తీవ్ర ఒత్తిడిలో, ఓటమి అంచున నిలిచిన సమయాల్లో ఏమాత్రం వెనక్కుతగ్గకపోవడం.. అఖరి క్షణాల్లో వరుస గోల్స్ చేయడం అర్జెంటీనా అతిపెద్ద బలంగా మారింది. 39 ఏండ్ల వయసులోనూ మెస్సీ తన అద్భుతమైన గోల్స్, అసిస్ట్‌లతో జట్టును ముందుండి నడిపిస్తున్నాడు. టోర్నీలో ఇప్పటికే



హ్యాట్రిక్ సహా 8 గోల్స్ కొట్టి కప్పుతో పాటు గోల్డెన్ బూట్ రేసులోనూ ముందున్నాడు. తన చివరి ప్రపంచకప్ మ్యాచ్‌ను ఒక అద్భుత విజయంతో ముగించాలని అతను పట్టుదలతో ఉన్నాడు. ఆఖరాటలో మెస్సీపై అర్జెంటీనా భారీ అంచనాలు పెట్టుకుంది. అతనికితోడు సెమీస్‌లో అద్భుత గోల్స్ కొట్టిన ఎంజో ఫెర్నాండెజ్, లూటరో మార్టినెజ్ ఫామ్‌లో ఉండటం ఆ జట్టుకు కలిసొచ్చే అంశం.

**అజేయ శక్తి స్పెయిన్**

స్పెయిన్ ప్రస్తుతం ఓటమెరుగని పవర్‌హౌస్‌లా దూసుకెళ్తోంది. వరుసగా 37 మ్యాచ్‌ల్లో అజేయంగా నిలిచిన స్పెయిన్.. ఈ మ్యాచ్‌లో గెలిస్తే 2010 తర్వాత రెండో ప్రపంచకప్‌ను కైవసం చేసుకోవడమే కాకుండా, గతంలో 38 మ్యాచ్‌లతో ఇటలీ (2018-2021) నెలకొల్పిన అంతర్జాతీయ అజేయ రికార్డును బద్దలు కొడుతుంది. గ్రూప్ దశలో కాబో వెర్డెతో తొలి పోరును డ్రా చేసుకున్న తర్వాత రోడ్రి కెప్టెన్సీలోని స్పెయిన్ అసాధారణ ఆటతీరును చూపెడుతూ వరుసగా ఆరు మ్యాచ్‌ల్లో ఏకపక్ష విజయాలు అందుకుంది. సెమీఫైనల్లో ఫ్రాన్స్‌ను ఉక్కిరిబిక్కిరి చేసిన రోడ్రిసేన ఒత్తిడిని చిరునవ్వుతో ఎదుర్కొంటూ ఫేవరెట్‌గా నిలిచింది. ఫ్యూయెంటె మార్గదర్శకత్వంలో ఆడుతున్న ఈ జట్టు బంతిని తమ ఆధీనంలో ఉంచుకుంటూ ప్రత్యర్థులకు కోలుకునే అవకాశం ఇవ్వడం లేదు. ఈ టోర్నీలో ఏడు మ్యాచ్‌ల్లో ఒక్క గోల్ కూడా ఇవ్వలేదంటే ఆ జట్టు డిఫెన్స్ ఎంత బలంగా ఉందో చెప్పొచ్చు. దాంతో అర్జెంటీనా ఫార్వర్డ్స్‌కు స్పెయిన్ డిఫెండర్లకు మధ్య రసవత్తర పోరు అభిమానులను అలరించడం పక్కా అనొచ్చు.

**చరిత్ర ఏం చెబుతున్నది?**

ప్రపంచకప్‌లో ఇరు జట్లు 1966లో ఒకేసారి తలపడగా.. అర్జెంటీనా 2-1తో గెలిచింది. అయితే మొత్తంగా ఆడిన 13 ఫ్రెండ్లీ మ్యాచ్‌ల్లో స్పెయిన్ 6, అర్జెంటీనా 5 మ్యాచ్‌ల్లో గెలిచాయి, రెండు డ్రా అయ్యాయి. 2018లో జరిగిన చివరి పోరులో స్పెయిన్ 6-1తో అర్జెంటీనాను చిత్తు చేసింది.

**మ్యాచ్ మధ్యలో మస్తు వినోదం..**

ఫైనల్ మ్యాచ్ ప్రారంభానికి గంటన్నర ముందు వరల్డ్ స్టార్లతో కూడిన క్లోజింగ్ సెర్మనీ జరగనుంది. ప్రముఖ రాప్ స్టార్ పోస్ట్ మలోన్, రాబీ విలియమ్స్, ప్రముఖ స్ట్రీమర్ ఐషోస్పీడ అభిమానులను ఉర్రూతలూగించనున్నారు. ఫైనల్ చరిత్రలోనే తొలిసారిగా హాఫ్-టైమ్ షోను ప్రవేశపెడుతున్నారు. మ్యాచ్ విరామ సమయంలో ఫుట్‌బాల్, సంగీతం కలబోతగా సాగే ప్రదర్శనలో పాప్ సింగర్స్ జస్టిన్ బీబర్, మడోన్నా, షకీరాతో పాటు సౌత్ కొరియా మ్యూజిక్ సెన్సేషన్ బీటీఎస్ స్టేజ్‌పై సందడి చేయనున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఫిఫా ప్రెసిడెంట్ ఇన్‌ఫాంటినోతో కలిసి విజేతకు ట్రోఫీని అందజేస్తారు.

**ప్రత్యేక బంతి 'ట్రియోండా ఫైనల్'**

ఫైనల్ పోరు కోసం అడిడాస్ సంస్థ ప్రత్యేకంగా రూపొందించిన 'ట్రియోండా ఫైనల్' బంతిని ఉపయోగిస్తారు. బంగారం, నలుపు, తెలుపు రంగుల కలయికతో ఆకర్షణీయమైన డిజైన్‌తో రూపొందించిన ఈ బంతి, ఈ టోర్నీ జరిగిన 16 ఆతిథ్య నగరాల ప్రయాణాన్ని ప్రతిబింబిస్తుంది.

**లా మాసియా వారసులు.. గురుశిష్యుల సవాల్**

ఈ మ్యాచ్‌లో అందరి దృష్టి బార్సిలోనాకు చెందిన 'లా మాసియా' అకాడమీ పుత్రులైన లియోనెల్ మెస్సీ, యువ సంచలనం లామిన్ యమాల్‌పైనే ఉంది. ఒకప్పుడు మెస్సీ బార్సిలోనాలో ఆడుతున్న రోజుల్లో పసిపాపగా ఉన్న యమాల్‌ను స్నానం చేయిస్తున్న ఫోటో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. ఇప్పుడు అదే యమాల్ తన ఆరాధ్య దైవమైన మెస్సీని వరల్డ్ కప్ ఫైనల్లో ఢీకొంటున్నాడు. మరోవైపు అర్జెంటీనా కోచ్ లియోనెల్ స్కలోని.. ప్రస్తుత స్పెయిన్ కోచ్ లూయిస్ డి లా ఫ్యూయెంటె దగ్గరే విద్యార్థిగా శిక్షణ పొందాడు. ఇప్పుడు ఆ గురువు, శిష్యుడే ప్రపంచకప్ ట్రోఫీ కోసం వ్యూహాలు ప్రతివ్యూహాలతో తలపడనున్నారు.

ఫైనల్ మ్యాచ్‌ను న్యూజెర్సీవాతావరణం, మెట్‌లైఫ్ స్టేడియం పిచ్ పరిస్థితులు కూడా శాసించే అవకాశం ఉంది. ఇక్కడి పిచ్ నాణ్యత బంతిని ఆధీనంలో ఉంచుకుని ఆడే స్పెయిన్ శైలికి ఇబ్బందిగా మారే ప్రమాదం ఉంది. ఇది అర్జెంటీనాకు కలిసిరావచ్చు. ఆదివారం 30 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతతో కూడిన వేడి, ఉక్కపోత ఉండనుంది. కెనడా అడవుల మంటల వల్ల ఏర్పడిన ప్రమాదకరమైన పొగ ఈ ప్రాంతాన్ని కమ్మేయడం 80 వేల మందికి పైగా వచ్చే అభిమానులతో పాటు ఆటగాళ్లలోనూ ఆందోళన కలిగిస్తోంది.

## స్పోర్ట్స్

### భారత పతాకధారులుగా మీరాబాయి, లవ్లీనా



న్యూఢిల్లీ: కామన్వెల్త్ గేమ్స్ ప్రారంభవేడుకల్లో భారత పతాకధారులుగా వెయిట్ లిఫ్టర్ మీరాబాయి చాను, బాక్సర్ లవ్లీనా బొర్గొహైన్ వ్యవహరిస్తారని భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) శనివారం ప్రకటించింది. గ్లాస్గో వేదికగా ఈనెల 23న జరిగే ప్రారంభోత్సవంలో భారత బృందాన్ని ఒలింపిక్ పతక విజేతలైన చాను, లవ్లీనా ముందుండి నడిపిస్తారని ఐఓఏ అధ్యక్షురాలు పీటీ ఉష తెలిపింది. క్రీడల్లో పాల్గొనే భారత జట్టు మొత్తానికి ఆమె శుభాకాంక్షలు తెలియజేసింది.

### ఫైనల్లో సింధు



టోక్యో: భారత స్టార్ షట్లర్‌పీవీ సింధు జపాన్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో ఫైనల్‌కు దూసుకెళ్లింది. శనివారం జరిగిన మహిళల సింగిల్స్ సెమీఫైనల్లో టోక్యో ఒలింపిక్స్ చాంపియన్, చైనా క్రీడాకారిణి చెన్ యూఫీ గాయం కారణంగా మ్యాచ్ మధ్యలోనే తప్పుకోవడంతో ఆమెకు ఫైనల్ బెర్త్ దక్కింది. మ్యాచ్ నిలిచిపోయే సమయానికి సింధు 21-19, 15-10తో ఆధిక్యంలో ఉంది. రెండో గేమ్‌లో చైనా ప్లేయర్ కాలి కండరాల గాయంతో బాధపడుతూ కోర్టును వీడాల్సి వచ్చింది. ఆదివారం జరిగే తుదిపోరులో జపాన్ స్టార్ షట్లర్ అకానె యమగూచితో సింధు తలపడనుంది.



## 72వ జాతీయ చలన చిత్ర పురస్కారాలు..
# ఉత్తమ తెలుగు చిత్రంగా కమిటీ కుర్రోళ్లు

కేంద్రం 72వ జాతీయ చలన చిత్ర పురస్కారాలను ప్రకటించింది. 2024 సంవత్సరానికిగాను కేంద్రం ఈ పురస్కారాలను ప్రకటించింది. ఉత్తమ తెలుగు సినిమాగా 'కమిటీ కుర్రోళ్లు' నిలిచింది. ఉత్తమ తమిళ సినిమాగా 'రాయన్' నిలువగా.. ఉత్తమ మలయాళ చిత్రం- ఫెమినిస్ట్ ఫాతిమా, ఉత్తమ హిందీ చిత్రం శ్రీకాంత్. ఉత్తమ కన్నడ చిత్రం మిథ్య అవార్డులు గెలుచుకున్నాయి. తెలుగు సినిమాలకు 9 జాతీయ అవార్డులు దక్కాయి.

తెలుగు సినిమాలు గెలుచుకున్న అవార్డులు..

ఉత్తమ తెలుగు చిత్రం-'కమిటీ కుర్రోళ్లు'

బెస్ట్ మేకప్ ఆర్టిస్ట్-పీ. రవికుమార్ (కమిటీ కుర్రోళ్లు)

ఉత్తమ సంగీత దర్శకుడు- జీవీ ప్రకాశ్ కుమార్ (అమరన్) ,

ఉత్తమ కాస్ట్యూమ్ డిజైనర్స్ దీపాలి నూర్, శీతల్ శర్మ (పుష్ప 2),

ఉత్తమ స్క్రీన్ ప్లే రైటర్- సుకుమార్ (పుష్ప 2),

ఉత్తమ ప్రొడక్షన్ డిజైనర్-జతిన్ జానీ చౌద (కల్కి),

ఉత్తమ స్క్రీన్ ప్లే, డైలాగ్ రైటర్ -- వెంకీ అట్లూరి (లక్కీ భాస్కర్),

బెస్ట్ చైల్డ్ ఆర్టిస్ట్- పోతుల అరుణ్ దేవ్ (35 మార్కులు చిన్న కథ కాదు)

ఉత్తమ బాలల చిత్రం- (35 చిన్న కథ కాదు)

# పెద్ది తర్వాత కొత్త సినిమాకు జాన్వీకపూర్ గ్రీన్ సిగ్నల్.. !




దేవర సినిమాతో టాలీవుడ్‌కు గ్రాండ్ ఎంట్రీ ఇచ్చింది బాలీవుడ్ భామ జాన్వీకపూర్. ఈ చిత్రం జాన్వీకపూర్ కు ఆశించిన స్థాయిలో బ్రేక్ ఇవ్వలేకపోయింది. రీసెంట్‌గా రాంచరణ్‌తో కలిసి నటించిన పెద్ది బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచింది. అయితే ఈ మూవీ కూడా జాన్వీకపూర్‌కు అంతగా కలిసి రాలేదు. పెద్దిలో జాన్వీకపూర్‌కు సంబంధించిన కొన్ని సన్నివేశాలపై తీవ్రస్థాయిలో అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. భవిష్యత్‌లో ఇలాంటి పాత్రలు చేయొద్దంటూ పలువురు నెటిజన్లు జాన్వీకపూర్‌కు సూచించారు. అయితే జాన్వీకపూర్ నెక్స్ట్ ఎలాంటి ప్రాజెక్టు చేయబోతుందా..? అని ఆసక్తిగా చర్చించుకుంటున్నఅభిమానులు, మూవీ లవర్స్ కోసం క్రేజీ న్యూస్ నెట్టింట వైరల్ అవుతోంది. ఝుమ్కస్త్రశ్రీఖత్ ఫేం ఉమేశ్ బిస్ట్ డైరెక్టర్‌తో కొత్త సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది జాన్వీకపూర్. బాలాజీ మోషన్ పిక్చర్స్, సిఖ్య ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై ఏక్తాకపూర్, గునీత్ మోంగా ఈ సినిమాను తెరకెక్కించనున్నారు. తాజా సమాచారం ప్రకారం ఈ మూవీ వచ్చే అక్టోబర్- నవంబర్‌లో సెట్స్‌పైకి వెళ్లనుంది. వెబ్ షోలను డైరెక్ట్ చేశాడు. మరి ఉమేశ్ బిస్ట్ జాన్వీకపూర్ కోసం ఎలాంటి పాత్రను డిజైన్ చేశాడు. ఈ సినిమాతో అయినా జాన్వీకపూర్‌కు బ్రేక్ వస్తుందా..? అనేది తెలియాల్సి ఉంది.




## రాంచరణ్ ఫ్యాన్స్‌కు అదిరిపోయే న్యూస్.. సుకుమార్ 'ఆర్‌సీ 17' లాంచింగ్ టైం ఫిక్స్..!

ఈ ఏడాది పెద్ది సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్టందుకున్నాడు టాలీవుడ్ స్టార్ యాక్టర్ రాంచరణ్ ఈ గ్లోబల్ స్టార్ సుకుమార్‌తో చేసిన రంగస్థలం బాక్సాఫీస్‌ను షేక్ చేసిందని తెలిసిందే. ఈ ఇద్దరి క్రేజీ కాంబోలో మరోసారి ఆర్‌సీ 17 సందడి చేసేందుకు రెడీ అవుతోంది. మూవీ లవర్స్‌తోపాటు అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న అప్‌డేట్ ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. తాజా టాక్ ప్రకారం ఆర్‌సీ17 మూవీ ఫైనల్ స్క్రిప్ట్ పూర్తయింది. మేకర్స్ త్వరలోనే గ్రాండ్‌గా ఈ సినిమాను షురూ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారని ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. అన్నీ అనుకున్నట్టు కుదిరితే వచ్చే సెప్టెంబర్‌లోనే సినిమా లాంచ్ కానుందట. అంతేకాదు నవంబర్ నుంచి రెగ్యులర్ షూటింగ్ మొదలు కానుందని ఇన్‌సైడ్ టాక్. రంగస్థలం తర్వాత సుకుమార్-రాంచరణ్ కాంబోలో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.వీశీజఱవం ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలపై త్వరలోనే మేకర్స్ క్లారిటీ ఇవ్వనున్నారు. ఈ చిత్రానికి రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడని వార్తలు రాగా.. మరోవైపు ధురంధర్ శశ్వత్ సచ్‌దేవ్ పేరు కూడా తెరపైకి వచ్చింది. రాంచరణ్ నిర్మాతగా నిఖిల్ హీరోగా నటిస్తోన్న ఇండియా హౌస్ చిత్రానికి కూడా శశ్వత్ సచ్‌దేవ్ సంగీతం అందిస్తున్నాడు. మరి దీనిపై రాంచరణ్-సుకుమార్ టీం నుంచి ఏదైనా అధికారిక ప్రకటన వస్తుందేమో చూడాలి.

## కెమికల్ కాదది విషం.. భయపెట్టేలా ట్రైలర్



ఒకప్పటితో పోలిస్తే మనం తినే తిండి, తాగే నీరు, పీల్చే గాలి ప్రతిదీ కల్తీ అయిపోయింది. కాదు కాదు కొందరు వ్యాపారాలు చేసేస్తున్నారు. దీని వల్ల యువతరం, చిన్న పిల్లలు.. క్యాన్సర్ లాంటి ప్రాణాంతక రోగాల బారిన పడుతున్నారు. ఈ సంగతులన్నీ జనాలకు తెలుసు. రోజూ పేపర్, టీవీ, సోషల్ మీడియాలో చూస్తూనే ఉంటారు. అలాంటి కాన్సెప్ట్‌తో తీసిన సినిమా 'ద ఇండియా స్టోరీ'. కాజల్ అగర్వాల్, శ్రేయస్ తల్పడే ప్రధాన పాత్రలు పోషించారు. వచ్చే శుక్రవారం(జూలై 24) మూవీ థియేటర్లలో రిలీజ్ కానుంది. ఈ క్రమంలోనే తాజాగా ట్రైలర్ రిలీజ్ చేశారు. దేశ సరిహద్దుల్లో సైనికుడిగా పనిచేసిన ఓ వ్యక్తి ఏడేళ్ల కూతురు క్యాన్సర్‌తో చనిపోతుంది. అయితే తన కుమార్తెని అన్యాయంగా చంపేశారని చెప్పి సదరు తండ్రి.. న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాడు. ఓ లాయర్‌తో కలిసి క్రిమి సంహారకాలు తయారు చేసే కంపెనీలు, కల్తీ చేసే సంస్థలపై పోరాటానికి దిగుతాడు. ఈ ప్రయాణంలో ఎలాంటి సవాళ్లు ఎదుర్కొన్నాడు? ఓ మహిళా లాయర్‌తో కలిసి ఏం చేశాడు? రైతులు వీళ్లిద్దరిపై ఎందుకు తిరగబడ్డారు? అనేదే స్టోరీలా అనిపిస్తుంది. ట్రైలర్ అయితే బాగానే ఉంది. ఇందులో చూపించినవన్నీ చేదు నిజాలే. జనాలకు కూడా ఇలాంటి కల్తీ, క్రిమి సంహారక మందుల గురించి తెలుసు. అయినా సరే వేరే ఆప్షన్ లేకపోవడంతో ఇవి తింటున్న పరిస్థితి. ఇవి కాకుండా మూవీలో ఇంకేం చూపిస్తారో చూడాలి? ఈ మూవీ హిందీతో పాటు తెలుగు, తమిళ భాషల్లోనూ రిలీజ్ కానుంది. ప్రస్తుతానికైతే ఈ చిత్రంపై ఏ మాత్రం బజ్ లేదు.



# పొలిమేర 3లో యాక్షన్ కింగ్ అర్జున్?




టాలీవుడ్‌లో సూపర్ క్రేజ్ సంపాదించిన పాపులర్ థ్రిల్లర్ ఫ్రాంచైజీల్లో టాప్‌లో ఉంటుంది మా ఊరి పొలిమేర. సత్యం రాజేశ్ కామాక్షి భాస్కర్ల, బాలాదిత్య లీడ్ రోల్స్‌లో నటించిన ఫస్ట్ పార్ట్ కోవిడ్ టైంలో డిస్నీ ప్లస్ హాట్ స్టార్‌లో ఎంట్రీ ఇచ్చి సూపర్ హిట్ టాక్ తెచ్చుకుంది. ఆ తర్వాత సీక్వెల్ మా ఊరి పొలిమేర 2 థియేటర్లలో విడుదలైన బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచింది. డాక్టర్ అనిల్ విశ్వనాథ్ దర్శకత్వం వహించిన ఈ ఫ్రాంఛైజీలో మూడో పార్టు పొలిమేర 3 కూడా అధికారికంగా ప్రకటించారని తెలిసిందే. పొలిమేర 3కు సంబంధించిన ఆసక్తికర వార్త మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచుతోంది. ఇందులో తెలుగులో సూపర్ ఫ్యాన్ బేస్ ఉన్న యాక్షన్ కింగ్ అర్జున్ కీలక పాత్రలో కనిపించబోతున్నాడన్న వార్త ఒకటి నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఒకవేళ ఇదే నిజమైతే అర్జున్‌ను డైరెక్టర్ అనిల్ విశ్వనాథ్ ఎలాంటి పాత్రలో చూపించబోతున్నాడన్నది సస్పెన్స్ క్రియేట్ చేస్తూ సినిమాపై అంచనాలను అమాంతం పెంచేస్తోంది. ఇప్పటికే పొలిమేర 3అనౌన్స్‌మెంట్ పోస్టర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచేస్తున్నారు మేకర్స్. పొలిమేర 2ను పంపిణీ చేసిన వంశీ నందిపాటి భోగేంద్ర గుప్తాతో కలిసి పొలిమేర 3 నిర్మిస్తున్నారు. భోగేంద్ర గుప్తా ఫస్ట్ పార్టుకు నిర్మాతగా వ్యవహరించగా.. పొలిమేర 3కి భోగేంద్ర గుప్తా సహ నిర్మాతగా వ్యహరిస్తున్నారు. ఈ చిత్రంలో గెటప్ శీను, రాకేందు మౌళి, సాహిత్య దాసరి, రవివర్మ ఇతర కీలక పాత్రల్లో నటించారు. ఇప్పటికే ఫస్ట్ పార్టు, సెకండ్ పార్టు టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచాయి. మరి ఇదే జోనర్‌లో కొనసాగింపుగా వస్తోన్న ట్రీక్వెల్ ఎలాంటి రికార్డులు క్రియేట్ చేస్తుందనేది చూడాలి.

# ‘అపార్’ తల్లిదండ్రుల ఇష్టం

**న్యూఢిల్లీ:** పాఠశాల విద్యార్థుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన ‘అపార్’(ఆటోమేటెడ్ పర్మనెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ) ఐడీల నమోదుపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ పథకానికి సమ్మతిని నిరాకరించేందుకు, తప్పుకునేందుకు తల్లిదండ్రులకు అవకాశం కల్పించేలా సవరణలు చేపట్టాలంది. ఈ మేరకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ)కి మార్గదర్శకాలు జారీ చేస్తామంది. నూతన విద్యా విధానం--2020 ప్రకారం కేంద్రం ప్రారంభించిన అపార్ పథకం కింద విద్యార్థుల కోసం ఒక ప్రత్యేకమైన, జీవితకాల 12--అంకెల ’స్టూడెంట్ ఐడీ’ రూపొందిస్తారు. ఇది విద్యార్థుల అన్ని విద్యాపరమైన రికార్డులకు ఒక డిజిటల్ పాస్‌పోర్ట్‌లా పనిచేస్తుంది. ఇందులో మార్కుల జాబితాలు, డిగ్రీ సరి?టఫికెట్లు, ఇతర విజయాల వివరాలన్నీ నిక్షిప్తమై ఉంటాయి.

**బలవంతం, రాజ్యాంగ విరుద్ధం...**

అపార్ ఐడీల నమోదు స్వచ్ఛందమేనని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, ఆచరణలో దీనిని ఆధార్‌తో అనుసంధానించి విద్యార్థులను బలవంతం చేస్తున్నారంటూ దాఖలైన పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్యా బాగ్చి, జస్టిస్ వి.మోహనలతో కూడిన ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది ఇందిరా జైసింగ్ వాదనలు వినిపిస్తూ.. బోర్డు పరీక్షలు రాసే విద్యార్థులకు అపార్ ఐడీని తప్పనిసరి చేస్తున్నారని తెలిపారు. పరోక్షంగా విద్యార్థులను ఆధార్ కోసం బలవంత పెడుతున్నారన్నారు. కేవలం ఆధార్, అపార్ ఐడీలు లేవన్న కారణంతో విద్యార్థులను పరీక్షలకు అనుమతించకపోవడం విద్యాహక్కు చట్టానికి, రాజ్యాంగానికి విరుద్ధమని వాదించారు. డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ చట్టం--2023 నిబంధనల ఉల్లంఘన జరుగుతోందని తెలిపారు.




**కేంద్రం కూడా అభ్యంతరం తెలపలేదు.**

అపార్ సమ్మతి పత్రంలో ‘ఆప్ట్ --అవుట్’ఆప్షన్ స్పష్టంగా ఉండాలంటూ ఒడిశా హైకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును ధర్మాసనం ఈ సందర్భంగా సమరి?థంచింది. ఆ తీర్పుపై కేంద్ర ప్రభుత్వం కూడా అభ్యంతరం తెలపలేదని గుర్తు చేసింది. అదే తీర్పును దేశవ్యాప్తంగా అమలు చేసేలా సీబీఎస్ఈకి మార్గదర్శకాలు జారీ చేస్తామని తెలిపింది. డేటా ప్రొటెక్షన్, సమ్మతి వంటి అంశాలపై అభ్యంతరాలను కూడా పరిశీలించాలని కోరుతామంది. ఈ పథకం పూర్తిగా స్వచ్ఛందంగానే ఉండాలని, సమ్మతి పత్రాల్లో తల్లిదండ్రులకు తిరస్కరించే అవకాశాన్ని తప్పనిసరిగా కల్పించాలని తేల్చిచెప్పింది. విద్యార్థుల డేటా గోప్యత, తదితర అభ్యంతరాలపై సమగ్ర పరిశీలన జరపాలని సీబీఎస్ఈని ఆదేశిస్తూ తదుపరి విచారణను వాయిదా వేసింది.

**ప్రతి దాన్నీ అనుమానించొద్దు...**

దేశంలో జరిగే ప్రతీ పరిణామాన్ని అనుమానపు దృష్టితో చూడొద్దని సుప్రీంకోర్టు హితవు పలికింది. విద్యార్థుల విద్యా ప్రణాళిక, రికార్డుల నిర్వహణ కోసం ఒకే విశిష్ట గుర్తింపు తీసుకురావడం మంచి పరిణామమేనని, దీనిని స్వాగతించాలని అభిప్రాయపడింది. దేశంలో డేటా భద్రతా చట్టం అమలులో ఉందని, ఎవరూ దానిని ఉల్లంఘించడానికి వీల్లేదని వ్యాఖ్యానించింది. అయితే, సేకరించిన విద్యార్థుల డేటాను ఏ ఉద్దేశం కోసం తీసుకున్నారో, ఆ విద్యా సంబంధిత అవసరాలకు మాత్రమే ఉపయోగించాలని స్పష్టం చేసింది.

# తొలి రోజే దుమారం

**న్యూఢిల్లీ:** పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తొలి రోజు సమావేశాలు విపక్షాల నినాదాల హోరులో కొట్టుకుపోయాయి. ఎలాంటి చర్చలు జరగకుండానే లోక్‌సభ, రాజ్యసభలు సోమవారం అర్ధ్థంతరంగా ముగిసి మంగళవారానికి వాయిదాపడ్డాయి. ప్రతిష్టాత్మక నీట్ ప్రశ్నపత్రాల లీకేజీ, అయోధ్య రామ మందిరంలో కోట్ల రూపాయల విరాళాల చోరీ, జంతర్‌మంతర్ వద్ద విద్యార్థులపై లాఠీచార్జ్ తదితర కీలకాంశాలపై చర్చ చేపట్టాలంటూ విపక్ష పార్టీల నేతలు పట్టుబట్టడంతో పార్లమెంట్ ఉభయసభల్లో తొలిరోజే ప్రతిష్టంభన నెలకొంది. ‘ఇండియా’కూటమి నేతల ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో ఉభయసభలు హోరెత్తిపోయాయి. తామిచ్చిన వాయిదా తీర్మానాలపై చర్చ కు విపక్షాలు పట్టుబట్టాయి. దీంతో లోక్‌సభలో ప్రశ్నోత్తరాలు, జీరో అవర్ సమయం వృథాగా ఖర్చయిపో యాయి. సభాకార్యకలాపాలకు విపక్ష సభ్యులు అడ్డుతగలడంతో లోక్‌సభ, రాజ్యసభలు తలో ఆరుసార్లు వాయిదాపడ్డాయి. ఉభయ సభాపతులు ఇరుసభలను మంగళవారానికి వాయిదావేశారు.

**ఆరంభం నుంచే అట్టుడికిన లోక్‌సభ..**

ఉదయం 11 గంటలకు లోక్‌సభ ప్రారంభమైన వెంటనే మరణించిన మాజీ ఎంపీలకు నివాళులు అర్పించారు. అనంతరం స్పీకర్ ఓం బిర్లా ప్రశ్నోత్తరాల సమయాన్ని ప్రారంభించేందుకు ప్రయత్నించినప్పటికీ ప్రతిపక్ష సభ్యులు వివిధ అంశాలపై చర్చ కోరుతూ వెంటనే నినాదాలు చేశారు. సభ నినాదాలతో నడవదని, సభ్యులు తమ స్థానాల్లో కూర్చొని సభా కార్యక్రమాలకు సహకరించాలని స్పీకర్ బిర్లా విజ్ఞప్తి చేశారు. అయినప్పటికీ కాంగ్రెస్, ఎస్పీ, ఆర్జేడీసహా పలు ప్రతిపక్ష సభ్యులు తమ స్థానాల్లోంచి లేచి ముందుకొచ్చి ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. నినాదాలతో లోక్‌సభలో గందరగోళం నెలకొనడంతో స్పీకర్ ఓం బిర్లా సభ్యులను శాంతించాలని మరోమారు కోరారు. అయినప్పటికీ ప్రతిపక్ష సభ్యుల ఆందోళనలు కొనసాగడంతో మొదట మధ్యాహ్నం 12 గంటల వరకు సభను వాయిదా వేశారు. అనంతరం తిరిగి ప్రారంభం అయ్యాక విపక్షాల ఆందోళన కొనసాగడంతో వాయిదాల పర్వం కొనసాగి, చివరికి సభ



మంగళవారానికి వాయిదా పడింది.

**రాజ్యసభలోనూ వాయిదాల పర్వం..**

రాజ్యసభలో పత్రాల సమర్పణ, నూతన సభ్యుల ప్రమాణస్వీకారం, మృతిచెందిన సభ్యులకు సంబంధించిన సంతాప తీర్మానాల అనంతరం సభా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. వెంటనే రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున ఖర్గే మాట్లాడారు. నీట్ ప్రశ్నపత్రాల లీకేజీ అంశాన్ని ప్రస్తావించారు. “జంతర్‌మంతర్‌లో నిరసన తెలుపుతున్న విద్యార్థుల గొంతు ప్రభుత్వం నొక్కేస్తోంది. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన సమస్యపై చర్చ జరగాల్సిందే. జంతర్‌మంతర్‌లో నిరసన తెలుపుతున్న విద్యార్థులపై ప్రభుత్వం బలప్రయోగం, లాఠీఛార్జి చేస్తోంది. వారి గొంతును అణచివేస్తోంది”అని ఖర్గే అన్నారు. ఖర్గే వ్యాఖ్యలపై అధికార కూటమి ఎంపీలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో సభలో గందరగోళం నెలకొంది. పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో రాజ్యసభ ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్ మధ్యాహ్నం 12 గంటల వరకు సభను వాయిదావేశారు. తర్వాత సభ మొదలైనా పరిస్థితి అలాగే కొనసాగింది. జంతర్‌మంతర్‌లో విద్యార్థులపై లాఠీచార్జ్ చేసిన పోలీసులపై చర్య తీసుకోవాలని విపక్ష సభ్యులు డిమాండ్ చేశారు. అయోధ్యలోని రామమందిరంలో కోట్ల రూపాయల విరాళాలను చోరీచేసిన ఉదంతంపై చర్చ జరపాలని పట్టుబట్టారు. ఈ డిమాండ్లు, నినాదాల నడుమ సభ మంగళవారానికి వాయిదా పడింది.

**లోక్‌సభ ముందుకు జడ్జీల బిల్లు..**

ఇంతటి నినాదాల హోరులోనూ ప్రభుత్వం లోక్‌సభలో ఒక బిల్లును విజయవంతంగా ప్రవేశపెట్టింది. సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్యను పెంచేందుకు గతంలో జారీచేసిన ఆర్డినెన్స్ స్థానంలో రూపొందించిన బిల్లును లోక్‌సభలో న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ ప్రవేశపెట్టారు.

# అంతరిక్ష రంగంలో యువత అద్భుతాలు

**న్యూఢిల్లీ:** ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురవాలని, అదేమాదిరి వర్షాకాల సమావేశాలు ఫలప్రదంగా సాగాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం సందర్భంగా సోమవారం ఆయన పార్లమెంట్ ప్రాంగణంలో మీడియాతో మాట్లాడారు. “రెండూ బాగుంటేనే దేశం సుభిక్షంగా ఉంటుంది. అప్పుడు అందరి జీవితాల్లో వెలుగులు నిండుతాయి. ఇదే ఆశతో ఈసారి వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుకుందాం. అదే విధంగా ఈసారి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సైతం ఫలప్రదంగా సాగాలనీ కోరుకుందాం. సభలో నిర్మాణాత్మక చర్చల ద్వారా దేశ ప్రగతికి, ప్రజా సంక్షేమానికి దోహదపడాలి. రాజకీయాలకు అతీతంగా అనుభవజ్ఞులైన ఎంపీల విజ్ఞానం దేశాభివృద్ధి కోసం ఉపయోగపడాలి. బలమైన వాదనలు ఉన్నప్పుడు ప్రశాంతంగా మాట్లాడినా మన గళాన్ని సమర్థవంతంగా వినిపించవచ్చు”అని మోదీ చెప్పారు. “దేశ పురోగతిలో యువత పాత్ర అత్యంత కీలకం. వారి సామర్థ్యాలు, ఆకాంక్షలు అంతరిక్షమంత విశాలమైనవి. గడిచిన నెల రోజుల్లో జాతీయ, అంతర్జాతీయ, అంతరిక్ష రంగాల్లో అసాధారణ మైలురాళ్లను భారత్ అధిగమించింది.



భారతీయ వ్యోమగామి గత ఏడాది వర్షాకాల సమావేశాల ముందు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లారు. ఈసారి వర్షాకాల సమావేశాలకు ముందు భారతీయ అంకుర సంస్థ స్కైరూట్ ప్రయోగించిన విక్రమ్--1 రాకెట్ విజయవంతంగా గగనతలంలోకి వెళ్లింది. భారతీయ యువత ఆశలు, ఆశయాలకు నింగిలాగా ఎలాంటి హద్దుల్లేవనడానికి ఈ విజయమే నిదర్శనం”అని మోదీ కొనియాడారు.

**7.7 శాతం వృద్ధిరేటు...**

“పశి?చమాసియాలో యుద్ధ పరిస్థితుల వల్ల అంతర్జాతీయంగా పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ, ఎరువులు, రసాయనాల దిగుమతులపై తీవ్ర ప్రభావం పడినప్పటికీ భారతదేశం 7.7 శాతం వృద్ధిరేటును నమోదుచేసింది. ప్రపంచంలోనే వేగంగా వృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలవడం దేశానికున్న అపారమైన శక్తికి నిదర్శనం”అని మోదీ అన్నారు.

**56 ఏళ్ల యువకుని గురించి మాట్లాడట్లేదు**
**రాహుల్‌కు మోదీ చురక**

స్కైరూట్ సంస్థ విజయం గురించి మాట్లాడుతూ రాహుల్ గాంధీనుద్దేశిస్తూ మోదీ పరో క్షంగా వ్యంగ్య వ్యాఖ్యలుచేశారు. యువకులు ఎంతో సాధిస్తున్నారని, రాహుల్ 56 ఏళ్లు వచ్చినా పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో విఫలమయ్యారనే అర్థం ధ్వనించేలా మోదీ పరోక్షంగా చురకలంటించారు. “అంతరిక్షంలో అద్భుతం సృష్టించిన స్కైరూట్ అంకురసంస్థలోని బృంద సభ్యుల సగటు వయస్సు కేవలం 28 ఏళ్లు మాత్రమే. యువత అద్భుతాలు చేస్తోంది. నేనిక్కడ 56 ఏళ్ల యువకుడి(రాహుల్) గురించి మాట్లాడటం లేదు. 28 ఏళ్ల వయస్సున్న దేశీయ యువతే అంతరిక్షంలో భారత జెండాను ఎగరేసింది”అని మోదీ వ్యాఖ్యానించారు.

## కోరలు చాస్తున్న పేదరికం




దాయాది దేశం పాకిస్థాన్‌ను పేదరికం చుట్టుముడుతోంది. గడిచిన ఆరేళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్ర ఒడిదొడుకులకు లోనుకావడంతో నిరుపేదల సంఖ్య ప్రమాదకర స్థాయిలో పెరిగిపోయింది. వరుస ఆర్థిక సంక్షోభాలు, అధిక ద్రవ్యోల్బణం, బలహీనమైన వృద్ధి రేటు వంటి కారణాలతో కుటుంబ ఆదాయాలు గణనీయంగా క్షీణించాయి. ఫలితంగా దేశ జనాభాలో దాదాపు 29 శాతం మంది పేదరిక రేఖకు దిగువన జీవిస్తున్నారని ఒక తాజా నివేదిక వెల్లడించింది. 2018-19లో 21.8 శాతంగా ఉన్న పేదరికం, 2024-25 నాటికి 28.9 శాతానికి చేరింది. అంటే కేవలం ఆరేళ్లలోనే పేదరికం 7 శాతం పెరిగింది. హౌస్‌హోల్డ్ ఇంటిగ్రేటెడ్ ఎకనామిక్ సర్వే (హెచ్‌ఐఈఎస్), పాకిస్థాన్ సోషల్ అండ్ లివింగ్ స్టాండర్డ్స్ మెజర్‌మెంట్ (పీఎస్‌ఎల్‌ఎం) డేటా ఆధారంగా ‘డాన్’ పత్రిక ఈ విశ్లేషణను ప్రచురించింది. దాదాపు ఆరేళ్ల విరామం తర్వాత విడుదలైన ఈ గణాంకాలు.. దేశం ఎదుర్కొన్న బహుళ సంక్షోభాల ప్రభావాన్ని స్పష్టం చేస్తున్నాయి. పట్టణ ప్రాంతాలతో పోలిస్తే గ్రామీణ ప్రాంతాలపై ఈ ప్రభావం మరింత తీవ్రంగా ఉంది. గ్రామీణ పాకిస్థాన్‌లో పేదరికం సుమారు 8 శాతం మేర పెరగగా, పట్టణ ప్రాంతాల్లో ఇది 6 శాతంగా నమోదైంది. పదేపదే తలెత్తిన చెల్లింపుల సంక్షోభం, కోవిడ్-19 మహమ్మారి, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల, దీర్ఘకాలిక స్థూల ఆర్థిక సర్దుబాట్లు వంటివి ఈ దుస్థితికి ప్రధాన కారణాలుగా నిలిచాయి. విశ్లేషకులు ఈ పరిస్థితిని జీవన ప్రమాణాల మెరుగుదల విషయంలో ‘కోల్పోయిన దశాబ్దం’గా అభివర్ణిస్తున్నారు. గత రెండు సర్వేల మధ్య కాలంలో ద్రవ్యోల్బణాన్ని సర్దుబాటు చేసిన తర్వాత చూస్తే, సగటు కుటుంబ ఆదాయాలు, వినియోగం గణనీయంగా తగ్గినట్లు నివేదిక పేర్కొంది. ఆర్థిక వృద్ధి సానుకూలంగా ఉన్నప్పటికీ, పేదరికం పెరగడం ఆందోళన కలిగించే అంశం. ఈ వృద్ధి ఫలాలు ఎక్కువగా ఉన్నత ఆదాయ వర్గాలకే చేరాయని, దిగువ ఆదాయ వర్గాల వాస్తవ ఆదాయాలు, కొనుగోలు శక్తి తీవ్రంగా దెబ్బతిన్నాయని ఇది సూచిస్తోంది.

పేద కుటుంబాలు ఎక్కువగా రోజువారీ వేతనాలపై ఆధారపడతాయి. అధిక ద్రవ్యోల్బణం, ఆర్థిక అంతరాయాల వల్ల ఈ వర్గాలే ఎక్కువగా నష్టపోయాయి. మరోవైపు, సంపన్న వర్గాలు రియల్ ఎస్టేట్, ఆర్థిక పెట్టుబడుల వంటి ఆస్తులను కలిగి ఉండటంతో, ధరల పెరుగుదల ప్రభావాన్ని తట్టుకోగలిగారు. దీంతో దేశంలో ఆదాయ అసమానతలు మరింత పెరిగాయి. ప్రస్తుత భౌగోళిక రాజకీయ అనిశ్చితులు, బాహ్య ఆర్థికపరమైన రిస్కుల మధ్య, పెరుగుతున్న పేదరికాన్ని, విస్తరిస్తున్న అసమానతలను పరిష్కరిస్తూనే ఆర్థిక వృద్ధిని కొనసాగించడం పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థకు పెను సవాలుగా మారింది.

## డిమాండ్లు నెరవేరే వరకు ఆందోళనలు కొనసాగుతాయి



నీట్-యూజీ 2026 ప్రశ్నాపత్రం లీకేజీతో పాటు పలు పరీక్షల్లో జరిగిన అవకతవకలపై ఆరోపణలు వెల్లువెత్తడంతో ఢిల్లీలో నిరసనలు ఉద్ధృతమయ్యాయి. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనే డిమాండ్‌తో ఆందోళనలు కొనసాగుతున్న నేపథ్యంలో, కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నేతలు సోమవారం కేంద్ర మంత్రి జేపీ నడ్డాతో భేటీ అయ్యారు. సీజేపీ ప్రతినిధులు సౌరవ్ దాస్, అశుతోష్ రంకా ఢిల్లీలోని నడ్డా నివాసంలో సుమారు 10 నిమిషాల పాటు సమావేశమై, తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆయనకు అందజేశారు. ఈ సమస్యపై అంతర్గతంగా ఉన్నత స్థాయిలో చర్చిస్తామని మంత్రి హామీ ఇచ్చారని, అయితే ఎటువంటి నిర్దిష్ట హామీలు లభించలేదని సౌరవ్ దాస్ ‘ఎక్స్’ వేదికగా వెల్లడించారు. తమ డిమాండ్లు నెరవేరే వరకు శాంతియుత పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం రోజే సీజేపీ ‘పార్లమెంట్ ముట్టడి’కి పిలుపునివ్వడంతో జంతర్ మంతర్ వద్దకు విద్యార్థులు, యువత భారీగా చేరుకున్నారు. అక్కడి నుంచి పార్లమెంట్ వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించిన నిరసనకారులను పోలీసులు అడ్డుకున్నారు. నిషేధాజ్ఞలు అమల్లో ఉన్నప్పటికీ ముందుకు వెళ్లేందుకు యత్నించిన ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు కొన్నిచోట్ల లాఠీఛార్జ్ చేయడంతో పాటు బాష్పవాయువును ప్రయోగించారు. సోషల్ మీడియాలో ఒక వ్యంగ్య ఉద్యమంగా ఆరంభమైన కాక్రోచ్ జనతా పార్టీ, ప్రస్తుతం పరీక్షల లీకేజీలు, సాంకేతిక వైఫల్యాలపై నిరంతరాయంగా పోరాడుతోంది. ఈ ఉద్యమానికి మద్దతుగా పర్యావరణవేత్త సోనమ్ వాంగ్‌చుక్ సుదీర్ఘ నిరాహార దీక్ష చేపట్టారు. ఆందోళనలు ప్రారంభమైన తర్వాత సీజేపీ నేతలతో కేంద్ర ప్రభుత్వం ఉన్నత స్థాయిలో చర్చలు జరపడం ఇదే ప్రథమం. తమ డిమాండ్లు నెరవేరే వరకు శాంతియుత నిరసనలు కొనసాగిస్తామని సీజేపీ నాయకత్వం తేల్చిచెప్పింది.

## జగన్నాథుడి ఆభరణాల లెక్కింపు పూర్తి!

పూరి: ఒడిశా పవిత్ర పుణ్యక్షేత్రం పూరి జగన్నాథుడి ఆభరణాల భాండాగారం రత్నభాండార్ ప్రత్యేక లెక్కింపు పూర్తయినట్లు అధికారులు ప్రకటించారు. అంతర్జాతీయ ప్రఖ్యాత పూరి జగన్నాథ యాత్ర ముగిసి జగన్నాథ, బలభద్రులు ఇద్దరు గుండిచ దేవస్థానంలోకి ప్రవేశించిన తరువాత ఈ ప్రత్యేక పరిశీలన నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.ఒడిశా ప్రభుత్వం నిర్దేశించిన రీతిలో ఆదివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. దేవాలయంలోని వేర్వేరు పండుగల నేపథ్యంలో రత్నభాండార్ ప్రత్యేక పరిశీలన కార్యక్రమాన్ని మే నెల 23వ తేదీన నిలిపివేసిన విషయం తెలిసిందే. గత నెలలో స్నాన పూర్ణిమ సందర్భంగా ఉత్సవమూర్తుల నుంచి తొలగించిన ఆభరణాల లెక్కింపు, బరువు తూచడం వంటివి చేశారు. ‘రాహు రేఖ’, బంగారు ‘చితా’, వెండి ‘రసిక’ఆభరణాలతోపాటు విగ్రహాలకు సంబంధించిన ఇతర ఆభరణాలను కూడా లెక్కించామని, శ్రీ జగన్నాథ్ దేవాలయ అడ్మినిస్ట్రేషన్ ప్రధాన అడ్మినిస్ట్రేటర్ అరబింద పాధే తెలిపారు. “డిజిటల్ డాక్యుమెంటేషన్‌లో భాగంగా లెక్కింపు, బరువు తూచే ప్రక్రియ మొత్తాన్ని వీడియో తీశాం”అని ఆయన తెలిపారు. ఆభరణాల్లోని రత్నాలు, ఇతర విలువైన రాళ్లను నిపుణులు పరిశీలించారని, తెలిపారు. ప్రభుత్వం ఆమోదించిన ప్రామాణిక ప్రక్రియకు అనుగుణంగా లెక్కింపు ప్రక్రియ పూర్తిచేసినట్లు రత్నభాండార్ పరిశీలన కమిటీ అధ్యక్షులు జస్టిస్ (రిటైర్డ్) బిశ్వనాథ్ రథ్ తెలిపారు. దేవాలయానికి సంబంధించి రెండు రత్నభాండార్‌లు ఉంటే అందులోని బయటి భండాగారం లెక్కింపు ప్రక్రియ ప్రస్తుతం పూర్తవగా లోపలి దాని లెక్కింపు కొనసాగుతున్నట్లు మరో అధికారి తెలిపారు.

VaarthaTarangalu Printed Published Edited and Owned by K.A.Vijayaraju Printed at SR Publications,Amberpet,Hyderabad. Published from PRME Home.Old Bus Stand Road Mahabubnagar - 509001 ,Editor K.A.Vijayaraju Ph.08542-222208 ,Website: www.vaarthatarangalu.com,Email: vtarangalu_222208@rediffmail.com,RNI.NO:APTEL 2004/14137